
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



పన్ను తీస్తే ముక్కు కారుతుందా?

'లయబ్రహ్మ' నారాయణ తీర్థ యతీంద్రుడు

1-7. నవంబర్ '85
రు. 2-50

ఇందిరా ప్రియదర్శిని సంస్మరణ

బెణుకుల బాధతో తన గొప్ప రోజు పాడవడం దేనికి?





నయం చేసే శక్తి మీ చేతుల్లోనే ఉంది.

మీ చేతుల వెచ్చని సౌమ్యమైన స్పర్శ, అయొడెక్స్‌లో గల నయం చేసే శక్తి — ఇవే తనకి కావలసినవి. అందుకే అయొడెక్స్‌ను అందుబాటులో ఉంచుకోండి. ఎందుకంటే అయొడెక్స్‌లో, గాయపడిన ధాతువులను నయం చేసే అయొడిన్, నొప్పిని తగ్గించే మిథైల్ శాలిసిలేట్ చేరి ఉన్నాయి.

అయొడెక్స్ రోజుకు రెండుసార్లు రెండింతలు గుణకారి.

నొప్పి తగ్గేవరకూ, ఆ తర్వాత రెండు రోజుల వరకూనూ రోజుకు రెండుసార్లు అయొడెక్స్ వాడమని సిఫారసు చేస్తున్నారు డాక్టర్లు. ఎందుకంటే, నొప్పి ఒక లక్షణం మాత్రమే కాగా అసలు సమస్య లోపలి ధాతువుకైన గాయం.

కనుక మీ ఆప్తులు ఎవరైనా బెణుకులు, కండరాల పట్లు, కీళ్ల పట్లు, ఒళ్లునొప్పులతో బాధ పడటం జరిగితే అయొడెక్స్ మర్దించండి. రోజుకు రెండుసార్లు. తమని రెండింతలు శీఘ్రంగా మళ్లీ చురుకుగా చేసినందుకు వారు మీకు ఋణపడి ఉంటారు.

అయొడెక్స్® — నయం చేసే శక్తిగల నమ్మకమైన బామ్.

SKOF — ఎస్‌కేఎఫ్ ఉత్పాదన.

ELL-1509

ముఖచిత్రం

20–26 సెప్టెంబర్ 85 ఆంధ్రసచిత్రవారపత్రిక నందు మా అబిమాన తార విజయశాంతి ముఖచిత్రముగా ప్రచురించినందులకు మా కృతజ్ఞతలు

ఆర్ శ్రీరామమూర్తి తిరుమల

సీరియల్స్

20–26 సెప్టెంబర్ 85 'విజయశాంతి' ముఖచిత్రంతో వెలువడిన పత్రిక ముగ్ధమనోహరంగా ఉంది

మల్లిక' సీరియల్ ముగింపు రసవత్తరంగా ఉంది 'మల్లిక' వంటి విజ్ఞానాత్మకమైన నవలను అందించిన రచయిత్రి కమిర గార్కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు 'శుశ్రుత నర్సింగ్‌హోమ్' 'ప్రతిబ' సీరియల్స్ చాలా చక్కగా సాగుతున్నాయి

కొర్లపాటి ప్రదీప్‌కుమార్, అంబాజీపేట

* * *

విజయశాంతి ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక చాలా విజ్ఞానదాయకంగా ఉంది

కొసనా సాయిప్రసాద్, ఆరికరేవుల



న్యూఢిల్లీ లేఖ

'విజయశాంతి' ముఖచిత్రంతో వెలువడిన సెప్టెంబర్ 20–26 వారపత్రిక నా మనసును ఆకట్టుకుంది అందులో జయదుబాషి గారి న్యూఢిల్లీలేఖ ప్రత్యక్షర సత్యం, 'జాతీయం' అనే పదాన్ని వాడకుండా ప్రభుత్వం అమలు పరుస్తున్న విదానాన్ని వివరిస్తూ 'జాతీయ'–'ప్రభుత్వ ను విశ్లేషించిన తీరు బాగుంది

ఆకాశవాణి, దూరదర్శన్‌లను ప్రభుత్వం ప్రత్యక్షంగా గుప్పెట్లో పెట్టుకుని ప్రైవేటు రంగంలోని వార్తాపత్రికలపై చేస్తున్న కర్ర పెత్తనాన్ని సవివరంగా తెలియజేసారు పత్రికలు, రచనలు పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో మనగలిగినపుడే ప్రజలు తమ హక్కులను కూడా స్వేచ్ఛగా అనుబవించగలరు

సిద్దినేని వెంకటేశ్వరరావు, సంగంజాగర్లమూడి

(74 వపేజీ చూడండి)

పై వారమే!

దీపావళి సంచిక

కథల పోటీ ఫలితాలు!

బహుమతి పొందిన కథలు

ప్రత్యేక కార్టూన్‌లు, వ్యాసాలు, శీర్షికలు

నటి శ్రీదేవి టపాకాయల వ్యాసం

జయసుధ, జయప్రదల

సినిమా కబుర్లు

మరెన్నో ఆకర్షణలతో, మామూలు శీర్షికలన్నిటితో వెలువడుతుంది!

మీ కాపీని ముందుగా రిజర్వు చేసుకోండి!

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938-1972)

శుక్రవారం 1-7 నవంబరు, '85
శ్రీ క్రోధన నామ సం అశ్వయుజ బహుళ చవితి
సంపుటము 78 : సంచిక 8

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు	2-50
పోస్టులో 6 నెలల చందా	రు	71-50
పోస్టులో 12 నెలల చందా	రు.	143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 00 •

విషయానుక్రమణిక

మరుగున పడిన మహాత్ముడు

మహాత్మాగాంధిని ఈ దేశం ఇంత త్వరగా మరిచి పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది మూడు దశాబ్దాల పాటు బారతదేశాన్ని ఎదురు లేని నాయకుడిగా నడిపించిన ఒక మహావ్యక్తి పేరుని ఇప్పుడు ఒక రోడ్డుకో పార్కు లేదా కొందరు రాజకీయ వాదులు దరించే టోపీకో పరిమితం చేయ్యడం మినహా మనమేమి చెయ్యడం లేదు అంత్యక్రియల సందర్భాలలో మాత్రమే రాజీవ్ గాంది దరిస్తారు కొద్ది మంది కాబినెట్ మంత్రులు ఖాదిని దరిస్తున్నా వాళ్ళకి చరఖాని ఎలా ఉపయోగించాలో సరిగా తెలియదు నెహ్రూ కూడా తమకి అంత బాగా రాక పోయినా అప్పుడప్పుడు చరఖా మిద నూలు వడుకుతూ కనిపించే వారు శ్రీమతి గాంది ఖాది చీరలే కట్టుకున్నా ఆమె చరఖా దగ్గర కూర్చున్న బొమ్మ ఒక్కటి కూడా నేను చూడలేదు ఆమె కుమారుడి విషయం నాకు అంత బాగా తెలియదు ఆయన వేసుకునే కుర్తాలు ఖాదివో కావో నేనెప్పుడూ అంత దగ్గరగా వెళ్ళి చూడలేదు అయినా అదంత ముఖ్యం కూడాకాదు కంప్యూటర్లకీ గాంది గారికీ అంతగా సరిపడదు అయినా మనని అతి త్వరగా 21వ శతాబ్దంలోకి దూసుకు పోయేలా చేద్దామనుకుంటున్న రాజీవ్ గాందికి మహాత్ముడి అవసరం ఏముంటుంది? ఆ మాటకొస్తే ఆయన తాతగారు కూడా కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే మహాత్ముడి నామ స్మరణ చేస్తూ ఉండేవారు ఇప్పుడాయన వారసుడిది అదే వరస

గాంధి గారు ఇప్పటి'కాలానికి తగిన వారు కాదా? గాంధేయ వాదులు దానిని ఒప్పుకోరు మార్క్స్ లాగే ఆయన కూడా అన్ని కాలాలకీ తగిన వ్యక్తి అనే అంటారు ప్రపంచంలోని అన్ని సమస్యలకీ మార్క్స్ చెప్పిన పరిష్కారాలు ఉన్నాయని కమ్యూనిస్టులు అన్నట్లు గానే గాందేయవాదులు కూడా గాందేయ మార్గంలో అన్నిటికి పరిష్కారాలు ఉన్నాయనే అంటారు కానీ గాందేయ పద్ధతిలో ఎ ఒక్క సమస్యకి ఉదాహరణకి పంజాబ్ సమస్యకి ఉపయోగించిన గాందేయవాది ఎవరూ నాకు కనిపించలేదు గాదిగారే అయితే పంజాబ్ విషయంలో ఏమి చేసి ఉండేవారు? బంగారు గుడిలో నే సత్యాగ్రహాన్ని ప్రారంబించి నిరాహారదీక్ష పూని ఉండేవారు సత్యాగ్రహాలకి జట్లు జట్లుగా నాయకత్వం వహించి బింద్రన్ వాలె వద్దకి ఆయన అనుచరుల దగ్గరికి వెళ్ళి వారి కళ్ళు తెరిపించే ప్రయత్నం చేసి ఉండేవారు ఆయన ఆ ప్రయత్నంలో విజయాన్ని సాదించి ఉండేవారా? సాదించవచ్చు లేకపోవచ్చు కానీ ఎ గాందేయ వాది ఆయన మార్గాన్ని అవలంబించడానికి పూనుకోక పోవటమే నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది నాకు తెలిసినంత వరకు ఒకప్పటి ప్రముఖ సోషలిస్టు నాయకుడు దురదృష్టవశాత్తు ప్రస్తుతం జనతా పార్టీలో ఉన్న ఎస్ ఎం జోషి ఒక్కరిదగ్గరినించే అలాంటి ప్రతిపాదన వినిపించింది ఇంకెవరూ మాట్లాడలేదు

అది గాందేయ మార్గం అయినా మార్క్స్ వాదం అయినా – ఆమాటకొస్తే కాపిటలిజమ్ లేదా సోషలిజం కూడా– అసలు సమస్యని పరిష్కరించ లేదు అవి కేవలం పుస్తకానికి ఉండే రెండు అట్టలకి మద్య ఉన్నంత వరకే అద్భుతంగా కనిపిస్తాయి గాంధేయవాదులకి పంజాబ్‌లో మంచి అవకాశం వచ్చింది కానీ గాంది గారికి ఉన్న ఆత్మస్థైర్యం ధైర్యసాహసాలు వారిలో మచ్చుకైనా ఏ ఒక్కరికి లేవు గాంది గారు తాము చెప్పింది ప్రతిది ఆచరణలో చూపించారు తమ జీవితంలో ఆయన ఎప్పుడూ శుష్కవేదాంతాలు వల్లించలేదు

న్యూఢిల్లీ లేఖ




డా. జయదుబాషి

ఇప్పుడు మరొక గాంది 21వ శతాబ్దంలోకి వెళ్ళాలనే పిలుపు ఇచ్చినందుకు మహాత్ముడైతే ఎలా స్పందించి ఉండేవారు? పారిశ్రామిక విప్లవం నాటి నుంచి సాంకేతిక విజ్ఞానం లేకుండా ప్రగతి సాద్యం కాదని వాదించే వారికి ఆయన సమాదానం ఏ విధంగా ఉంటుంది? గాందిగారు యంత్రాలకి వ్యతిరేకి కాదని వాదించే వారు ఇంకా కొందరు ఉన్నారు వారి గాందిని గురించి వాళ్ళకి తెలియదని నా అబిప్రాయం మానవ శక్తితో పని చేసే యంత్రాల విషయంలో తప్ప మిగతా అన్ని యంత్రాలకి గాందిగారు వ్యతిరేకమే ఆ విషయాన్ని తమకి తాముగా ఆయన నమ్మారు అందువల్ల అలా చెప్పే హక్కు ఆయనకి ఉన్నది మానవేతర శక్తులతో నడిచే అన్ని యంత్రాలూ మానవునికి ఉన్న ప్రదానమైన పని చేసే హక్కుకి బంగం కలిగించి అతన్ని పనిలోనించి తప్పిస్తాయి అందువల్ల అవి మానవునికి వ్యతిరేకం కటిక దారిద్ర్యాన్ని కళ్ళారా చూసిన వ్యక్తికి ఈ పద్ధతి ఎంతో న్యాయమైనదిగా తోచవచ్చు ఆ విషయంలో నాకు ఎలాంటి పేచీ లేదు గత నాలుగు దశాబ్దాలుగా ప్రగతి సాదించామని అనుకుంటున్న మనం ఇప్పుడు కూడా దుర్బర దారిద్ర్యాన్ని కళ్ళారా చూస్తున్నాము అయితే గాందిగారు పొరపాటు పడ్డది ఎక్కడంటే ఒక యంత్రం ఒకానొక చోట ఒక నిర్ణీత సమయంలో కార్మికుల అవసరం లేకుండా చేసిందని అన్ని చోట్లా సర్వవేళలా అలాగే జరుగుతుందనుకున్నారాయన ఒక్క యంత్రం విషయం వేరు కొన్ని యంత్రాల సముదాయం వ్యవస్థీకృతమైన పద్ధతిలో ఉండటం అందుకు పూర్తిగా బిన్నమైన విషయం ఆర్థిక సామాజిక అవసరాల దృష్ట్యా అది అవసరం గాంది గారికి అది తెలిసే ఉంటుంది కానీ రెండవ దానిని వొప్పుకోవటం స్వావలంబన అన్న ఆయన మూల సిద్ధాంతానికి అది వ్యతిరేకం కాబట్టి దాన్ని అంగికరించకపోయి ఉండవచ్చు అన్ని అబివృద్ధి కార్యక్రమాలకి కేంద్రం వ్యక్తి అయి ఉండాలన్న సూత్రం మీదే ఆయన నిలబడ్డారు మానసికంగా, శారీరకంగా పూర్తి పరిణతి చెందిన వ్యక్తి ఎటువంటి దోపిడీ విదానాన్నయినా ఎదుర్కొని తట్టుకోగలుగుతాడని ఆయన విశ్వసించారు

రాజ కయ్యాలు

—శంకు



న్యూఢిల్లీ లేఖ

సిద్ధాంతపరంగా చూస్తే ఇదంతా బాగానే కనిపించవచ్చు కానీ ప్రస్తుతం మనం ఉన్న ఈ ప్రపంచంలో అది సాధ్యంకాదు వ్యవస్థీకృతం అయిన ప్రస్తుత సమాజంలో ఒక వ్యక్తి మరికొందరి సాయం లేకుండా ఎదురీదటం అన్నది జరగని పని దీనికి గాంధిగారి సమాధానం ఏమిటంటే అలాంటి సమాజాలు మనకి వద్దని అందుకు బదులుగా పూర్తి అధికార వికేంద్రీకరణ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా కూడా జరగాలని అంటారాయన ఆ రకంగా గాంధేయ తత్వం అన్నది వ్యక్తిత్వాన్ని , అధికార వికేంద్రీకరణని ఒక త్రాటిమీద నడిపించడం, కానీ నా దృష్టిలో అది విఫలమైంది ఎందుకంటే అసలు మానవునిలో అంతర్గత లక్షణం అయిన జీవిత పోరాటం అన్నదానిని ఆయన విస్మరించారు వేల సంవత్సరాలక్రితం మన పూర్వీకులు వేటాడి తమ ప్రాణాలని నిలబెట్టుకున్నారు ప్రాథమికమైన ఆ లక్షణం ప్రతి మానవునిలోనూ ఉంటుంది అది అంతరించి పోవటానికి మరో వెయ్యేళ్ళయినా పడుతుంది అసలు హింసకి మూల కారణమైన ఆ లక్షణాన్ని అరికట్టాలని గాందిగారు ప్రయత్నం చేశారు అందుకే ఆయన వస్తువులని, ఆస్తిని, సంపదని కూడబెట్టుకోకూడదని చెప్పేవారు అయితే అది ఎప్పటికి సాధ్యమవుతుందన్న ప్రశ్నే మిగిలింది మనం బతకటానికి సంపాదిస్తాము సంపాదించబట్టే బతకగలుగుతున్నాము ఏ మహనీయుడికీ మనని ఈ విషవలయం నించి తప్పించడం సాద్యంకాలేదు మహాత్ముడి వల్ల కూడా కాలేదు

సాంకేతిక విజ్ఞానం అనేది బతకటానికి కావలసిన పరికరాలని సమకూర్చుకునే మరొక రకమైన పద్ధతి మాత్రమే మనిషి భౌతికంగా జీవించి ఉండటం ఎలాంటిదో ఆర్థికంగా నిలబడటం కూడా అటువంటిదే నేను ఒక చిన్న జున్ను ముక్కతో పది ఎలుకలని పట్టే బోనుని తయారు చేశాననుకోండి మరొక వ్యక్తి అదే పరిమాణం గల జున్ను ముక్కని ఎరగా పెట్టి పాతిక ఎలుకలని పట్టే బోనుని తయారు చేస్తాడు అప్పుడు నా వ్యాపారం దెబ్బతిని పోతుంది ఎందుకంటే అవతలి వ్యక్తికి నా కంటే ఎక్కువ సాంకేతిక నైపుణ్యం ఉన్నది కాబట్టి గాందిగారు సాంకేతిక విజ్ఞానం అన్నది తప్పనిసరి అన్న విషయాన్ని విస్మరించారు నా దగ్గర మంచి రకం బోను లేకపోతే మరొకడు దానిని సమకూర్చు-కుంటాడు జీవన యాత్ర ఆ విధంగానే ఉంటుంది ఎవరూ అసలు బోనులే పెట్టకూడదని గాంధిగారు అన్నారు కానీ ఎలుకలు ఉంటే బోనులూ ఉండాలి అందువల్లనే గాందిగారిని ఆయనకి అత్యంత ప్రీతి పాత్రుడైన నెహ్రూ గారే కాదన్నారు అప్పటి నించి మనం అంతకంతకీ పెద్ద పెద్ద బోనులని తయారు చేసుకుంటున్నాము □

సీరియల్

త్రివేణీ సంగమం

ఉరాలి వెంకటరావు

(గత సంచిక తరువాయి)

వనజ జీవిత గాథను వింటున్న అరుంధతి నోట నుండి మరే మాటలు రావడంలేదు

ఇకనుండి మీ వాళ్ళనేమీ అనను వెంటనే వచ్చెయ్ విద్యార్థి ఒకసారి పరీక్ష తప్పితే తిరిగి కూర్చునేందుకు అవకాశం వుందికదా అలాంటిది నాతో జీవితాన్ని పంచుకున్న నువ్వు మరొక అవకాశం ఇవ్వలేవా? అంటూ దినాతి దినంగా వుత్తరం వ్రాసారు అతనికి నాపై గల ప్రేమకు ఇంకా అంతకంటె ప్రత్యక్ష నిదర్శనమేమి కావాలి? ఐనా నా మీద మోజు తప్ప ప్రేమ లేదని అనేదాన్ని మా వాళ్ళతో

ఆయన నా రాక కోసం మళ్ళీ మళ్ళీ ఉత్తరాలు వ్రాసేవారు

మరి నాకు ఉత్తరాలు వ్రాయవద్దు పౌరుషం వున్న మగవాడికి ఇంతకన్నా ఏం రాయాలి? యూజ్ దిస్ డాక్యుమెంట్ ఇన్ యువర్ మేరేజ్ మార్కెట్ - ఇది నా చివరి లేఖ సారాంశం భర్తే దైవమని నమ్మే ఈ భారతావనిలో ఏ స్త్రీ తన భర్తకిలా వ్రాయలేదేమోనని ఇప్పుడనిపిస్తోంది

ఇలా మరో సంవత్సరం కాలగర్భంలో కలసిపోయింది

అతని వద్ద నుండి మరి ఉత్తరాలు లేవు నన్ను పూర్తిగా మర్చిపోయి విచ్చలవిడిగా తిరుగుతున్నారని తెలిసింది

క్షమించండి తొందరపడ్డాను మీరు రమ్మంటె రావడానికి సిద్ధంగా వున్నాను అని వ్రాయాలనిపించేది ఐతే అంతలోనే పౌరుషం తలయెత్తేది

అతనికి బ్రతిమాలైనా నన్ను తీసుకుని వెళ్ళాలనుండేదేమో! ఆడదాన్ని నాకే అంత పౌరుషం, పట్టుదల వుంటె అతనికెంత వుండాలి? తీరా వస్తే అది అంత ఖచ్చితంగా నీతో కాపరం చేయనని రాసిన తర్వాత కూడా ఏ ముఖం పెట్టుకుని వచ్చావని మామగారు తూలనాడితే?

మరి కొన్నాళ్ళకతను డైవోర్సుకి పెట్టుకున్నారని తెలిసింది

అతనికి విడాకులైతే ఎంతో మంది తమ పిల్లల్ని ఇస్తామంటూ వస్తారు కాని నా బ్రతుకు? - ఇది ఈనాటి పరిస్థితి స్త్రీ కూడా చదువుకోవచ్చు సంస్కారంతో తనను తాను రూపుదిద్దుకోవచ్చు కాని పెళ్ళయ్యాకా భర్తనర్థం చేసుకుని సంసారం సాఫీగా వెళ్ళేందుకు ప్రయత్నించాలి వ్యక్తిత్వం పేరుతో విడాకుల వరకు వెళ్ళే పరిస్థితి రాకూడదు ఐతే ఆనాడు నేనంత లోతుగా ఆలోచించలేకపోయాను చదువుకున్నదాన్ని ఉద్యోగం చేసైనా బ్రతకలేక పోతానా? అనే అహం వుండేది

నేను కోర్టుకు అటెండ్ కాకపోవడంతో అతనికి ఎక్స్‌పార్టీ డిక్రీ ఇచ్చేసారు నాకూ, అతనికి లీగల్‌గా అన్ని సంబంధాలు తెగిపోయాయి

ఆ తరువాత కాలంలో ఎన్నో మార్పులు? నాన్నగారు రిటైరైపోయారు అన్నయ్య సంపాదనతో ఇల్లు గడవసాగింది ఆ ఏడే అన్నయ్య పెళ్ళి వదిన వస్తే నాకు కాస్త అండగా వుంటుందని తలచాను అనుకున్న దొకటి ఐనది మరొకటి తరచూ ఆవిడ నా వ్యక్తిగత విషయాలలో జోక్యం చేసుకుంటూ అనుక్షణం మాటలతో వేధించుకు తినేది అన్నయ్య కూడా ఏమీ పట్టించుకునేవాడు కాదు

నేనా ఇంట్లో వుండటమే వాళ్ళ కిబ్బందిగా వుందేమోననిపించింది ఆ రోజే భర్తలేని లోటు అర్థమయింది బట్ ఇటిజ్ టూ లేట్

నాటకాలలో తిరిగి తిరిగి సరియైన నిద్ర, విశ్రాంతి లేకపోవడంతో నాన్నగారి ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది

మందులు, ఇంజక్షన్లు ఇచ్చి ఇచ్చి నిస్పృహ చెందారు డాక్టర్లు నాకు రక్షణ ఇచ్చిన తండ్రి కూడా దూరమై పోతాడేమోననిపించి, నా గుండె ఆగిపోయినంత పనైంది

అనుకున్నట్లే నాన్న కన్నుమూసారు బాధ్యతలు బరువులు దింపుకోవాలనే వుద్దేశంతో చెల్లెళ్ళకు సంబంధాలు చూడటం మొదలుపెట్టాడు అన్నయ్య

అక్క మొగుణ్ణి వదిలేయడంతో చెల్లెళ్ళకు సంబంధాలు కుదరడం కష్టమైంది

ఒకప్పుడు నువ్వు చదూకున్నదానివి బానిసలా చూస్తున్న ఆ మొగుడితో కాపరం చేసేకన్నా స్వేచ్ఛగా జీవించలేవా? - అంటూ సలహాలిచ్చిన నా తోబుట్టువులే తమ భవిష్యత్తుకు నేనాటంక మవుతున్నానని తెలిసాకా, అనేక విధాల ఆడిపోసుకోవడం మొదలుపెట్టారు

శాంతి మృగ్యమైన ఆ ఇంట్లో మరి వుండ బుద్ధికాలేదు జీవితంలో వంటరిగా జీవించడానికి గడప దాటాను

ఒంటిగా వున్న స్త్రీని గౌరవించే మనుషులు ఈ సంఘంలో బహు తక్కువ నీడలేని ఆడదాన్ని ఈ సమాజం ఒక్కసారి చంపదు పదునైన కత్తులలాంటి మాటలతో పొడిచి పొడిచి చిత్రవధ చేస్తుంది ఐనా ఆనాటి నుండి నేటి వరకు ఏకాకిగా, జీవచ్ఛవంలా కోరికలను, ఆశలను చంపుకుంటూ బ్రతుకుతున్నాను ఏదో బ్రతకాలని బ్రతుకుతున్నానే తప్ప నా బ్రతుక్కి అర్థం, పరమార్థం ఏముంది? - చెప్పటం ఆపి పమిటచెంగుతో కళ్ళు వత్తుకుంది వనజ

ఆమె చెప్తున్న మాటల్ని అక్షరం, అక్షరం అతి శ్రద్ధగా వింటున్న అరుంధతి ఆమె వైపు సానుభూతిగా చూసింది

అంతా నా స్వయంకృతమే అరూ! పంతాలకూ, పౌరుషాలకు పోయి నా సౌభాగ్యాన్ని నేనే దూరం చేసుకున్నాను నా జీవితం ఇప్పుడు తావిలేని పూవులా, తీగ తెగిన వీణలా వుంది స్త్రీ బ్రతకగలనని బ్రతకటం ముఖ్యంకాదు ఎలా బ్రతుకుతున్నాదనే కావాలి ఆడదానికి ఉద్యోగం మాత్రమే ప్రధానం కాదు భర్త, సంసారం తర్వాతే అన్నిను విడాకులు పుచ్చుకున్న స్త్రీకి మన సంఘంలో గౌరవం లేదు ప్రతివాడు ఆమెను చిన్న చూపు చూస్తాడు అసలు భార్యాభర్తల

జరిగిన కథ-4 . అరుంధతి రూంమేట్స్ వనజ, గిరిజ, మాల అరుంధతి వరకట్నం తీసుకునే యువకుడిని పెళ్ళి చేసుకోనని పెళ్ళి మానేస్తుంది ఆమె ఇద్దరి చెల్లెళ్ళకు పెండ్లి చేసి, పెద్ద కూతురు పెళ్ళి చేసుకోలేదనే బెంగతో మరణిస్తారు తండ్రి మాధవరావుగారు అరుంధతికి రమేష్ దగ్గర నుంచి ఉత్తరం వస్తుంది అతనికి ఆమె అంటే అభిమానం తను చదివిన కాలేజీలోనే పోస్టులు ఖాళీలున్నాయని తెలుసుకున్న అరుంధతి అక్కడికి వెళ్ళి అప్లై చేస్తుంది ప్రిన్సిపాల్ వారం రోజుల్లో పోస్టింగ్ ఆర్డర్సు పంపిస్తానని వాగ్దానం చేస్తుంది తిరుగు ప్రయాణంలో తన క్లాస్ మేట్ వనజను కలుస్తుంది వనజ భర్త నుండి విడిపోయిందని తెలుసు కుంటుంది

మధ్య వ్యక్తిత్వం అన్న తలంపు రాకూడదు నా అంత తెగింపు ఈ దేశంలో ఏ స్త్రీకి వుండకూడదు ఇదే నాకు అనుభవం నేర్పిన పాఠం

ఆ క్షణంలో ఆమె కడిగిన ముత్యంలా గోచరించింది అరుంధతికి ఆమె హృదయం జాలి బాధ సానుభూతితో నిండిపోయింది

జీవితంలో ఎన్నో ఎదురు దెబ్బలు తిన్న వనజ ముందు తనే మాత్రం? ఆమె నూరడించజేసే శక్తి తనలో వుందా?

చనిపోవడం వల్ల విడిపోవడం పెద్ద బాధాకరం కాదు విడిపోయి బ్రతకటం చాలా బాధ అనుకుంది -

ఇలా ఆలోచిస్తున్న ఆమె నుండి ఏ సమాధానం రాకపోవడంతో వనజే అంది-

ఏం అరూ! అలా వుండిపోయావేం? నన్ను చూస్తూ వుంటే నీకు అసహ్యమేస్తోందా?

చ అవేం మాటలు నీ జీవితం మళ్ళీ వికసించేందుకు మార్గమేదయినా వుందేమోనని ఆలోచిస్తున్నాను

ఈ జీవితానికి మరి వసంతమనేది రాదు అంది వనజ వైరాగ్య ధోరణిలో

మీ ఆయన ఫోటో ఏదైనా వుందా?

వుంది టేబిలు సొరుగులోంచి ఒక కార్డు సైజు ఫోటో తీసి ఆమెకిచ్చింది

ఫోటోలోని వ్యక్తిని చూసి ఆశ్చర్యపోయింది అరుంధతి తన కళ్ళను తనే

వివరాలు అడగకు నీ భర్త ఇప్పుడు స్వీకరిస్తే కాపురానికి వెళతావా?

అంత అదృష్టమా అన్నట్లున్నాయి ఆమె చూపులు

నిన్నూ నీ భర్తను కలిపేందుకు సర్వవిధాలా కృషి చేస్తాను

ప్రయోజనం వుండదు అరూ! నామీద అతనికి పూర్తిగా మనసు విరిగిపోయింది విరిగిన మనసు అతకటం నువ్వనుకున్నంత తేలిక కాదు

తేలికో కష్టమో ప్రయత్నిస్తాను నావల్ల అది సాధ్యమైతే అంతకన్నా ఈ జీవితానికి కావలసింది మరొకటి వుండదు

అరుంధతి మాటలకు వనజ హృదయం దూదిపింజలా గాలిలో తేలిపోసాగింది

ఈ రాత్రికే బయలుదేరుతాను

అంత తొందర దేనికి? రెండు రోజులుండి వెళుదువు గాని ఇన్నాళ్ళూ ఒంటరితనంతో క్రుంగిపోయాను సమాజానికి మనుషులకు దూరంగా వుంటున్నాను నువ్వివాళ వచ్చాక కొండంత ధైర్యం వచ్చింది మళ్ళీ జీవితం మీద మమకారం కలుగుతోంది

నన్నాపకు నేనెంత తొందరగా వెళితే అంత మంచిది మనందరికీ మంచి రోజులు రావాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ వెళుతున్నాను నువ్వు నిశ్చింతగా వుండు పనికిరాని ఆలోచనలతో మనసు పాడు చేసుకోకు



నమ్మలేకపోతున్నది అతడెవరో కాదు ప్రకాష్ సందేహంలేదు అతడు ప్రకాషే తనను చూడటానికొచ్చిన రమేష్ ఫ్రెండ్ ప్రకాష్

ఏం అలా వుండిపోయావు నీకతను తెలుసా?

బాగా తెలుసు మీ ఆయన పేరు ప్రకాష్ కదూ?

అవును నీకెలా తెలుసు?

త్రివేణీసంగమం

సరే నీ ఇష్టం కాస్సేపు విశ్రాంతి తీసుకో రాత్రి ట్రైనుక నేనే స్వయంగా దిగబెడతాను

ఆమె మాట ప్రకారం మేను వాల్చింది అరుంధతి ఐతే నిద్ర మాత్రం ఓ పట్టాన రావడంలేదు * * *

అరుంధతీ అంటూ లోపలికొస్తున్న వ్యక్తిని చూసి ఆనందంతో పరవశించి పోయింది అరుంధతి

సాదరంగా లోపల కాహ్వానించింది

రమేష్ ఆమె ఇంటికి రావడం అదే ప్రథమం లోపల మరెవ్వరైనా వున్నారేమోనని సందేహంగా చూడసాగాడు

కూర్చోండి కుర్చీ వేసింది అరుంధతి

చతికిలబడ్డాడు రమేష్

కాఫీ వగైరాలు చేసే ప్రయత్నంలో లోనికి వెళ్ళబోయిందామె

కాఫీ గీఫీ ఇప్పుడేం వద్దు అన్నీ ముగించుకునే వచ్చాను టెలిగ్రాం ఇచ్చి అర్జంటుగా రమ్మనడంలో

చెబుతాను మొదట మీ హృదయంలో నాకెటువంటి స్థానముందో చెప్పాలి

ఆ ప్రశ్నకు ఆశ్చర్యంగా చూసాడు రమేష్

చెప్పండి అందామె మళ్ళీ

నా వుద్దేశాన్ని ఇదివరకే చెప్పాను నువ్వడిగావు గనుక మళ్ళీ చెప్తున్నాను ఈ జీవితంలో పెళ్ళంటూ జరిగితే అది నీతోనే ఏం? అప్పుడే నా మనసు మారిపోయిందనుకున్నావా?

మగ మనసు కదా అందామె నవ్వుతూ

ఐతే మగవాళ్ళ మీద నీకు మంచి అభిప్రాయమే ఉందే అన్నాడు వ్యంగ్యంగా

రేపే మనం రిజిస్టరు మ్యారేజ్ చేసుకోవాలి

రేపా అదిరిపడ్డాడు రమేష్

ఔను రేపే మన పెళ్ళికి వారం వర్జ్యం ముహూర్తంతో సంబంధం లేదు వెంటనే జరిగిపోవాలి అది ఎంత వేగంగా జరిగితే అంత మంచిది

నాకింకా వుద్యోగం

అవకపోయినా పరవాలేదు నాకు ఉద్యోగమైంది నాలుగు రోజులలో అపాయింట్‌మెంట్ ఆర్డరు వస్తుంది

కంగ్రాట్యులేషన్స్ నీ శ్రమ ఫలించిందన్న మాట ఐతే నాకెటువంటి అభ్యంతరము వుండదు ఎవరు ఔనన్నా ఎవరు కాదన్నా మన పెళ్ళి ఆగదు సరేనా?

ఆమె నయనాల్లో కోటి జ్యోతులు ప్రకాశించాయి

వాళ్ళనుకున్నట్లే నిరాడంబరంగా పెళ్ళైపోయింది

నాన్నే ఇప్పుడు వుంటే ఎంత సంబరపడి పోయేవారో నా పెళ్ళి కళ్ళారా చూడాలని కడదాకా తపిస్తూ కన్నుమూసారు కంట తడిపెట్టింది అరుంధతి

కన్నీరు కార్చే సమయం కాదిది ఎ లోకాన వున్నా మీ ఇష్ట దేవతలు మనల్ని తప్పక ఆశీర్వదిస్తూనే వుంటారు ఊరడించాడు రమేష్

కళ్ళు వత్తుకుంది అరుంధతి ఆమె మేను ఇప్పుడు గాలిలో తేలిపోతున్నట్లుంది తన ఆశయం నెరవేరిందనే సంతోషం కంటే దేవుడులాంటి భర్త దొరికాడన్న తృప్తే ఎక్కువగా వుందామెలో

ఆ రాత్రి అయినవాళ్ళు పెద్దలు ఏర్పాటు చేయవలసిన శోభనపు గదిని వాళ్ళే స్వహస్తాలతో అలంకరించుకున్నారు

ఆ రేయి ఆమెకు తొలి రేయి ప్రతి స్త్రీ జీవితంలో తపించిపోయే మధుర రాత్రి

ఈ శుభ సమయం ఇంత తొందరగా ఆసన్నమౌతుందనుకోలేదు అరుంధతి

అందుకే కాబోలు కళ్యాణం వచ్చినా కక్కొచ్చినా ఆగదంటారు మన పెదలు మెల్లగా తనలో తను నవ్వుకుంది

ఆమె ఆనందానికి అవధులు లేవు

తొలిసారిగా భర్త పాదాలను స్పృశించింది అరుంధతి ఆమెను లేవదీస్తూ అక్కున జేర్చుకున్నాడు రమేష్ వాళ్ళ నోటంట మాటలు రావడంలేదు కళ్ళతోనే వూసులాడుకొంటున్నారు

ఈ తీయని సమయంలో నువ్వేం కోరుకుంటున్నావ్ అడిగాడు రమేష్ కాస్సేపయ్యాక

ఆమె అతని కౌగిలి నుండి విడిపోయి దూరంగా ఎటో చూస్తూ వుండిపోయింది

రమేష్ ఆమెను చేరి తన వైపుకు త్రిప్పుకుని కళ్ళల్లోకి దీర్ఘంగా చూసాడు

ఆమె కంట నుండి జారిన నీటి బొట్లు చెక్కిలిపై విద్యుద్దీపకాంతిలో మెరుస్తున్నాయి

పంతాలకు పౌరుషాలకు పోయి సర్వం కోల్పోయిన ఒక అభాగిని జీవితం చిగురించాలని కోరుకొంటున్నాను అంటూ అతడి గుండెలమీద వాలిపోయింది


ఎవరా అభాగిని? ఆమె కోసం నువ్వు సమయంలో బాధపడుతున్నావంటే ఆమె నీకెంతో సన్నిహితురాలై వుండాలి ఆమెను మరింత దగ్గరకు లాక్కుంటూ అన్నాడు రమేష్


ఆమె నా ప్రాణానికి ప్రాణం బింబానికి ప్రతిబింబం

అంటే స్నేహితురాలన్నమాట

ఔను పంతాలకు పోయి భర్తను దూరం చేసుకుంది చేసిన పొరపాటు కిప్పుడు పశ్చాత్తాపపడుతోంది

ఇందులో మనం చేయగలిగిందేమైనా వుందా?





ఉంది ఆమె ఎవరో కాదు ప్రకాష్ భార్య మీ మిత్రుడు ప్రకాష్

ప్రకాష్ ఆశ్చర్యంగా చూసాడామె వైపు

ఔను ప్రకాష్ ఇదుగో అతని ఫోటో అతడు డైవోర్సు ఇచ్చాడట

నాకీ విషయమే తెలీదే అతడు భార్యకు విడాకులిచ్చాడా?

మౌనంగా వుండిపోయింది అరుంధతి

వాళ్ళిద్దర్నీ కలపడం సాధ్యమంటావా?

ఎందుకు కాదు రేపే వాళ్ళ వూరు వెళదాం మీ స్నేహితుడే కదా ఇద్దరం నచ్చజెప్పి చూద్దాం అతని మనసు మారి మళ్ళీ ఆమెను చేరదీయ గలిగితే అంతకన్నా ఆనందం నాకు మరొకటుండదు

సరే ప్రయత్నిద్దాం ట్రయల్ కాస్ట్స్ నథింగ్ తర్వాత ఆమె అదృష్టం

సంభాషణ అక్కడితో ఆగిపోయింది మరుక్షణం ఒకరి కౌగిట్లో మరొకరు కరగిపోయారు వారిరువురి నడుమ కమ్మని రాత్రి కర్పూరంలా హరించుకుపోయింది

సాయంత్రం ట్రైనుకు బయలుదేరాలనుకున్నారు అరుంధతీ రమేష్‌లు

మధ్యాహ్నం పన్నెండౌతోంది

రమేష్ పనిమీద బయటకెళ్ళాడు

ప్రయాణానికి కావలసిన నాలుగు బట్టలు బేగ్‌లో వేస్తోంది అరుంధతి

అది మార్చి నెలాఖరు ఎండ ఎంతో తీవ్రంగా వుంది మచ్చుకైనా మబ్బు కనిపించని నింగి నెత్తి మీదెక్కి నిప్పులు చెరుగుతున్నట్లుంది భానుని ప్రతాపం

రమేష్ ఇంకా ఇంటికి రాలేదు

ఇంత ఎండలో ఈయనగారు వెలగబెట్టే రాచకార్యమేమిటో విసుక్కుంది అరుంధతి

పోస్టుమాను చమటలు కక్కుకుంటూ ఏదో కవరిచ్చి వెళ్ళిపోయాడు

పోస్టింగ్ ఆర్డర్సేమోనని ఆదుర్దాగా కవరును అటూ ఇటూ త్రిప్పి చూసింది ఫ్రమ్ అడ్రసు మాల అని వ్రాయబడి వుంది అది తన స్నేహితురాలి వుత్తరమని తెలుసుకున్న ఆమె ఆనందానికి అంతులేదు చకచకా కవరు చించి చదవసాగింది

అరూ!

నేనెవరో గుర్తున్నానా? నువ్వు మాత్రం నా కన్నుల్లో ఎప్పుడూ మెదుల్తూనే వుంటావు ఐతే ఇన్నాళ్ళ బట్టి ఒక్క వుత్తరం ముక్కైనా ఎందుకు వ్రాయలేదా అని అడగవచ్చు ఏమని వ్రాయమంటావు? మాటలు నిలకడలేని దాన్ని మనం కాలేజీలో చదూకునేటప్పుడు ఒకే మాట మీద వుండేవాళ్ళం ఆనాడు కట్నాలిచ్చి పెళ్ళి చేసుకోకూడదని ప్రమాణాలు కూడా చేసాము ఐతే నేనందుకు భిన్నంగా ప్రవర్తించాను

పాతిక వేలు పోసి పెళ్ళి చేసుకున్నాను అటువంటప్పుడు నిన్ను పెళ్ళికి ఏమని ఆహ్వానించను? నా ముఖం నీకెలా చూపించేది? నా స్వార్థాన్ని చూసి నువ్వెంత అసహ్యించుకుంటావో? అందుకే ఎవరికీ తెలియపరచలేదు ఐతే మాట తప్పి పెళ్ళి చేసుకుని నేనేం సుఖపడ్డాను? నా జీవితాన్ని ఏ నిర్మాతయినా సినిమాగా చిత్రిస్తే పుష్కలంగా డబ్బు చేసుకోవచ్చు నేనిప్పుడు మనశ్శాంతి లేక కుడితిలో పడ్డ ఈగలా కొట్టుమిట్టాడుతున్నాను దానికి పరిష్కారం కావాలి? అది మంచో చెడో నేనప్పుడే నిర్ణయం చేసుకున్నాను కాలేజీలో చదూకునేటప్పుడు మాకే డౌటు వచ్చినా నిన్నడిగే వాళ్ళం మా అందరి సందేహాన్ని నువ్వే నివృత్తి చేసేదానివి అందుకే నీకు ముందు తెలియపరచి ఆచరిస్తే బావుంటుందని నా కనిపించింది ప్రస్తుతం నువ్వెక్కడుంటున్నావో తెలియదు మీ ఇంటి ఎడ్రసుకు వుత్తరం వ్రాస్తున్నాను చేరితే సలహా ఇవ్వు ఈ గుండెల్లో ప్రజ్వరిల్లుతున్న శగలను చల్లార్చు వుత్తరం విశాఖపట్నం చేంతాడంత వుందని బోరు ఫీలవకుండా కడదాకా చదువుతావని ఆశిస్తున్నాను

నా చదువు పూర్తవడంతోనే పెళ్ళి ప్రయత్నాలు జరిగాయి నా ఆశయాలతోను ఆదర్శాలతోను వాళ్ళకు నిమిత్తంలేదు నాపెళ్ళి ప్రసక్తి తప్పితే మరో టాపిక్కు దొరికేది కాదు వాళ్ళు మాట్లాడుకోటానికి అస్తమానూ ఏవేవో సంబంధాలు వల్లె వేసేవారు చివరకు ధైర్యం చేసి నేను చేసిన ప్రమాణాన్ని బయటపెట్టాను దానికి వాళ్ళు వీసమంత కూడా విలువివ్వలేదు పెద్దలు ఆడపిల్లకు పెళ్ళో పెళ్ళో అని తొందరపడుతున్నంత కాలం ఈ దేశంలో వరకట్న సమస్య సమసిపోదు ఇంకా ఉధృతమౌతుంది

ఎలాగైతేనేం పాతికవేలతో ఘనంగా వివాహం చేసారు సకల లాంచనాలతో అత్తవారింటికి దిగబెట్టారు అప్పగింతలు పూర్తి అయ్యాయి ఇక నా బ్రతుకేదో నన్ను బ్రతకమని త్రోవ చూపి వెళ్ళిపోయారు

అత్తవారింట్లో అడుగు పెట్టగానే ముగ్గురు పిల్లలు అమ్మా అంటూ చుట్టుముట్టారు

నేను షాక్ తిన్నట్లయ్యాను ఆ పరిస్థితి నుండి కోలుకోవడానికి చాలా సేపు పట్టింది

నాకు తెలివి వచ్చేసరికి మా ఆయన దీనవదనం కనపడింది పిల్లలు బిక్క మొహాలు వేసుకుని నా మంచం మీదే కూర్చున్నారు వాళ్ళను చూపిస్తూ ఏమిటిదన్నట్లు ఆయన వైపు చూసాను

నన్ను క్షమించు మాలా! నా భార్య గతించి రెండేళ్ళయింది ఈ పిల్లల కోసం మళ్ళీ పెళ్ళి చేసుకోవలసి వచ్చింది రెండవ పెళ్ళంటే మంచి సంబంధం రాదేమోనని నిజాన్ని కప్పిపుచ్చి నిన్ను కట్టుకున్నాను అన్నారాయన

నేను మాట్లాడలేదు

ఏం మాలా నా మీద కోపంగా వుంది కదూ అడిగారు మరింత జాలిగా

కోపం దేనికండీ ఆ బ్రహ్మ నా నుదుట రెండో పెళ్ళి వాడిని చేసుకోమని వ్రాసి వుంటాడు అందుకే ఇలా జరిగింది అన్నాను పరిస్థితులతో రాజీపడటం తప్ప మరేం చేయలేక

అక్కడ నుండి వెళ్ళిపోయారాయన

(ఇంకా ఉంది)

'వస్తుధనం'

కవులంతా వస్తువు లేదని
కలవర పడుతున్నారు
కలలకే అలవాటు పడి
వెలవెల పోతున్నారు

వేదన పంచుకుంటే
కలం గొంతు విప్పుకుంటుంది
కన్నీళ్ళు పంచుకుంటే
కవిత ఆర్ద్రతను పెంచుకొంటుంది

ఆకలి పంచుకుంటే
అక్షరాలు కేకలు పెడతాయి
ఆర్తిని పంచుకుంటే రచన
అగ్నిగుండ మవుతుంది

ఆవేశం లేనిదే రచన కాదు
అది వట్టి రాళ్ళకుప్ప
అణగారిన జనజీవనం
అసలైన కవికి వస్తుధనం

-డా. ఇ శివారెడ్డి

పెద్దకథ

మలుపు

ఆదూరి సావిత్రి

(గత సంచిక తరువాయి)

ఉదయ అలా వెళ్ళిపోతుందని అనుకోలేదు జయరాం ఆమె పుట్టింటికి అత్తింటికి కూడా వెళ్ళలేదని తెలుసుకుని కళవళపడ్డాడు

కాంతి తన ప్రేమసాగరంలో ముంచి అలాంటి ఆలోచనలతని దరి చేరనివ్వకుండా ఆపింది కొన్నాళ్ళు అతని జీవితం కాంతి ప్రేమలో అడ్డూ అదుపూ లేకుండా సాగిపోయింది

ఆ తరువాత వాళ్ళ సహజ ప్రవృత్తులు బయటపడసాగాయి

అతనికామె పట్ల బాధ్యత లేదు ఆమెకతని పట్ల అనుబంధంలేదు!

ఇలాంటి పరిస్థితుల మధ్యే వాళ్ళకో పాప పుట్టింది

నువ్వా స్లీవ్‌లెస్ బ్లౌజులు మానెయ్యి నా కసహ్యం అనేవాడు జయరాం

ఇలా నాకిష్టం ఒకరి అసహ్యాన్ని లెక్కచేసే అలవాటు నాకు లేదు నిర్లక్ష్యంగా అనేది కాంతి

నువ్విలా వుండటం నాకిష్టంలేదు

ఒకప్పుడిలా ఉండటాన్నే ఇష్టపడి నా చుట్టూ తిరిగేవారు

దెప్పుతున్నావా?

గుర్తు చేస్తున్నాను

నువ్వే నువ్వే నన్ను నీ వలలోకి లాక్కున్నావు

నాన్సెన్స్! వల్లోకి లాక్కోవటమేమిటి! ది గ్రేట్ జయరాం చక్రవర్తుల వారు ఇంత చీప్‌గా మాట్లాడుతుంటే ఎబ్బెట్టుగా ఉంది ఎవరో పల్లెటూరి వాళ్ళు వాడవలసిన డైలాగ్స్‌వి ఇప్పుడు వాళ్ళూ మానేశారు ఎగతాళిగా అన్నది కాంతి

జయరాం మొహం ఎర్రబడింది

అసలు నువ్వు ముందా ఉద్యోగం మానెయ్యి ఉద్యోగం పేరుతో నువ్వు పదిమంది మగాళ్ళ మధ్య రాసుకుంటూ పూసుకుంటూ తిరగటం నాకు నచ్చదు పట్టుదలగా అన్నాడతను

ఇప్పుడు నేను కొత్తగా ఎబ్బెట్టుగా ప్రవర్తిస్తున్నదేం లేదు నేను ఆఫీస్‌లో ఉద్యోగం చేస్తూనే మీకు పరిచయమయ్యాను నా మెంటాలిటీ ఎలాంటిదో మీకప్పుడే తెలుసు అది నచ్చే మీరు మీ భార్యను కూడా కాదని నన్ను చేసుకున్నారు

ఇహపోతే మీరెంత సంపాదనాపరులయినా ఆ సంపాదన మీ భార్యా పిల్లలకే అక్కరకు రాలేదు పొట్ట చేత పట్టుకుని వాళ్ళు రోడ్డున పడ్డారు

నేను మాత్రం ఇలాంటి నిలకడలేని మగాడి సంపాదనను నమ్ముకుని ఉన్నది ఊడగొట్టుకొనేంత అవివేకిని కాను గోళ్ళకు పాలిష్ వేసుకొంటూ నిదానంగా అన్నది కాంతి

ఆమె నిర్లక్ష్యాన్ని చూస్తుంటే మండిపోతోందతనికి ఆమె ఉదయ పేరెత్తటం మరీ కష్టంగా ఉంది ఉదయా బాబూ గుర్తొచ్చి మనసు కలుక్కుమంది కాంతి మీద కోపం ఉవ్వెత్తున పొంగింది

అయితే నువ్వా ఉద్యోగం మానవా?

నో! నెవ్వర్

అలా అయితే నన్నే పోగొట్టుకుంటావ్

నిర్లక్ష్యంగా నవ్వేసి హాండ్ బాగ్ ఊపుకుంటూ వెళ్ళిపోతున్న కాంతిని చూస్తుంటే మంటగా ఉంది జయరాంకు కోపం అవమానం అతన్ని ఊపేస్తున్నాయి

కాంతిమీద అతని ఆంక్షలు ఎక్కువయినకొద్దీ ఆమెలో తిరుగుబాటుతనం పెరిగి పోసాగింది అదీకాక జయరాం మీద పూర్వపు ఆకర్షణ లేదామెకు

కొత్తగా కొన్న వస్తువు మీద మొదట విపరీతమైన మోజుంటుంది ఆ తరువాత ఆ వస్తువు నాది అనే ఒక అచంచలమైన భావం కలుగుతుంది అప్పుడే మోజు నశించి నిర్లక్ష్యం ఏర్పడుతుంది

కాంతి జయరాంల మధ్య ఇంతకన్నా గట్టి బంధం ఏర్పడలేదు

కట్ట కొదిగిన నీరు మేక ముఖంగా పోతే కట్ట తెగిన నీరు బహుముఖాలుగా పోతుంది

కాంతి కట్ట తెగిన నీరులాంటిది

ఒక చూరు కింద ఉన్నా బొత్తిగా కలియని మనస్తత్వాలతో ఒకరినొకరు శత్రువుల్లా ట్రీట్ చేసుకొంటూన్నారిద్దరూ

కాంతి ఉదయలా ప్రవర్తించటం లేదని జయరాంకు అసంతృప్తి

జయరాం తనమీద పదే పదే అధికారాన్ని ప్రదర్శించబోవటం ప్రతి విషయానికి హద్దు లేర్పరచటం అతని మాటే చెల్లాలని పట్టుబట్టటం ఇవన్నీ కాంతికి నచ్చటంలేదు

తనకేదో పెట్టి పోషిస్తున్నట్టు అతని జులుమేమిటని కాంతి ప్రశ్న

ఒక చెట్టుకూ ఒక తీగకూ ఉండే సున్నితమైన బంధం రెండు విడి విడి చెట్ల కుండదు

ఉదయది తీగలా అల్లుకు పోయే మనస్తత్వమయితే కాంతిది నిర్లక్ష్యంగా తనకు తానే మనుగడ సాగించుకోగల చెట్టులాంటి మనస్తత్వం

ఈ తేడా జయరాంకు ఇప్పుడు తెలుస్తోంది

కానీ టూ లేట్!

ఉదయ కోసం అతను చేసిన ప్రయత్నాలు ఫలించలేదు

కొన్ని కొన్ని అందాలు చూసి ఆనందించటానికేనని అందంగా ఉందిగదా అని సముద్రంలో దూకి చావమనీ అతను గ్రహించేసరికే అతను చాలా కోల్పోయాడు కానీ అతను కాంతిని వదిలి పోవటంలేదు అప్పుడు ఉదయ నొదిలేసినట్టుగా ఇప్పుడు శాంతినొదిలి ఒంటరిగా గడపాలంటే భయంగా ఉంది

అదీకాక అప్పుడు ఉదయ నుంచి విడిపోవటానికి మహాప్రవాహంగా పనిచేసిన కాంతి అనే పుషింగ్ ఇప్పుడు కాంతి నుంచి విడిపోవడానికి లేదు

అందుకే మనశ్శాంతికి దూరమవుతున్నా ఆమెతోనే మనుగడ సాగిస్తున్నాడు

ఇప్పుడతనికి ఉదయ బాబు తరుచుగా గుర్తొస్తున్నారు ఎక్కడున్నారో ఏమయ్యారో!

ఉదయ ఆత్మహత్య చేసుకుని ఉండాలి లేదా ఎవర్నయినాపెళ్ళి చేసుకొని వుండాలి

ఈ రెండో ఊహ చేదుగా ఉందతనికి నో! ఉదయ ఎవర్నీ పెళ్ళి చేసుకోదు ఆమె తనది

అతను మగవాడు!

ఇలా ఆలోచించటమే అతనిలాంటి వాళ్ళ సహజ గుణం

కాంతి విశృంఖలత్వాన్ని బలవంతంగా భరిస్తున్నాడు జయరాం ఆమె అంటే అతనికో రకం బెదురు ఆ బెదురు భయం వల్ల ఏర్పడ్డది కాదు తన కిష్టం లేని అనేక సంఘటనలు తన జోక్యం మూలాన కళ్ళ ముందే జరిగిపోతాయని

కాంతి ప్రవర్తన మూలాన చాటుగా అనేకమంది తన గురించి కామెంట్ చేసుకోటం హేళనగా నవ్వుకోటం జయరాంకు తెలుసు

అయినా అతనేం చెయ్యలేకపోతున్నాడు తను కలగజేసుకుని ఏమైనా అంటే కాంతి ఇంకా రెచ్చిపోతుంటుంది అందుకని సాధ్యమైనంత వరకూ ఉదాసీనంగా ఉండటానికే ప్రయత్నిస్తాడతను ఈ సమయంలో అతనికి అనుకోకుండా ఉదయ కనపడటంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు జయరాం పూర్వపు సంఘటనలన్నీ ప్రచండ వేగంతో అతన్ని చుట్టుముట్టాయి

తమ పెళ్ళి ఆషాఢంలో అనుకోకుండా తను

వెళ్ళటంతో ఆమెలో కనిపించిన స్నేహస్నిగ్ధ సౌందర్యం ఆమె మెత్తని ప్రవర్తన ఆమెతో ఏకాంతం కల్పించుకోటం కోసం తను పడిన పాట్లు వైజాగ్‌లో గడిపిన సుందరమైన జీవితం ఆమె కళ్ళలో తన పట్ల కనుపించే అనురాగం ఆత్మీయత ఆరాధన నమ్మకం తమమధ్య చిరు చిరునగవులతో అవతరించిన బాబు పాలకుండ లాంటి తమ సంసారంలోకి విషబిందువులా ప్రవేశించిన కాంతి తన అసమర్థత తొందరపాటు

తనను తిరస్కరించిన భర్త అకృత్యం పట్ల ఆనాడు ఉదయ మొహంలో కనుపించిన విభ్రాంతి వెన్నుపోటు తిన్న మనిషిలా ఆమె చేసిన ఆక్రందన ఆ కళ్ళ నిండా కోపం దుఃఖం దిగులు

ఇవన్నీ జయరాం మనసును నలిపేస్తున్నాయి తరవాత కాంతితో తన జీవితం ఆ చేదు అనుభవాలు పాప దానితో ఏర్పడ్డ అనుబంధం



మలుపు

కూడా గుర్తొస్తూ ఎచ్చెక్కిస్తున్నాయతనికి

కొడుకు గుర్తొస్తున్నాడు నిలవరించుకోటం కష్టంగా ఉంది

ఉదయను ఎలా అయినా కలుసుకోవాలి మన్నించమని అడగాలి గతాన్ని మర్చిపోయి తనతో కలిసి జీవించమని అర్థించాలి బ్రతిమాలి ప్రార్థించాలి ఇలా అనుకున్నాక ఆగలేకపోయాడు జయరాం వరుసగా మూడు రోజులు ఆఫీస్‌కు రాలేదు ఉదయ లీవ్ పెట్టింది

ట్రాన్స్‌ఫర్ కోసం ప్రయత్నిస్తున్నట్లు కూడా తెలిసింది ఆమె ఇహ తన మొహం చూడదా? మళ్ళీ కనపడదా? చేజిక్కిన పెన్నిధి జారిపోతున్నట్లుందతనికి నిర్విరామంగా ప్రయత్నించి ఎలాగయితేనేం ఉదయ ఉంటున్న చోటును తెలుసుకున్నాడు

జయరాంను చూడగానే ఉదయలోని నిగ్రహం ఒక్కపెట్టున సడలిపోయింది నెలల తరబడి మంచం పట్టిన మనిషిలా తయారయిందా నాలుగు రోజులకే

ఇహ ఆపుకోలేక లతకు టెలిగ్రామిచ్చింది వెంటనే బయల్దేరి రమ్మని

అమ్మయ్య! బాబు కేమయిందోనని హడిలి పోయాను ఎందుకలా టెలిగ్రా మిచ్చావ్? నువ్వేమిటిలా అయిపోయావు?ఏం జరిగింది? ఆందోళనగా అడిగింది లత

జరిగిందంతా ఉదయ చెపుతుంటే మొహం చిట్లించుకుని విన్నది లత

హా! నా ప్రాణసఖీ! క్షమించు అంటూ కాళ్ళావేళ్ళా పడ్డాడా? ఆ కాంతితో జీవితం రొటీన్ అయిపోయిందటనా? మళ్ళీ ఈ ఉదయ కావాలా? వెటకారంగా అన్నది లత

ఇంకా క్షమాపణల దాకా రాలేదు త్వరలోనే రావచ్చు నా అడ్రస్ తెలుసుకునే ప్రయత్నంలో ఉండి ఉంటారు అన్నది ఉదయ నవ్వుతూ

లతను చూశాక కాస్త ఊపిరందినట్లయింది ఉదయకు

సరే! నువ్విట్లా జబ్బు పడ్డదానిలా తయారయావెందుకూ? నన్నెందుకు పిలిపించావు? అనుమానంగా అడిగింది లత ఆమెకు జయరాం అంటే సదభిప్రాయం లేదు అతన్ని తలుచుకుంటేనే వెగటామెకు

ఉదయ జీవితాన్ని మూడేళ్ళు అనుభవించి సర్వనాశనం చేసి పారేశాడు ఈ ఇడియట్ తాళిబొట్టు తొలిస్పర్శా అంటూ జన్మంతా ఒంటరిగా దిగులుగా ఏడుస్తూ గడిపేస్తానంటూంది ఇహ దీన్ని మార్చటం ఎవరి తరమూ కాదు వాడు దీనితో ఎంజాయ్ చేశాడు చల్‌మోహనరంగా అంటూ ఇంకో దానితో జల్సా చేశాడు ఇప్పుడు మళ్ళీ ఇద్దర్ని పెట్టుకుని గేమ్ ఆడదామని చూస్తున్నాడు ఈ ఎచ్చిమొద్దు వాడిని చూడగానే ఎచ్చిదానిలా తయారయింది వాడు మళ్ళీ దిని మీద ఏం ట్రిక్కులు ప్లే చెయ్యదల్చుకున్నాడో మంటగా అనుకుంది లత

నా మనసేమిటో నాకే అర్థం కాలేదు లతా అయోమయంగా తట్టుకోలేనట్టుగా అనిపించింది నా బాధను అర్థం చేసుకుని ఓదార్పుగల తోడు కావాలనిపించింది ఇలాంటి సమయంలో నాకు నువ్వు తప్ప ఇంకెవరు గుర్తొస్తారే! అన్నది ఉదయ

ఏం నిర్ణయించుకున్నావ్? అన్నది లత

అంటే?

అతనొచ్చి అడిగితే?

అడుగుతాడా?


అడగాలనుందా నీకు?


తెలీదు కాసేపు అలా అడిగితే బావుండుననిపిస్తోంది నా కోసం తనెంత తహతహ లాడుతూ వెతికి నిరాశపడ్డాడో చెపుతుంటే వినాలని కుతూహలంగా ఉంది

మరి కాసేపు అతని మొహమే చూడకూడదని అతను రాకుండా ఉంటేనే బావుండుననిపిస్తుంది

రాకపోతే

నా గురించి అతను ఆలోచించటమే లేదు ఆ బాధ వేదన అతనికి లేనే లేవు హాయిగా సంతోషంగా ఉన్నాడు అని ఊహించటం భరించలేనట్లనిపిస్తోంది నాకేం తెలీటల్లేదు లతా కానీ ఈ గుండెకోత ఈ ఘర్షణ మాత్రం





భరించలేకపోతున్నాను అంటూ తన ఒడిలో మొహం దాచుకుని పసిపాపలా దుఃఖిస్తున్న ఉదయను చూస్తుంటే లత కళ్ళు కూడా తడిసిపోతున్నాయి ఆర్ద్రంగా అనునయంగా ఆమె తల మీద చెయ్యి వేసి సవరిస్తోంది

చ! ఏం జీవితాలు! శతాబ్దాలు గడుస్తున్నా ఆడవాళ్ళ జీవితాల్లో ఈ నికృష్టత పోవటం లేదు అనిపిస్తోంది

జయరాం రాక చూసి లోపలికి తప్పుకుంది లత

రండి లేచి నిలబడుతూ అన్నది ఉదయ అతను లోపలికొచ్చి కూర్చున్నాడు

ఏం తీసుకుంటారు? కాఫీ టీ దూరంగా నిలబడి క్యాజువల్‌గా అడుగుతున్న ఉదయను తపనగా చూశాడు జయరాం

పెళ్ళయిన కొత్తలో ఆషాఢ మాసంలో తన రాకకు వసంత కోకిలలా స్వాగతం చెప్పిన ముగ్ధప్రణయిని ఉదయ గుర్తొచ్చిందతనికి

ఇప్పుడు ఇన్నాళ్ళ తరవాత కూడా ఎంత మెకానికల్‌గా ట్రీట్ చేస్తోంది!

ఉదయా! అన్నాడతను ఆర్తిగా

చెప్పండి శిలలా నిలబడిందామె ఏ స్పందనా లేనట్టు ఆమె కళ్ళలో కాపురముంటున్న కన్నీళ్ళు కూడా స్తంభించి పోయాయి

బ్లూ అండ్ వైట్ డ్రస్‌లో తెల్లగా ముద్దుగా ఉన్న బాబు ద్వారంలో నుంచి సుడిగాలిలా దూసుకొచ్చి వొళ్ళో పక్కన పడేసి ఉదయ మెడ చుట్టూ చేతులేసి మమ్మీ నాకు ఫస్ట్ రాంక్ వచ్చింది! అన్నాడామెను ఊపుతూ

కంగ్రాచ్యులేషన్స్ వెలిగిపోతున్న ముఖంతో అన్నది ఉదయ

థాంక్స్ అన్నాడు బాబు

బాబేం చదువుతున్నాడు? కుతూహలంగా అడిగాడు జయరాం

ఫోర్త్ క్లాస్

అప్పుడు చూశాడు బాబు ఆ గదిలో ఉన్న మూడో వ్యక్తిని

ఎవరు మమ్మీ? అన్నాడు ప్రశ్నార్థకంగా

ఆయన జయరాం గారని మా ఆఫీసరు అన్నది ఉదయ

చిరునవ్వు పరుచుకోబోతున్న జయరాం పెదవులు సమాధానంతో చటుక్కున ముడుచుకున్నాయి కొరడా దెబ్బ తిన్నవాడిలా చూస్తూ ఉదయా అన్నాడు కష్టంగా

బాబూ లోపలి కెళ్ళి స్నానం చేసి ఆంటీ టిఫిన్ పెడుతుంది తిను అన్నది ఉదయ

బాబు లోపలి కెళ్ళాక ఇహ ఆపుకోలేకపోయాడు జయరాం

ఉదయా నన్ను క్షమించవా? ఇలా అడిగే అర్హత నాకు లేదు నిజమే అయినా అడుగుతున్నాను ఎందుకంటే నేనుట్టి స్వార్థపరుణ్ణి గనక దయచేసి గతాన్ని మర్చిపో

మర్చిపోయి? అన్నది ఉదయ

నాతో వచ్చెయ్యండి

ఎక్కడికి?

మనింటికి?

తడబడుతున్నాడతను ఆమె సూటి ప్రశ్నలకి

ఎక్కడుంది మనిల్లు?

నేను తీసుకుంటాను

కాంతి? ఒక ఒరలో రెండు కత్తులిమడవు

ఈసారి ఆమెనొదిలేస్తారా?

ఉదయా

ప్రశ్నకు ఎలుపు సమాధానం లేదు

కాంతికి నేను లేకపోయినా పర్లేదు

అలా అన్నదా ఆమె?

ఆమె ప్రవర్తన అలాగే ఉంటుంది

ఆ ప్రవర్తన మీకు నచ్చటం లేదా?

ఔను

అందుకని ఆమెను ఒదిలేస్తారా?

అప్పుడర్థమైంది జయరాంకు ఉదయ తననెక్కడికి లాక్కెడుతోందో మౌనంగా ఊరుకున్నాడు

మీకు ఎల్లలా? అన్నదామె

ఒకపాప తడబాటుగా అన్నాడతను

ఆమె నిర్లిప్తంగా నవ్వుకుంది అతను ఒక బాబు పాప అనలేదు

ఆ నవ్వు చూశాక తను చేసిన పొరపాటు అర్థమయిందతనికి ఉదయను చూస్తుంటే పూర్వమంత చనువుగా కనిపించటంలేదు ఆమె ప్రవర్తన శాసిస్తున్నట్టుగా అంత దూరాన నిలబెడుతోంది

నెర్వస్‌గా ఉంది జయరాంకు ఆమె వ్యక్తిత్వం ముందు తను మరుగుజ్జులా ఎలా తెలా పోతున్నట్టుంది ఆమెకెలా నచ్చచెప్పాలో తెలీటంలేదు ఆమెను ఒదులుకోవాలని లేదు

తనకు ఉదయ కావాలి తిరిగి ఆమెతో అలనాటి ప్రశాంతమైన జీవితం కావాలి కాంతితో గడిపిన కృత్రిమ జీవితం వెగటుగా అనిపిస్తోంది ఉదయ అనురాగం కావాలి

ఈ భ్రమ జయరాంను వదలటంలేదు

కాంతి నొదిలేస్తానంటే ఉదయ ఒప్పుకోదు కాంతితో కలసుండటానికసలే ఒప్పుకోదు

ఎలా?

అదికాదు ఉదయా నేను చెప్పేది పూర్తిగా విను కాంతికి నాకూ పడటంలేదు ఆమెకు నేనంటే ఇష్టంలేదు పాపకోసం బలవంతాన కలిసుంటున్నాం అంతే ఇది కూడా నావేపు నుంచే ఎక్కువ అన్నాడు జయరాం

ఆ రోజు బాబు కోసం బలవంతాన కూడా మనం కలిసుండలేక పోయాం! కాంతి నయం కదా నాకన్నా? ఇన్నేళ్ళ తరువాత ఆమెలో కూడా మీకు లోపాలు కనుపిస్తున్నాయి

ఆ రోజు ఆమెకోసం చేసిన ప్రయత్నాల్లో నేను మీకు అడ్డుగా అసహనంగా కనిపించాను

ఈ రోజు నా కోసం చేస్తున్న ప్రయత్నాల్లో మీకు ఆమె అడ్డుగా ఒదిలించుకోవాలన్నట్టుగా అనిపిస్తోంది!

మీ మనసుకు నిలకడ ఎక్కడుందండీ?



ఆనాడు వేదమంత్రాల మధ్య అగ్నిసాక్షిగా నా మెడలో ముడివేసిన మాంగల్యబంధం శారీరకంగా మానసికంగా మన మధ్య ఏర్పడ్డ అనుబంధం అనురాగం కన్నప్రేమ ఇవేవీ మిమ్మల్ని ఆపలేకపోయాయి

ఒక ఆడదాని కోసం చేసే ప్రయత్నాల్లో ఇవన్నీ మీకు తృణప్రాయంగా అనిపించాయి

కనీసపు మానవత్వంతో నయినా ఒక్క క్షణం మా గురించి ఆలోచించలేక పోయారు

ఇప్పుడా జీవితాన్ని పాత జీవితంతో పోల్చుకుని అదే బెటర్‌గా కనిపించటంతో నన్ను ఆహ్వానిస్తున్నారు

మలుపు

రేపు వీటన్నిటిని అధిగమించగల ఇంకో ఉధృతం ఎదురయితే మళ్ళీ చరిత్ర పునరావృతమవదా?

మీరు గెంటేస్తే ఒంటరిగా పసిబిడ్డతో దిక్కుతెలియక కార్చిచ్చు నడుమ కూనలతో నిలబడ్డ లేడిలా విలవిలలాడుతుంటే ఒక దేవత

స్నేహబంధంతో నన్ను ఆదుకొంది ఆమె చలవతో నేనీ ప్రపంచంలో ధైర్యంగా నిలబడగలిగాను

ఆమె కూడా లేకుంటే నా గతి ఏమయ్యేది? బంధువులంతా అతనికేం మగవాడు అంటూ మిమ్మల్నే సపోర్ట్ చేసి నువ్వే సర్దుకు పోవాలి అని

సారీ మీ మీద నాకు నమ్మకంలేదు ఇంకెప్పుడూ నాతో ఇలా చనువుగా ప్రవర్తించాలని చూడకండి మీ ఉదయ మీరు తనంటే ఇష్టంలేదు అని చెప్పిన మరుక్షణమే చచ్చిపోయింది నేను మీకేం కాను బాబు నా కొడుకు ఖచ్చితంగా అన్నది ఉదయ

నీ నిర్ణయం

ఎప్పటికీ మారదు

ఆమె వంక మూడునిలా చూసి నిస్తేజంగా బయటకు నడిచాడు జయరాం

అతను వెళ్ళిపోగానే ఆమెలో బింకం కూడా సడలిపోయింది

నాకు గడ్డి పెడతారే తప్ప ధైర్యం చెప్పి వెన్ను తట్టి నిలబెడతారా?

ఇదంతా మీకు తెలియదా?

ఆమె ప్రశ్నలు సహస్రాశ్రు మహా వాహినులుగా మారి అతన్ని ఊపేస్తున్నాయి ఆ వరదలో ఎక్కడికో శరవేగంతో కొట్టుకు పోతున్నట్లుందతనికి

ఉదయా అంటూ ఏదో చెప్పబోయాడు జయరాం కానీ ఆమె చెప్పనివ్వలేదు

లతా! నేను తప్పు చేశానా? అన్నది ఉదయ బేలగా అంతవరకూ మనిబవించి వున్న ఆమె కన్నీళ్ళు లత స్పర్శతో వేడి సోకినట్లయి వరదలై కురుస్తున్నాయి

అనునయంగా ఉదయను దగరకు తీసుకుంటూ

నువ్వు తప్పుచెయ్యలేదు మంచి నిర్ణయమే తీసుకున్నావు జయరాంలాంటి వాళ్ళకి మాత్రం శిక్ష పడి తీరాలి

కానీ నువ్విలా బేలగా దిగులుపడటం మానివేయాలింక నీ బలహీనతను రూపుమాపెయ్యి ఈ ప్రపంచమంతా జయరాంతో నే నిండిపోలేదు ఇంకా ఎన్నో సుందరమైన అనుభూతులున్నాయి

మట్టిలో ఆడుకుంటున్న పసిపాపలను చూడు వాళ్ళ బుగ్గల కంటుకున్న మట్టిని చూడు

తెల్లగా స్నిగ్ధంగా విరిసిన తెల్లని మల్లెలను చూడు వాటిని సిగపూలుగా ధరించిన దేవీమూర్తి చిరునవ్వులోని చల్లదనాన్ని చూడు

ఉషోదయంలో విచ్చుకొనే పూబాలల సౌకుమార్యాన్ని చూడు నీ ముందు ఇంకా ఎంత ప్రపంచముందో చూడు

నీ బాబును చూడు వాడి భవిష్యత్తును చూడు

లత స్వరం ఆమె మాటలు ఉదయకు ధైర్యాన్ని స్ఫూర్తిని ఇస్తూ ఆమెలోని అధైర్యాన్ని రూపుమాపుతున్నాయి

పులుగడిగిన ముత్యంలా ఉన్నదిప్పుడు ఉదయ

మమ్మీ హోం వర్క్ చేయించవూ?! అంటూ వచ్చిన బాబును ఆప్యాయంగా దగ్గరకు తీసుకుందామె ప్రశాంతమైన మనసుతో

(అయిపోయింది)

"లయబ్రహ్మ"
నారాయణ తీర్థ యతీంద్రుడు

ఆట పాట మాటలలో మేటి అయిన ప్రాచీనాంధ్ర కళామూర్తులను నేటికి పొరుగు రాష్ట్రాలలో ఆరాధిస్తూ స్మరించుకొంటుంటే మనరాష్ట్రంలో మాత్రం కనీసం వారి స్మరణ వినిపించదు ప్రఖ్యాత వాగ్గేయకారుడు త్యాగయ్య ఘనంగా కీర్తించిన అటువంటి చిరస్మరణీయుడు శ్రీ నారాయణతీర్థ యతీంద్రుడు మనలో ఎందరికో ఆయన ఎవ్వరో తెలియదు

గుంటూరు – విజయవాడల మధ్యన గల కాజ గ్రామంలో 17వ శతాబ్దంలో జన్మించిన శ్రీ నారాయణతీర్థ లయబ్రహ్మ గా ప్రఖ్యాతి నొందారు నేడు దేశ విదేశాలలో ప్రశస్తి పొందుతున్న కూచిపూడి నృత్య రీతికి సృష్టికర్త అయిన శ్రీ సిద్ధేంద్రయోగికి ఆయన గురువు


కాజా పరిసర గ్రామాలలో నేటికి ఆయన వంశస్థులు ఉన్నారు తల్లావఝుల వంశంలో జన్మించిన శ్రీ నారాయణతీర్థ బాల్యంలోనే వివిధ శాస్త్రాలను అధ్యయనం చేశారు చిన్ననాటి నుండి ఆయన సంగీతం పట్ల మక్కువ ఎక్కువ

వివాహానంతరం సన్యాసం స్వీకరించి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకూ గల ప్రాచీన భారతంలోని పుణ్యక్షేత్రాలన్నింటినీ సందర్శించారు వేదాంత సత్యాలతో నృత్యానికి అనువుగా సంస్కృతంలో శ్రీకృష్ణలీలా తరంగిణి తో పాటు పలు గ్రంధాలను రచించారు అనేకమంది ఉద్దండ పండితులు ఆయన వద్ద శిష్యరికం చేశారు

కూచిపూడి నృత్య రీతిలో భామాకలాపం రచించిన శ్రీ సిద్ధేంద్రయోగి శ్రీ నారాయణతీర్థకు శిష్యుడని ప్రతీతి కూచిపూడి సాంప్రదాయాన్ని అనుసరించే వారు తమ ప్రదర్శనలకు కృష్ణలీలా తరంగిణి లోని కొన్ని తరంగాలను తప్పనిసరిగా జత చేయడమే ఇందుకు నిదర్శనగా విద్వాంసులు భావిస్తున్నారు

ప్రముఖ వాగ్గేయకారుడు త్యాగరాజు గురువైన శొంఠి వెంకటరమణయ్య తండ్రి శొంఠి వెంకటసుబ్బయ్య కూడా నారాయణతీర్థ యతీంద్రుని శిష్యుడే ఆయన ప్రాచీనాంధ్ర ప్రాంతాలలో గూడా పర్యటించిన అనంతరం 1745 లో తమిళనాడులోని తంజావూరు జిల్లా వరహూరు సమీపంలో సిద్ధి పొందారు

అక్కడ ఆయన సమాధి వద్ద నేటికి ఏటా ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా శ్రీ నారాయణతీర్థ యతీంద్రుడు రచించిన తరంగాలను ప్రఖ్యాత సంగీత



విద్వాంసులు గానం చేస్తారు తొమ్మిది ఎకరాల స్థలంలో ఆ ప్రాంతాన్ని ఒక పుణ్యక్షేత్రంగా రూపొందించారు ఆరాధనోత్సవాలలో వేలాది మంది సంగీతాభిమానులు పాలోని క్షీరాభిషేకాలు గూడా చేస్తారు ఆయన సమాధి ప్రాంతంలో వివాహశుభ కార్యాలను సహితం నిర్వహిస్తుంటారు

సంగీతంతో పాటు నాట్యంలో గూడా అసమాన ప్రతిభాశాలి కావడంతో ఆయన తరంగాలు అజరామరంగా ఉండేందుకు ఆయన వంశస్థులందరూ శ్రీకృష్ణలీలా తరంగిణి లోని కనీసం మూడు తరంగాలను నేర్చుకోవాలనే నియమం పాటిస్తుండేవారు

గుండ్లకమ్మతీరంలోని 72 గ్రామాలలోని దేవాలయాలలో ఇటీవల కాలం వరకూ ఆయన తరంగాలను అపూర్వంగా గానం చేసేవరు క్లిష్టమైన చైతన్యవంతమైన ప్రత్యేక శబ్దాలతో కూడిన ఈ తరంగాలను మృదంగ నాదానికి అనువుగా దేవాలయాలలో నృత్యం చేయడానికి పురుష కళాకారులు కఠోరసాధన చేయవలసి వచ్చేది

అటువంటి మహోన్నత చరిత్ర కల్గిన శ్రీ నారాయణతీర్థుల వారికి ఆయన జన్మస్థలంలో కనీసం స్మారక చిహ్నం గూడా లేదు ఇటీవల ఆయన పేరిట గుంటూరులో ఉత్సవాలు నిర్వహించినప్పుడు ఆయన చిత్రపటాన్ని ఇతర ప్రాంతాల నుండి సేకరించవలసిన దుస్థితి ఏర్పడింది

ఆంధ్రులు గర్వించదగ్గ ప్రాచీన నృత్య సంగీత వైభవాన్ని ఈ తరం కళ్ళ ముందు ఉంచడం కోసం కృష్ణలీలా తరంగిణి యక్షగానాన్ని అన్ని హంగులతో రంగస్థలంపై ప్రదర్శించడానికి రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ తగు కృషి చేయాలి ఆయన జన్మస్థలమైన కాజా గ్రామంలో తరంగాలు నేర్పే సంగీత పాఠశాలను ఏర్పాటు చేయడం ఆయనకు తగు నివాళి కాగలదు కాజా ప్రక్కనే గల నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆయన పేరిట ఒక సంగీత నాట్యాధ్యాయన పీఠం నెలకొల్పడం సముచితంగా ఉండగలదు

–చలసాని నరేంద్ర

సీరియల్

అంతరాలు-అంతర్యాలు

బోసుబాబు

(గత సంచిక తరువాయి)

సరోజ గదిలో పడుకుని ఎందుకో తనలో తాను మురిసిపోతోంది శోభతో కలసి వెళ్ళినప్పుడు ఆమెకు శ్యామం గురించి ఓ నిశ్చితమైన అభిప్రాయం కలుగలేదు విజ్ఞానం విజ్ఞతగల వ్యక్తిగానే భావించింది కాని ఈసారి అలాకాదు శ్యామాన్ని మరేదో దృష్టితో చూసింది ఇప్పుడు అభిప్రాయాలకు బదులు అనుభూతులు ప్రారంభమైనాయి వక్షస్థలంమీద చేయివేసుకుంటె గుండెవేగం పెరిగినట్లనిపించింది ఆమెకు తెలియకుండానే దొంతరలుగా నవ్వులు దూకుతున్నాయి పెదవుల కంపనంలో మెల్లగా ఓమాట వెలికివచ్చింది శ్యామం ఎంత అందగాడో అని

మనసు చెప్పింది-

సరోజా ఏమేమో మాట్లాడాలనుకుని వెళ్లావు వెర్రి దానిలా అలా దిగాలుగా పడిపోయావేమిటి ఎంత కొత్తయితే మాత్రం మరి పరాయివాడా చ ఏమిటి ఆలోచనలు పరాయివాడు కాదా మరి

అవుననుకుంటె అవును కాదనుకుంటె కాదు అంతా నీలోనే వుంది అయినా ఒకమాట నీవు నీ పరిస్థితిని మరచిపోతం లేదుకదా !? లేదులే నా పరిస్థితి నాకు తెలుసు మరి నీ అభిప్రాయాలేమిటో అతగాడికి ఎలా తెలుపుతావు పోని లేఖ వ్రాస్తే అలా వ్రాయవచ్చునా తప్పేముంది అయితే ఇంకేం వ్రాయి దాన్ని పంపటం ఎలాగూ అవును అది సమస్యే మనసుంటె మార్గం వుండకపోదు నవల తెచ్చావుకదా దానిలోనెపెట్టి వెళ్లినప్పుడు ఇవ్వు

మనసులో తర్జన భర్జన అంతటతో ఆగింది దివాల్చి లేచి కాగితం కలం తీసుకుని గది తలుపులు వారగిలవేసి వ్రాయటం ప్రారంభించింది

జరిగిన కథ-9 సుబ్బారావు సుబ్బమ్మ గారి కుమార్తెలు శాంత సరోజ వీరు కాక వారికి ఎదిగిన ఇద్దరు మగ సంతానం ఉన్నారు కానీ వారు తల్లితండ్రులకు ఎవిధమైనట్టి డబ్బు సహాయం చేయరు పెద్ద కూతురు శాంతను పురిటికి విజయవాడ తీసుకు వస్తారు సుబ్బారావుగారు ఆయనకి ప్రయాణంలో శ్యామసుందరరావు పరిచయం అవుతాడు శ్యామం సుబ్బారావు ఇంటికి ఒకసారి వచ్చి వెడతాడు తన స్నేహితురాలు శోభతో కూడా సరోజ శ్యామసుందరరావు ఇంటికి వెళ్తుంది శాంత మగబిడ్డను ప్రసవించి చనిపోతుంది శాంత భర్త ముత్యాలరావు తన ముగ్గురి ఎల్లల్ని సరోజని తన ఊరికి తీసుకు వెళతాడు సరోజ అక్క చనిపోయిన సంగతి శ్యామంకు చెపుతుంది శోభ శోచ శ్యామ్‌ను ప్రేమిస్తుంది శ్యామ్ కూడా తనకి శోచంటే ఇష్టమని ఆమెతో చెపుతాడు ముత్యాలరావు తమ్ముడు వేణు సరోజని బలవంతం చేయబోయాడు కాని ఎల్లలు రఘు రాణి రావడంతో ఆమెకు గండం గడిచింది సరోజ తల్లిదండ్రుల దగ్గరకి వచ్చేస్తుంది ఆమె పెళ్ళి సుబ్బారావు సుబ్బమ్మ గార్లకు పెద్ద సమస్య అయ్యింది

శ్రీ శ్యామ సుందరరావుగారికి సరోజ నమస్కరించి వ్రాయునది

మీతో చాలా విషయాలు మాట్లాడుదామని వచ్చాను కాని ఎందుకనో మాట్లాడలేకపోయాను నేను పెద్దగా చదువుకున్నదాన్ని కాదు అనుభవం కూడాలేదు జీవితం గురించి ఏమి తెలియదు

మా కుటుంబ పరిస్థితిని బట్టి నాకు అప్పుడప్పుడు అనిపిస్తూ వుంటుంది పెళ్లి చేసుకోకపోతే ఏమి అని కాని ప్రకృతి ధర్మానికి విరుద్ధంగా నడవటం అసాధ్యమని నా మనసు వెంటనే చరచినట్లు చెబుతుంది మా పరిస్థితి మీకు కొంతయినా తెలిసే వుంటుంది మా అమ్మ నాన్న నాకు కట్నాలు కానుకలు ఇచ్చి వివాహం చేయలేరు అసలు నాకు పెళ్లి జరిగే యోగం వున్నదా అనే అనుమానం కలుగుతోంది పేద కుటుంబాల్లో ఎంతమంది ఆడపిల్లలు పెళ్లిళ్లు కాకుండా వుండి నావలే కుమిలిపోతున్నారో ఇవన్నీ తలుచుకుంటె గుండె నీరై పెళ్లిమాట మరచిపోవాలనిపిస్తుంది కాని ఎలా సాధ్యమో నాకు బోధపడటంలేదు అన్నీ తెలిసిన మేధావులైన మీరు ఏదైనా సలహా ఇస్తారేమోనని ఆశిస్తున్నాను తగిన సలహా చెప్పవలసిందిగా అర్థిస్తున్నాను

ఇట్లు

సరోజ

వ్రాసిన ఈ లేఖను చదివి ఓ నిట్టూర్పు విడిచి కాగితం మడిచి పుస్తకంలో పెట్టింది అంతటితో ఆలోచనలు ఆగిపోయాయి

ఇంతలో గుమ్మంవద్ద చప్పుడు తలుపులు త్రోసుకుని తల్లి లోపలికి వచ్చింది

ఏమిటే అలా దిగాలుపడి వున్నావు

అబ్బె లేదమ్మా బాగానే వున్నానుగా

లేచి స్నానంచేసి భోంచెయ్ వేళ మించిపోవటంలా

వస్తున్నాపద అంటూ సరోజలేచి తాను వ్రాసిన ఉత్తరంగల పుస్తకాన్ని తలగడక్రింద పెట్టి దాచింది సరోజకు మరో కొత్త ఆలోచన వచ్చింది వ్రాసిన ఉత్తరాన్ని పోస్టుచేస్తే తిరిగి సమాధానం వస్తుందా రాదా అని ఎదుటబడి మాట్లాడేకంటె ఈ పద్ధతే మంచిదనుకుంది స్నానపానాలు ముగించి ఆ ఉత్తరంవున్న పుస్తకం తీసుకుని ఇప్పుడేవస్తానమ్మా అని చెప్పి చరచర బయటకు వెళ్లిపోయింది

* * * * * *

శ్యామానికి వ్రాసిన ఉత్తరాన్ని పోస్టుచేసి శోభారాణి ఇంటికి వెళ్లింది సరోజ పోర్టికోలో ఊబుసుపోక పచార్లు చేస్తున్న శోభ గేటు త్రోసుకువచ్చిన సరోజను చూసింది లాన్సులో అప్పటికే నాలుగు ప్రేముచైర్లు టిపాయ్ అమర్చబడి వున్నాయి సరోజను ఆహ్వానిస్తూ లాన్సులోవున్న చైర్సువైపు నడిచింది శోభ ఇద్దరూ కూర్చున్నారు

శోబా నేను మా బావగారి వూరినుంచివచ్చి వారం రోజులైంది ఇంట్లో పనులతో తీరికలేక రావడం పడలేదు ఎలావుందేవిటి ఆరోగ్యం అలాచిక్కినట్టు కనబడుతున్నావేం


అరె నేను చిక్కినట్టు కనిపిస్తున్నానా లేదే సరేగాని నీవు చదువుకు స్వస్తి చెప్పినట్లేగా మరి ఏంచేయాలనుకుంటున్నావు ?

ఏముంది చేసేందుకు ఇంటిపని వంటపని తప్ప

మరి పెళ్లి ప్రయత్నాలేవీ చేయడంలేదా ?

ఏమోమరి అయినా ఇప్పుడు నా పెళ్లికేం తొందర ముందు నీ పెళ్లి చూడకుండానేనా అంది నవ్వుతూ సరోజ

పెళ్లిమాట ఎత్తగానే శోభ కళ్లముందు శ్యామసుందరునిరూపం ప్రత్యక్షమైంది తనలో తాను మురిసిపోయింది



నా పెళ్లి అందరూ అనుకున్నట్టు కాకుండా విచిత్రంగానే జరగవచ్చు అయినా భవిష్యత్తు గురించి మనమేం చెప్పగలం సరోజా

నీవలా అంటున్నావుకదా మరైతే నాకసలు పెళ్లిజరిగేయోగం వున్నదా అనే సందేహం కలుగుతోంది కించిత్తు దిగులుగా అంది సరోజ

ఆ తొందరపడకు ఎదిఆగదు వరుడేనిన్ను వెతుక్కుంటూ రావచ్చు అంది పకపక నవ్వుతూ శోభ

వరుడే వెతుక్కుంటూ వస్తాడనేసరికి సరోజ మనోనేత్రం ముందు శ్యామం చిత్రం దివ్యకాంతులతో కనిపించింది సరోజ సిగ్గుతో కుచించుకుపోయింది

అన్నట్టు మళ్లీ నీ వెప్పుడైనా శ్యామంగారిని కలిశావా సరోజ నోటివెంట అప్రయత్నంగా వచ్చిన ప్రశ్న

శోభ క్షణకాలం బొమ ముడివేసి సరోజను తీక్షణంగా చూసింది వెంటనే అందిలా నవ్వుతూ

ఆపునప్పుడు మనిద్దరం కలిసి ఓసారి వెళ్లాంకదూ ఆ తరవాత వొకసారి ఆయన ఆఫీసుకు వెళ్లాను

ఆయన మేధావి మాత్రమేకాదు చాలా మంచివారుకూడా కదూ

అఫ్‌కోర్స్ మంచివాడే లోకంలో ఎందరో మంచివాళ్లుంటారు అలాగే శ్యాంకూడా అయినా ఆయన ప్రత్యేకమైనవ్యక్తి ఎ కొందిమందో ఆయిన్ని అర్థం చేసుకోగలరు అందరితోను సరదాగా మాట్లాడే గుణంవుంది అంతమాత్రాన ప్రతివారికి అందుబాటులో వుంటారని అర్థంకాదు అలా అనుకుంటే కేవలం భ్రమే

శోభ మాటలకు సరోజ మనసు నొచ్చుకుంది

నాకు తెలిసినంతవరకు మంచి మనసును అభిమానించి ఆదరిస్తారని అంటూ ఇంకా ఏమో చెప్పబోతున్న సరోజమాటలకు అడ్డువచ్చి

అదికూడా కేవలం భ్రమేనంటాను శ్యామం ఎంతో ఎత్తులో వున్నాడు ఆ స్థాయికి ఎదగటం కొందరికేసాధ్యం అందుకు అందం చదువు సంస్కారం అన్నిటికిమించి త్యాగం స్వర్గసుఖాన్ని అనుభవింపజేయగల సంపదకూడా వుండాలి ఇవన్నీ సామాన్యులకు సాధ్యమా ఊహించు సరోజా

అంతరాలు – అంతర్యాలు

ఆయన సిరి సంపదలు చూచి మోహించి వశుడైపోయే వ్యక్తి కాదనుకుంటాను సరోజ ఇలా అని సూటిగా శోభ కళ్ళల్లోకి చూచింది

శోభ గుండెల్లో ఏదో ముల్లు గుచ్చుకున్నట్లు ఫీలయింది ముఖం జేవురించింది

నీకు శ్యామం గురించి బాగా తెలిసినట్లే మాట్లాడుతున్నావే

బాగా ఏమీ తెలియదు మొన్ననే ఆయన ఆఫీసుకు వెళ్ళాను ఎన్నో విషయాలు చెప్పారు ఓ మంచినవల ఇచ్చి చదివి తీసుకురా అన్నారు సరోజ యధాలాపంగా చెప్పింది

ఇంకా ఇంకా ఏమన్నారేమిటి?

ఏమీ అనలేదు చిరునవ్వు చూపుతూ అంది సరోజ శోభ వదనం సీరియస్‌గా మారింది

సరోజా! నేను నీకు మంచి స్నేహితురాలిగా సలహా చెప్పవచ్చుననుకుంటాను

'అవునూ తప్పకుండాను

ఆశలనేవి వుండటం సహజం మనసులో ఆశలు పెంచుకున్నంత మాత్రాన అవి నెరవేరాలని లేదు ఎవరిస్థాయిని బట్టి ఎవరి తాహతును బట్టి వారు ఆలోచించుకొనడం సరి అయిన మార్గం

సరోజ మనసు మళ్ళీ బాధపడింది

శోభా! నాకే ఈ సలహా ఇవ్వడం ఎందుకో అర్థం కాలేదు

ఇప్పుడర్థమయ్యే స్థితిలో వున్నావని అనుకోడంలేదు ముందు ముందు నీకే అర్థమవుతుంది

అవును శోభా శ్యామంగారి ప్రస్తావన వచ్చినప్పుడే నాకీ సలహా ఇవ్వడంలో నీ ఉద్దేశ మేమిటో తెలుసుకోవచ్చా

అందుకే అన్ని అర్థాలు తర్వాత నీకే బోధ పడతాయన్నానుగా

మంచిది నీ సలహా పాటిస్తాలే కాని శ్యామంగారి గురించి నీకూ బాగా తెలుసా?

నీ అంత బాగా తెలీదులే నేనూ ఒకటి రెండుసార్లు కలిసాను అంతే అన్నట్లు మరచాను నాకు అర్జంటు పని వుంది వెళ్ళాలి మరిక లేద్దామా అంటూ లేచింది శోభ సరోజ కూడా లేచింది స్నేహితురాలిని సాగనంపి శోభ తిన్నగా తన గదిలోకి వెళ్ళి ఫోను రిసీవరు అందుకుంది శ్యామం ఆఫీసు నంబరుకు డయల్ చేసింది అవతల రింగ్ అవగానే

హలో హలో , అంది

హలో ఎవరండీ మీరు నేను శ్యామాన్ని మాట్లాడుతున్నాను

నెనెవర్రో చెప్పుకోలేరా మరి

హా(మీరా శోభారాణిగారు కదూ

అక్కడ రాజావారు ఏం చేస్తున్నార్రో అని ఫోను చేశా అంతే

నేనా చేసేదేముంది ఆఫీసుపనే అన్నట్లు ఏమిటి గొంతులో కొద్దిగా మార్పు వచ్చినట్లుందే

మార్పులు ఎంతసేపటిలో రావాలి మనసు స్థిరంగా లేకపోతే

ఏమిటి రాణిగారు ఈవేళ వింతగా మాట్లాడుతోంది కొంపదీసి అలక పాన్పుమీద వున్నావా

నిజమేనని చెబితే వస్తారా?

రాణిగారి ఆజ్ఞను శిరసావహించక తప్పుతుందా

శ్యామం మాటలకు శోభ కళ్ళలోని అసూయ మాయమై పెదవులమీద చిరునవ్వు మెరిసింది అప్పటికప్పుడే సరోజమాటలు మదిలో మెదిలాయి ఈసారి వెటకారంగా అంది

'అయితే రాజావారు వచ్చేటప్పుడు నాకు కూడా ఓ మంచి నవల తీసుకొస్తారుకదూ

అవతల శ్యామం ఒక్కసారిగా షాక్‌తిన్నాడు శోభ నోటివెంట 'నవల అన్నమాట వినడం ఇదే మొదటిసారి కొద్దిక్షణాలు సమాధానం రాకపోయేసరికి శోభ మళ్ళీ అంది ఈ సారి నవ్వుతూనే మాటలు కలుపుతూ సరోజకిచ్చిన నవలకంటే మంచినవల తెస్తారుకదూ

శోభ మాటలను మోసుకొచ్చిన నవ్వు శ్యామం చెంపను చెళ్ళుమనిపించింది బిత్తరపోయాడు వెంటనే సరోజకు నవల ఇచ్చిన విషయం జ్ఞాపకం వచ్చింది

శోభా! మంచి నవలయేదైనా తీసుకురమ్మంటావా సరే అలాగే తెస్తాను సరోజకిచ్చిన నవలకంటే మంచినవలే తెస్తానులే అన్నాడు నవ్వుతూ

శోభకు ఎదురుషాక్ తగిలింది ఒక్కసారిగా తత్తరపడింది

నవల తెచ్చేవారికి గుండెలు కూడాతప్పవు ఈ మాటలని శోభ నాలుక బయటపెట్టింది


తప్పవు అంటే మరి తప్పుతుందా

ఫోనులోనే ఒకరి నవ్వులు మరొకరికి వినిపించాయి నవ్వులు ఆగకముందే రిసీవర్లు క్రెడిల్ అయ్యాయి

శ్యామం స్వగతం–

ఆడవాళ్ళు సహజంగా మంచివాళ్ళే కాని ఆడవారి మధ్య స్నేహంకంటే అసూయే ఎక్కువగా కనబడుతుంటుంది మనదేశంలో పురుషులకంటే స్త్రీల సంఖ్యే అధికం కాని వారిలో ఐక్యత లేకపోబట్టే ఎన్నో సమస్యలను







అంతరాలు – అంతర్యాలు

ఎదురౌతుంటున్నారు ఓ అమ్మాయికి ఓ నవల ఇచ్చినంతమాత్రాన ఇప్పుడు ఎంత తుపాను రేగిందో టీ కప్పులో తుపానువంటి సమస్యల్ని ఈ ఆడవాళ్ళు నిజంగానే తుపానుగా మార్చేస్తారు బాబోయ్ జాగ్రత్తగా వుండాలిసిందే

*   *   *   *   *   *

శోభ మేడమీది వరండాలో నిలబడి రోడ్డుమీదకు దృష్టి సారించింది గేటు ముందు స్కూటర్ ఆగింది శ్యామం కనిపించాడు స్కూటర్ దిగి గేటు త్రోసుకుని ప్రవేశించి రవిగా నడుస్తున్నాడు శోభ చరచర మేడదిగివచ్చి హాలులో ప్రవేశించిన శ్యామానికి స్వాగతం పలికింది గదిలోకి త్రోవతీసింది శ్యామం సోఫాలో కూర్చున్నాడు శోభకూడా కూర్చుంది శ్యామం చేతిలో ఏ నవలా లేకపోవటం చూచి శోభ అడిగింది–

వట్టి చేతులతో వచ్చావా

లేదు గట్టి మనసుతోనే వచ్చాను అని శోభకళ్ళల్లోకి సూటిగా చూశాడు

అబ్బాయిగారి మనసు అంత గట్టిదన్నమాట అంటూ మూతి విరిచింది ఆ మూతి విరుపు చూడగనే శ్యామానికి నవ్వాగలేదు కాని శోభ మాత్రం నవ్వలేదు

అవునుమరి నవ్వకేం చేస్తారు ఇష్టమైన వాళ్ళకి నవలేకాదు ఇంకేమైనాసరే ఇవ్వగల సమర్థులాయె

శ్యామం మళ్ళీ నవ్వాడు ఆ నవ్వు చివరలో అన్నాడిలా–

సరోజకు నవల ఇచ్చినందుకేనా ఈ రుసరుసలు నేను చెప్పేనంతవరకు నా నవల చదివావు ఇకనుంచి నా నవల వ్రాసేది నీ కోసమే కదా

ఈ మాటలకు శోభ మనసు వెన్నలా కరగిపోయింది అలక ఎటైపోయిందో తెలియదు

శ్యామ్ స్త్రీ మనసు ఎంతో సున్నితమైంది నేనూ సాదారణ స్త్రీనే అయినా నస్థాయికి ఇంకా ఎదగలేదని నాకు తెలుసు నన్ను మన్నించవూ అంటూ లేచివచ్చి శ్యామం ప్రక్కనే కూర్చుని రెండు చేతులు తన చేతుల్లోకి తీసుకుంది శ్యామం చిరునవ్వు చూపాడు ఆ వెంటనే గంభీరంగా మారిపోయాడు

శోభా నా మనసువిప్పి చెప్పాలనే ఇప్పుడిక్కడకు వచ్చాను కోర్కెలనేవి అందరికీ వుంటాయి ఇది సహజం అలాగే నాలోనూ వున్నాయి బలహీనతలు కూడా సహజంగానే వుంటాయి వాటికి నేను అతీతుడనని చెప్పలేను

జాలిగా ఎవరైనా చూస్తేను లేక ఎవరైనా అర్థిస్తేను నా మనసు ప్రతిస్పందిస్తుంది ఆ క్షణంలో నన్ను నేను మరచిపోతాను ఎదటివారి ఆశలకు తగినట్లుగానే నా మనసు కూడా మారిపోతుంది కారణం ? ఎదటివారి మనసు నొప్పించరాదన్నదే ఈనా స్వభావాన్ని ఎవరు ఏమనుకున్నా నేనుమాత్రం ఒక బలహీనతగానే భావిస్తున్నాను కొందరు దీనికి దురుద్దేశాన్ని ఆపాదించవచ్చు కాని నా దృష్టిలో సదుద్దేశమే అయినప్పటికీ దీన్ని బలహీనతగానే ఎంచుతాను

శ్యామం ఇన్ని మాటలు చెప్పినా శోభకు ఏమీ బోధపడలేదు ఆలోచనలో పడింది ఏమి చెప్పాలో తెలీక అయితే ఇప్పుడేమైందని అని ప్రశ్నార్థకంగానే చూసింది

శ్యామం ఏదో చెప్పబోయాడు ఇంతలో అమ్మా శోభా ! అన్న పిలుపు వినబడితే ఇద్దరూ గుమ్మంవైపు చూశారు

గుమ్మంలో శోభ తండ్రి మాధవరావు నాయుడుగారు నిలబడివున్నారు కూతురు మరో యువకుడు లేచి నిలబడటం చూశారు ఆ యువకుడు అపరిచితుడు ఆపాదమస్తకం పరిశీలించి కూతురువైపు చూశారు ప్రశ్నార్థకంగా

వీరు శ్యామంగారని ఓ పత్రిక సంపాదకులు వీరి పత్రిక పేరు చైతన్య ఇంకా తర్వాత ఏం చెప్పాలో తోచలేదు

అలాగా

అవునండి నమస్కారం అన్నాడు శ్యామం

కూర్చోండి నిలబడేవున్నారే అంటూ శోభ తండ్రి గదిలోకివచ్చి సోఫాలో కూర్చున్నారు ఆయన చూపులు గమనిస్తే దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లున్నాయి

బయట స్కూటరున్నది మీదేనేమిటి?

అవునండి

మీ పత్రికాపీసంటే అదేనా ఆ మూల డాబాయిల్లు,

అదేనండి మీరుకూడా వీలున్నప్పుడు ఓసారిరండి మీ అమ్మాయికూడా ఒకటి రెండుసార్లు వచ్చింది


అలాగా నాకు తెలీదు అంటూ కూతురువైపు ఓసారిదృష్టి సారించారు


శోభవదనంలో చిరునవ్వుతో పాటు బెదురుకూడా కనిపించింది

నాయుడుగారే మళ్ళీ అన్నారు–

అఫ్‌కోర్స్ నాకు రావడానికేమి అభ్యంతరంలేదుగాని కబుర్లు చెప్పుకునేంత తీరిక మాకుదొరకదండి అన్నట్లు చెప్పడం మరచాను మీరిక్కడకు రావలసినంతగా శ్రమతీసుకోనక్కరలేదు పత్రిక పంపుతూ వుండండి బిల్లు తప్పకుండా చెల్లిస్తుంటాం


తండ్రి మాటలకు శోభ మనసు నీరు కారిపోయింది శ్యామానికైతే ఆత్మాభిమానం దెబ్బతిన్నది








"నేనే ఆ పాపని! ఆవిడ మా అమ్మ. అమ్మ ఎంత బాగుందో కదూ
అదిగో, ఆ సింథాల్ సువాసన ఇంకా వస్తోంది. ఉహ్..."



"వీరేమో మా నాన్నగారు. పిక్నిక్‌లో
తీసిన ఫోటో. ఆ సువాసనా సింథాల్‌దే!"



"ఇది శ్రీవారితో కలిసి. ఏదబ్బా మమ్మల్ని దగ్గర చేర్చింది
వారి పెర్సన్ ఆహా ., లేక ఆ సింథాల్ సువాసనా?"



సింథాల్ సువాసన మీ మనసుల్ని
దగ్గర చేర్చే సువాసన ఆ సువాసనా
భరిత వాతావరణంలో నేడే సకుటుంబంగా
అడుగిడండి అమూల్యమైన మీ జ్ఞాపకాలను
అలాగే తాజాగా నిలుపుకోండి

Godrej ఉత్పాదన

400 గ్రా ,100 గ్రా లలో లభిస్తుంది

CHAITRA-G 201 TEL

...నుంచండి మరోసారి కలుద్దాం అంటూ శోభ తండ్రి ఆ గదిలోంచి వెళ్ళిపోయారు శ్యామానికి ఆ గదిలో నేలమీదకాక ముళ్ళమీద నిలబడినట్టుంది శ్యామం పరిస్థితిని అర్థం చేసుకుంది శోభ అతని మనసు దెబ్బతిన్నదని గ్రహించింది బిత్తరచూపులు చూస్తోంది శోభనుచూచి చిరునవ్వుతో నే అన్నాడు శ్యామం శోభారాణీ! లోకంలో మనుషులంతా చూచేందుకు ఒకేతీరులోనే వుంటారు అంటే బాహిరంగా అని నా భావం బర్డ్స్ ఐవ్యూ అన్న మాట వినేవుంటావు అంటే కొందరు ఆకాశంలో విహరిస్తూ క్రిందకు చూస్తుంటారని అర్థం రియలిస్టిక్‌వ్యూ అనే మాటకూడా వినేవుంటావనుకుంటాను అంటే మరికొందరు నేలమీద నడుస్తూ ఈ నిజప్రపంచాన్ని గమనిస్తూంటారని నా తాత్పర్యం

నింగిలో విహరించేవారంటే నాకు చాలా దూరం అసలు అలాంటివాళ్ళతో సంబంధాలు పెట్టుకోడమే నా స్వభావానికి విరుద్ధం నేనుమాత్రం నేలమీద నడిచేసామాన్య వ్యక్తినే నేను అభిమానించేది మనుషులనే దేవతలనుకాదు వుంటాను నమస్తే అని రెండు చేతులు జోడించి నమస్కరించాడు దానితో పాటు వేడినిట్టూర్పుకూడా వెలికివచ్చింది.

శోభ కాళ్ళు నేలమీద వున్నా గజగజలాడి పోతున్నాయి మతి గతి తప్పింది సంతత దారగా ప్రవహిస్తున్న కన్నీటిని ఆపుకోలేకపోతోంది కాని శోభ ముఖాన్ని కూడా చూడలేక తలవంచుకుని ఆ గదిలో నుంచి బయటకు నడిచాడు శ్యామం శోభ పెదవులు అతి ప్రయత్నంమీద పలికాయి శ్యామ్ శ్యామ్ ఆగవా ఒక్కసారి ఒక్కసారి ఇటు చూడవా శోభ మాటలు హెచ్చు స్వరంతో ప్రారంభమైనా శ్యామ్ బూట్ల అడుగుల శబ్దంలో కలిసిపోయి అవరోహణక్రమంలో సన్నగిల్లిపోయాయి దూరాన స్కూటర్ వెడుతున్న శబ్దం వినిపించింది

శోభకు నిజంగానే కళ్ళు తిరిగాయి ఒళ్ళు తూలింది సోఫాలో కూర్చుని ఆ వెంటనే వాలిపోయింది క్రమంలేని ఆలోచనలు కూడా క్రమంగానే తగ్గిపోయాయి గుండె వేగం పెరిగింది అప్పుడప్పుడు ఆయాసం కూడా వస్తోంది మగతలో ఇదేమి తెలియలేదు శోభ

ఇంతలో అమ్మాయిగారూ' అన్న పిలుపు మెల్లగా వినబడింది ఆ వచ్చినది పనిమనిషి శోభ మెల్లగా లేచి కూర్చుంది జాలువారిన ముంగురులను సవరించుకుంది ఆమె జుట్టు రేగిపోయి వుంది వదనం వాడిపోయి వుంది

చిరాకు పడుతున్నట్లు అంది ఏమి టే ఎందుకొచ్చావు నీవు కూడా ఏమైనా చెప్పదలుచుకుంటే చెప్పు చెప్పి త్వరగా ఇక్కడనించి వెళ్ళిపో అంది విసురుగా కోపంగా

అదేమిటమ్మగారు నన్ను కసురుకుంటారు అయ్యగారు మీకోసం కబురంపితే వొచ్చాను మేడమీద గదిలో వున్నారు అని చెప్పి వెంటనే తిరిగి వెళ్ళిపోయింది

శోభ ఓ నిట్టూర్పు విడిచింది అది దీర్ఘమైనది ఆ నిట్టూర్పులో ఎన్ని భావాలు నిర్ణయాలు దాగివున్నాయో మరి!

తండ్రి దగ్గరకు బయలుదేరింది

మేడమీద గదిలో ఓ కుర్చీలో కూర్చుని వున్నారు నాయుడుగారు ఆయన వదనం గంభీరంగావుంది రెప్పవాల్చకుండా గదిలో కొచ్చిన కూతురు వైపే దృష్టి నిలిపారు శోభ మాత్రం ఒకసారి తండ్రి ముఖాన్నిచూచి ఆ వెంటనే తలదించుకుంది కూతురు మనసు గ్రహించకపోలేదాయన

ఆ గదిలో నెలకొన్న నిశ్చల గంభీర వాతావరణాన్ని ఛేదిస్తూ నాయుడుగారే అన్నారు మొదట–

కూచో అమ్మా! నీకు కొన్ని విషయాలు చెప్పాలనిపిలిచాను

శోభ మరో కుర్చీలో కూర్చుంది మాట్లాడలేదు

నీవింకా పసిదానివే తల్లీ అంతేకాదు తల్లిలేని బిడ్డవి కూడా తండ్రిగా చెబుతున్న నా ఈ రెండు మాటల్ని నీవు అర్థం చేసుకోగలవనుకుంటాను

శోభ మాట్లాడలేదు శూన్యంలోకి చూస్తున్నట్లున్నాయి చూపులు

మళ్ళీ అన్నారు మాధవరావుగారు

లోకంలోని మనుషులంతా ఒక్కటేనన్నది గొప్పగా చెప్పడానికే పనికి వస్తుంది ఆచరణలో మాత్రం అసాధ్యం కొందరు మంచివారులానే కనబడతారు కాని వారి మనసుల్లో దాగివున్న ఉద్దేశాలేవో బయటపెట్టరు అయాచితంగా లభించే సొత్తును ఎవరూ కాదనరు తల్లీ ఇది లోక నైజం సత్యం

శోభ పెదవి విప్పనేలేదు నాన్నగారు చెబుతున్న మాటలలో ఎన్ని గాలికిపోయాయో ఆమెకే తెలియదు

ఇప్పుడు మన ఇంటి కొచ్చిన ప్రతికాయన చూచేందుకు పైకి మంచివాడుగానే కనబడుతున్నాడు కాని అతని మనసులో పాలే వున్నాయో విషమేవుందో మనకు తెలుసా ?

శ్యామం గురించి వ్యాఖ్యానించగానే శోభ తలత్రిప్పి నాన్నగారి కళ్ళల్లోకి సూటిగా చూచింది

నాన్నా! పూర్తిగా తెలియకుండా ఆయన్ని అనడం నాకేమి నచ్చలేదు

ఈ వ్యవహారమేదో ఇంతకు పూర్వమే కొంత దూరం వెళ్ళి వుండవచ్చునని తండ్రి పసిగట్టారు ఒక నిట్టూర్పు విడిచి కొద్ది క్షణాలు ఆగారు

పూర్తిగా తెలుసునని నేనూ అనడంలేదుగా నా మాటలో ఇంకా పూర్తిగా తెలియదని కూడా అర్థం చేసుకోవచ్చుగా

మీ మాటలు నాకు నిజంగా అర్థం కావడంలేదు నాన్నా

కూతురు మొండితనం తగ్గలేదని గ్రహించారు మందలిస్తే బావుండనుకున్నారు

నీవు పసిదానివని మొదటే చెప్పాను నీకు అర్థం కానక్కరలేదు మన వంశం ప్రతిష్ఠ డబ్బు హోదా సమాజంలో మన కొక స్థానాన్ని కల్పించాయి ఆ స్థానం నుంచి క్రిందికి దిగడం అసాధ్యం అసంభవం ఈమాట బాగా

కర్మఫలం

-వసంతరావు వేంకటరావు

మనుజుడేల బాధపడును?
అనుకూలింపక కర్మము
మనుజుడేల సుఖ మొందును?
అనుకూలింపగ కర్మము

కర్మ ప్రతి కర్మల స
ద్ధర్మ మెరుగలేని వారు
చాపల్యమున యథేచ్ఛగ
పాపము లొనరించునపుడు

వ్యతిరేక ప్రతి కర్మం
బా క్షణ మందుద్భవించి
ఫలిత మనుభవించువరకు
కలకాలం వెంటాడును!

కర్మఫలం తప్పించుట
బ్రహ్మకైన సాధ్యపడదు
మనుజుడను భవించకుండ
మనుగడ సాగించలేడు

గుర్తుంచుకుని మసులుకోవడం మంచిది గంబీరంగాను గద్దించినట్లుగాను అన్నారు మాదవరావుగారు

శోబ మనసు కొద్దిగా చలించింది అయినా ధైర్యం తెచ్చుకుని తన మనసులో మాట వెల్లడించింది

నేను, శ్యామంగారిని ప్రేమించాను నాన్నా కూతురుగా మీకు తెలియజేయడం నా బాద్యత ఈ మాటలు చెప్పి తల దించుకుంది

ఈ విషయం నేను గ్రహించాను కనుకనే ఇంతగా వివరించి చెప్పడం తండ్రిగా నేను చెప్పేమాట విను పైపై మోజులు ప్రేమ కాదు మోజు తీరిన తర్వాత ఆ ప్రేమ గంగలో కలుస్తుంది ప్రేమించడం పేరుతో నీ పరువు నా పరువు బజారుపాలు చేయకు జాగ్రత్తగా ఆలోచించుకో నే వెడుతున్నా అంటూ మాదవరావుగారు చరచర మేడదిగి వెళ్లిపోయారు

శోబ దిక్కు తోచనట్లు వెర్రి చూపులతో నిలబడిపోయింది నిలబడిన కాసేపటికి మళ్లీ తూలువచ్చింది అయాసంతో అరమోడ్పుతో వెళ్లి మంచంమిద వాలిపోయింది

పది నిముషాలకు కళ్లు తెరచింది మంచం పట్టీకి బిగించబడివున్న కాలింగ్ బజర్ ప్రెస్ చేసింది ఇంతలో ఓ ఆలోచనతట్టి ఆ గదిలో నేవున్న ఎక్స్‌టిన్షన్ ఫోనుతీసి శ్యామం ఆపీసుకు పోను చేసింది అవతలవైపు రింగ్ అయినదేగాని ఎవరూ రిసీవరు తీసినట్లులేదు మరింత హతాశురాలైంది శోబ ఈలోగా పనిమనిషి గదిలోకివస్తే కాఫీ తీసుకురమ్మని చెప్పి పంపింది ఓ నిముషం మళ్లీ ఆలోచించింది తాను స్వయంగా వెళ్లినా ఫలితం వుండదనుకుంది తన బాదను వివరిస్తూ లేఖ వ్రాయాలనుకుంది వెంటనే టేబిల్‌ముందు కూర్చుని వ్రాయడం ప్రారంబించింది

శ్యామ్ ఓ శ్యామ్ నా శ్యామం కొసమే ఈ లేఖ రాస్తున్నాను నేను గుర్తున్నానుకదూ నన్ను మరచిపోలేదుకదూ నీవు నన్ను కరుణామయ దృక్కులతో చూస్తున్నావని నా బాదను తెలుసుకుంటున్నావని ఈ లేఖ రాస్తున్నాను శ్యామ్ నన్ను క్షమించవా అనే అర్హత కూడా లేదనుకుంటాను అవునుకదూ నేను పోను చేస్తే నీవు పలకలేదుకదూ పోనీలే శ్యామ్ అబ్బా నా గుండెల్ని పిండేస్తున్న బాధ ఈ బాదలో నా కీ లోకమంతా చీకటిగా కనబడుతోంది ఈ చీకటి లోకంలో నీ రూపం వేయి దివ్వెల కాంతితో కనబడుతోంది నాకు ఎన్నటికీ అందని అందుకోలేని దూరాలకు నీ రూపం వెళ్లిపోతున్నట్లుంది శ్యామ్ నిజం నా మాటలు నమ్మవా నీ శోబ మాటలు నమ్మవా


ఇవే అక్షరాలపై సజల నేత్రాల నుండి అశ్రుబిందువులు రాలి కాగితంమీద టపటప శబ్దం చేశాయి లేఖలోని అక్షరాలేగాక శ్యామం దివ్య సుందరరూపం కూడా గజిబిజిగా అలికేసినట్లు కనిపించింది ఆ ప్రేమమూర్తి గుండె ఝల్లుమంది వెంటనే పమిట చెంగుతో కాగితంమీది అశ్రుబిందువులను అద్దింది మళ్లీ వ్రాయడం ప్రారంబించింది

నా మనసు ద్రవించి అర్పించిన అశ్రుబిందువుల ఫలితంగా వన్నె తరిగి వెలవెలపోతున్న అక్షరాలను నీవే చూస్తున్నావుగా శ్యామ్ నా గుండె లో తుల్లేని బాధ భరించలేని మనోవ్యధ ఇప్పటికి నీకు అర్థం కావడంలేదా నా పెదవులతో పాటు చేతులు వ్రేళ్లు కూడా కంపిస్తున్నాయని నీ కెలా చెప్పేది

నా బాద నీకు కనిపించదుగా నా మాటలు నీకు వినిపించవుగా నిజంగా శ్యామ్ నేనీ లేఖ రాయలేకపోతున్నాను

నేను ఒక్కసారి వచ్చి నిన్ను చూడాలని మాట్లాడాలని పాదాలు అద్దుకుని ప్రణామం చేయాలని వుంది నీ మదురస్వరం పలికే శోబా అన్న పిలుపు మనసారా వినాలనివుంది రావద్దా శ్యామ్ నేను నీ సన్నిదికి రావద్దా బదులు పలకవేమి ఊఁ వస్తాను వస్తాను వస్తా వ ఈ అక్షరాలు పూర్తి కాకుండానే శోబ చేతి వ్రేళ్లమద్యనుంచి కలం జారిపోయి ప్రక్కకు దొర్లింది నిమీలిత నేత్రాలు తర్పణం చేస్తున్న అశ్రువులు చెక్కిళ్లమీదనుంచి జాలువారి ఎదను తడిపి ముద్ద చేశాయి ఆ లేఖమీదనే తల వాలిపోయింది నిట్టూర్పులమద్య నిద్రలోకి జారిపోయింది

(ఇంకా ఉంది)



డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

పి యన్ – హైద్రాబాదు

నా వయసు 17 సంవత్సరములు నాకు ఈ మద్య క్రింది పలువరుస మద్యన సందు ఏర్పడి మాట్లాడుతున్నపుడు అసహ్యంగా వుంటుంది పళ్లు దగ్గరయ్యే అవకాశం వుందా?

★ దంతవైద్యులను సంప్రదించి వారి సలహా ప్రకారం క్లిప్పులు వేయిస్తే దగ్గరయ్యే అవకాశం ఉంటుంది

కె యస్ – రాజమండ్రి

ఎచ్చి వంశపారంపర్యమా?

★ ఎచ్చి ఎర్పడటానికి దోహదం చేసె కారణాలు ఇంట్లో ఉంటూ ఉన్నా ఆ వంశంలోని అందరికి ఇలా వస్తుందనే మాట లేదు కొన్ని రకాల బుద్ధిమాంద్యము మటుకు కొన్ని కుటుంబాలలోని సభ్యులకి వస్తూ ఉండవచ్చును

బి ఏ బి – మోతుగూడెం

నేను పుట్టినప్పటినించి ఎడమ చెయ్యి దండమిద మచ్చ ఎఱ్ఱగా వున్నది సూదితో పొడిస్తే నొప్పిలేదు గిల్లినా కూడా నొప్పిలేదు

★ మిరు తెప్రాలజిస్టులకి చూపించి ఆ రోగం కుష్ఠువ్యాధి అవునో కాదో తీర్మానింప చేసుకోవలసి ఉంటుంది రోగ నిర్ధారణ జరిగిన తర్వాత చికిత్స ప్రారంబించ వలసి ఉంటుంది

యస్ ఆర్ – వైజాగ్

పళ్లు పచ్చగా వున్నవాళ్లు అదిపోయి తెల్లబడటానికి ఎం చెయ్యాలి? అందుకు కారణం ఎమిటి? నా పళ్లు కొంచెం ఎడంగా వుంటాయి అవి దగ్గరగా వుండాలంటే ఎం చెయ్యాలి?

★ దంత వైద్యులు పచ్చగా గారపట్టిన పళ్ళను క్లినింగ్ చేసి మామూలుగా చేస్తారు ఎడంగా ఉన్న దంతాలను దగ్గర చెయ్యటానికి వ్యక్తుల వయస్సుని బట్టి క్లిప్పులు వాడటం జరుగుతుంది

డి ఆర్ - గద్వాల్

నేను సంవత్సరం నుండి బొదకాలుతో బాదపడుతున్నాను డాక్టరు సలహాతో హెట్రజాన్ డొక్సిసైక్లిన్ ఫ్లోరోసిడ్ మొదలైన మాత్రలు వాడాను కానీ వాపు తగ్గలేదు

★ ఒకసారి ఫైలేరియా వల్ల వాపు ఏర్పడితే అది తగ్గటం అంటూ జరగదు ఈ వాపు ఇంకా అదికం గాకుండా చూసుకోవటానికి మందులు పనిచేస్తాయి వైద్యుల సలహాల ప్రకారం పూర్తి కోర్సు మందులు వాడటం మంచిది

ఆర్ యమ్ ఎన్ – తిరుపతి

నేను వేసెక్టమి ఆపరేషన్ చేయించుకున్నాను ఆరోగ్యం బాగానే వుంది. డాక్టరుగారు మూడు నెలల వరకు కాన్‌డోమ్స్ వాడమన్నారు ఆ తర్వాత మానివేయవచ్చునా? వీర్యంలో జీవకణములు లేవని నిశ్చయం చేయుట ఎలా?

★ వాటి వాడకం మానే ముందు సెమెన్ అనాలిసిస్ చేయించటం మంచిది అలా చేయటం వల్ల వీర్యంలో జీవకణాలు లేవని నిశ్చయం చెయ్యవచ్చును ◻

ప్రశ్నావళి

కె రామలక్ష్మి

కె ఎస్ హైదరాబాదు

★ మన సినిమాలు పత్రికలలో బొమ్మలు యింత చెత్తగా అసహ్యంగా వుంటున్నాయి కదా! మీలాంటి వారేనా ఇటువంటివి అపమని ప్రచారం చేయవచ్చుగదా?

● దీనివల్ల లాభం శూన్యం పాఠకులకు లేని బాధ మాకెందు కుంటుంది? ప్రపంచమంతా ప్రస్తుతం బూతు కెరటం విరుచుకుపడి వుంది దోరణి మారేదాకా ఆగాలి మనలాంటి వాళ్లం (నాకు తెలుసు – కెరటాలాగాక సముద్ర స్నానం చెయ్యాలనుకునే కోరిక లాంటిదే యిదని!) ఇదివరలో ఇలాంటి చెత్త ప్రెస్ కౌన్సిల్ వారి నోటీసుకు తెస్తే కాస్త భయపడేవాళ్లు ఇప్పుడు అది లేదు ప్రెస్ కౌన్సిలుంది దాని పనులలో యిదొకటిలా లేదు! ఇక పాఠకులు – లొట్ట వేసుకుంటూ పలానా పలానా అని సంపాదక లేఖలు రాసి– ఇంకా యింకా దిగజార్చడానికి దోహదం చేస్తున్నారు వినియోగదారు తిరగబడక పోతే– యింతే! ఐ యామ్ సారి!

ఎమ్ ఆర్ ఆర్ కలకత్తా

★ మనుషులను కలిపేది ఏమిటి?

● కామన్ హేటిరెడ్ ఇది చేతులు కలిపినట్లు ప్రేమ స్నేహం గౌరవం – మనుషులని ఏకం చేయవు

డి డి పామర్రు

★ అందమైన పచ్చని ప్రకృతి వడిలో సంధ్య వేళ చిరుగాలి సవ్వడిలో చంద్రాస్యను చూసిన మీ కనుదోయి

● ఇదంతా ఎక్కడుంది?!

★ పై పరిస్థితిలో మీరుంటే మీకేమని పిస్తుంది?

● మతి పోతుంది

వి కె పాలకొల్లు

★ ప్రేమించి పెళ్లి చేసుకొని భార్యతో సుఖంగా వుంటూ పరాయి ఆడవాళ్ల కోసం ఎగబడే మగవాడిని ఏమనాలి?

● మరి తొందరగా షహజగుణం కనబరుస్తున్నాడను కోవాలి! ప్రేమిస్తూ వుండటం కొందరికి హాబీ భయపడి పోకూడదు!

ఎం బి మదనపల్లి

★ నవ్వుతూనే స్నేహం చేస్తుంది నవ్వుతూనే మోసం చేస్తుంది ఆడది

● నయంకదూ – ఏడుస్తూ చేస్తే మీకు మరి బాధగా వుంటుంది కద!

వెంకట్ ఉరవకొండ

★ భావి జీవితాన్ని గురించి ఎన్నో కలలు కని పదహారేళ్ల వయసులో అవి ఎంత సత్యదూరమో తెలుసుకుని మదనపడే యువతులకు మీ సలహా?

● కలలు కనడం కిండర్ గార్టెన్ స్కూల్లో ప్రారంభించడం మానాలి వయసొచ్చాక నేల విడిచి కాకుండా నేలపై కాలూని కలలు కనాలి కలలన్నీ నిజం కావాలని రూలు లేదు ఎదురు చూడనిది జరగడమే జీవితం ఈ వాస్తవిక దృక్పదం వుంటే– కలలూ నిజమవుతాయి వాటిని నిజపరచడం కోసం కృషి చేయడం ప్రారంభిస్తారు కనుక

ఆర్ హెచ్ ఎల్ ఆర్ చినవంక

★ నేను తెలిసీ తెలియని వయస్సులో ఒక అమ్మాయిని ప్రేమించాను మా తల్లి తండ్రులకు యిష్టంలేదు నాకు ఉద్యోగం లేదు

● శుభం అన్నీ కలిసొచ్చాయి – ప్రేమను త్యాగం చేసెయ్ అందరికీ సుఖం

ఎల్ సి హెచ్ ఆర్ ప్లాపినేనిపల్లి

★ కాలేజీలలో ప్రేమలు ఎక్కువ అవుతున్న ఈ రోజుల్లో నేను గొప్పింటి అయిన గొప్ప కులంగల అమ్మాయిని ప్రేమించాను

● తెలివైన వాడివేనే! తరవాత?

రాజా నారాయణపేట

★ న్యాయం చెప్పవలసిన న్యాయమూర్తులు సమ్మె చేస్తే వారికి న్యాయం ఎవ్వరు చెప్పాలి?

● ప్రభుత్వం చెప్పదా?! న్యాయమూర్తులు మానవాతీతులు కారే

కె కె ఎమ్మిగనూరు

★ మనిషి మనిషికి తేడా వుంది తేడాలో నే పోలిక వుంది– అని సినిమా పాట

● ఎనీపాటలా చెప్పాలిలాంటి చిన్న సత్యాలు మీ చుట్టూ ప్రపంచం మీరు గమనించరా?

జె ఎల్ కె డి దులియజాన్

★ నాది పెద్ద జాతి నేను ఎం పట్టించుకోకుండా చిన్న జాతి విధవరాలిని ప్రేమించాను

● బాగుంది! బాగుంది – ప్రేమించి ఆమె ప్రాణం జీవితాంతం తోడకండి – నాది పెద్ద జాతి అంటూ? మీ ప్రేమ ఆమె పాలిటి పెద్ద పీడ కాకలదు

బి ఎస్ ఆర్ పెంజెంద్ర

★ జయమాలిని ఎల్ విస్మిత అనూరాధల వంటి చీర విడిచిన వీర వనితలు పుట్టిన రాష్ట్రంలో పుట్టామేనని సిగ్గుతో కూర్చొక మా మగవారిని విమర్శించే హక్కు నీ కెక్కడిది?

● లేదయ్యా శ్రీనివాసరావ్! ఆ నగ్న నాట్యాల కెగబడి చూసే మిమ్మల్ని విమర్శించే హక్కు యిచ్చినా నాకొద్దు!!

వై జి ఆర్ రేలంగి


★ ఈ సంఘంలో పతితకున్న గౌరవం పతివ్రతకు లేదేం?

● తప్పు – మీలాంటి వారు పతితల గిరాకీ చూస్తారేగాని వారి గౌరవం చూస్తారా?!

ఎ ఆర్ కె ఒంగోలు

★ మీరు ఆడవారికిచ్చే సలహాలను చక్కగా వివరిస్తారు

● నేను ఆడదాన్ని సాటి వారిని అర్థం చేసుకుందుకు ముందు ప్రయత్నిస్తాను అంతే □





కన్నెకల
— సర్వజిత్

కాత్యాయని ఆగుడిచుట్టూ ఎన్నిసార్లు తిరిగిందో ఆమెకే తెలీదు

గుడిముందు మండపంలో జరుగుతున్న పెళ్ళిని చూస్తూ ఆమె గుడిచుట్టూ ప్రదక్షిణలు చేస్తుంది చేస్తూ ఆలోచిస్తున్నది ఆమెకి అంతర్గతంగా ఏదో కలుకుతూన్నట్టుంది

ఆ పెళ్ళికొడుకేం బావున్నాడని? పెళ్ళికూతురు మాత్రం! పట్టుచీర కడితే సరి పోయిందా ఆమె ఆలోచిస్తూ తిరుగుతోంది

బొండు మల్లిలా వికసించిన కాత్యాయనికి ఆమె వేసుకున్న జాకెట్టు ఓణీ ఆమె శరీరాన్ని కప్పలేక పోతున్నాయి

బారెడు జడ ఇంతింత కళ్ళూ కుందనపు బొమ్మలా ఉన్న ఆమెకి ఆ పెళ్ళికూతుర్ని చూస్తే బాధ కల్గడం సహజం

ఆమె అక్క పెళ్ళి చేసి చతికిల బడిపోయిన తండ్రి ఇప్పుడు కాత్యాయని పెళ్ళి చేయడానికి విఫల యత్నాలు చేస్తున్నారు

కాత్యాయని బంగారు బొమ్మే! కాని పెళ్ళికొడుకుల వేలం పాటలో తండ్రి నెగ్గుకు రాలేకపోతున్నాడు

ఆమె వయస్సు పెరుగుతోంది ఆశలూ పెరుగుతూన్నాయి ఇన్ని పెరిగి చివరికి విసుగు, నిరాశ చోటు చేసుకుంటున్నాయి

నాన్న కట్నం ఇవ్వలేడు తనకి పెళ్ళి కాదు ఈ ఆలోచనే ఆమెను తినేస్తోంది తన స్నేహితురాలు సుభద్ర మొద్దు ఛాచిన్నట్లా ఉంటుందంటారు అంతా అయితేనేం పెళ్ళయ్యింది కామాక్షికి అయ్యింది రెండో సంబంధం

మండపంలో పెళ్ళికూతురు ఏంబావుందని పెళ్ళవుతోంది! డబ్బు కమ్ముకొచ్చింది చాలు మనస్సూ రూపూ రేఖా ఏవీ అక్కర్లేదిమగాళ్ళకి

దేవుడి మీద మనస్సు నిలవటల్లేదు కాత్యాయనికి ఆలోచనలన్నీ ఆ పెళ్ళి మీదనే ఉన్నాయి

వాళ్ళు తలంబ్రాలు పోసుకుంటున్నారు అసలు వాళ్ళ కన్నా పై వాళ్ళ హడావుడి ఎక్కువగా ఉందక్కడ

కాత్యాయనికి ఇక తిరగాలనిపించటల్లేదు

నిజానికి ఒక నెల నుంచీ ఆమెకీ గుడి పూజలు—ఎక్కువయ్యాయి అప్పుడెప్పుడో ఓ ముసలమ్మగారు బోల్డంత సాను భూతి చూపించి ఇచ్చిన సలహాని కాత్యాయని నల్లురిలోనూ కొట్టిపారేసింది

"కవితా సంస్మరణ"

మాట మాటను తేట
మధుర భావపు ఊట
లలిత పదముల తోట
కృష్ణశాస్త్రి పాట

భక్తి గీతము పాడ
భగవానుడే కరుగు
రక్తి గానము చేయ
రాళ్ళయిన ఒరుగు!
ఆర్తి నాలాపించ
అశ్రువుల్ కురియు
పూలు పరచిన బాట
కృష్ణశాస్త్రి పాట

అపురూప మా పలుకు
అమృతము చిలుకు
అన్యు లెరుగని రీతి
అమర మాతని ఖ్యాతి

తనదైన ఒకవాణి
తనదైన ఒకబాణి –
బాషలో బావాన
ఉక్తిలో శక్తిలో
ఉదయ నవతా బరిత
కృష్ణశాస్త్రి కవిత!

అబ్ధి యంతటి లోతు
శబ్దమాతని పాతు
మధుర బావ బరిత
కృష్ణశాస్త్రి కవిత

—మేకా సుదాకరరావు

కన్నెకల

చదువూ లేక పెళ్ళి లేక ఇంటి దగ్గర ఊరికే కూర్చున్న ఆమె ఆ ముసలమ్మ గారి మాటల్నే మననం చేసుకుని ఇప్పుడీ పూజలూ గుడీ అలవాటు చేసుకున్నది ఇంటికి ఫర్లాంగు దూరంలో గుడి

ఫాసు మార్కులతో టెన్త్ గట్టెక్కిన కాత్యాయనికి పై చదువులకి సీటు ఎలానూ రాదు

డొనేషన్లు పోసి చదివించే ఓపికే ఉంటే నీకు పెళ్ళికొడుకుని తేకపోదునా అన్నాడు తండ్రి

ఆమె ప్రదక్షిణలు చాలించి గుడిలో కెళ్ళింది

రోజూ తన గురించీ తన పెళ్ళి గురించి దేవుడిని వేడుకునే కాత్యాయని ఆ రోజు క్షణం అచేతనంగా అయిపోయింది చంద్రానికి ఉద్యోగం వచ్చేట్టు చూడు స్వామి అప్రయత్నంగా దేవుడిని వేడుకుని బయటికి వచ్చింది

వద్దనుకుంటూనే మండపంలో పెళ్ళి కేసి చూసి గుడి వెనక రావిచెట్టు దగ్గర కెళ్ళింది

తిరగడం దర్శనం అన్నీ అయ్యాయన్న మాట అన్నాడు అక్కడ కూర్చున్న చంద్రం

అవునన్నట్టు తలాడించింది నవ్వుతూ

మీరెప్పుడొచ్చారు? అడిగిందామె

నువ్వు గుళ్ళో ఉన్నప్పుడు

ఇంటికంటే గుడి పదిలంగా ఉన్నదన్నమాట!

చంద్రం నవ్వేడు ఒక విధంగా అంతే

ఇక్కడ వరాలిచ్చే దేవుడూ నా స్వీట్ హార్ట్ ఉన్నారుగా

అతని మాటలకి కాత్యాయని హాయిగా నవ్వింది

కొంచెం దూరంగా అదపాతడపా పెళ్ళి మంత్రాలు వినపడుతున్నాయి

ఇంటర్వ్యూలు ఏమీ లేవా? కాస్సేపటికి నెమ్మదిగా కాత్యాయని అడిగిందతన్ని

లేకేం మూడున్నాయి వైశాఖ బెంగుళూరు మద్రాసు లేనిది సొమ్ములే వెళ్ళడానికి

ఆ మాటకి ఆమె బాధపడింది క్షణం గబగబా ఆలోచించింది ఎక్కడైనా అప్పుచేసి ఇవ్వ గలదేమోనని కానీ తను ఎంత ఇవ్వగలదు! పోనీ తన వంటి మీద బంగారం పిసరేనా ఉందా ఇంట్లో వాళ్ళకి పడిపోయిందని చెప్పి అతనికిచ్చి అమ్మేసుకోమందామంటే తను పెట్టుకున్నది కాకీ బంగారం

ఏదో ఒక ఉద్యోగం దొరికి నాబాగుండును తనకి తను అనుకొంటున్నట్టు అన్నది

చూద్దాం ఏదో ఒక రాయి తగలక పోతుందా

అని చుట్టూ చూసి ఆమె చేయి అందుకుని సున్నితంగా నొక్కి వదిలాడు చంద్రం

నీకు ఉద్యోగం రావాలని వేయిదేవుళ్ళకి మొక్కుతున్నాను వస్తే అమ్మాయిగారికేమిటో లాభం

పాపం తెలీదా!

తమ నోటితో చెబితే తరిస్తాంగా

మూతి ముచ్చటగా మూడు వంకర్లు తిప్పిందామె

పెళ్ళి చెయ్యి భగవంతుడా అని ఆమె ఉద్యోగం ఇప్పించు భగవంతుడా అని అతను గుడికి రావడం అక్కడ పరస్పర పరిచయం ఓ క్షణంలో పరిచయం కొన్నాళ్ళకి స్నేహం అనుకున్న ఆ ఆలోచనల్లో ఏదో ఆర్తి వాళ్ళిద్దర్నీ సన్నిహితం చేసింది

లంచం ఇస్తేనే గాని ఉద్యోగం రాదు కట్నం ఇస్తేనే గానీ పెళ్ళి కాదు సమాజంలో ఈ రెండూ కేన్సర్ లాంటి వ్యాధులు అని ఓ రోజు చంద్రం ఆవేశంగా అంటే ,

ఇంతకీ మీకెంత కట్నం కావాలి? అని కాత్యాయని ప్రశ్నించగా చంద్రం బాద పడిపోయేడు

ఇన్నాళ్ళ సాహచర్యంలో నేను నీకు అంతే అర్థమయ్యా నన్నమాట చూడు కాత్యాయనీ నేను నిన్ను పెళ్ళి చేసు కుంటాను కానీ కట్నం పైసా లాంఛనాలూ లేకుండా అలస్య మంటూ ఉంటే అది నాకు ఉద్యోగం రావడమే ఐ లైక్ యూ కాత్యాయనీ అంటూ ఆమె చెయ్యి అందుకుని సున్నితంగా ముద్దు పెట్టుకున్నాడు చంద్రం

ఆ స్పర్శకి ఆమె పులకించింది ఎవరైనా చూస్తారేమో నని కంగారు పడింది కూడా

ఒకరి కొకరు అన్న బావనకి అదే నాంధీ అయ్యింది ముసలమ్మగారి హితోపదేశం పని చేస్తున్నదని కాత్యాయని లోలోపల సంబర పడింది అందుకే ఎన్ని పనులున్నా గుడికి రావటం మానటల్లేదామె

నిత్యం కాత్యాయనికి ఇదేధ్యాస అతను అందగాడా అంటే కాకపోవచ్చు చూడ్డానికి మొరటులా కనిపిస్తాడు కానీ అతనిలో ఆదేమీ ఆమె చూడలేదు తనకి దగ్గరవాడు ఒకే పడవలో ప్రయాణిస్తూ తనను అబిమానించి అక్కున చేర్చుకున్న వాడూ కనక చంద్రం ఆమెదృష్టిలో మంచివాడు!

ఎన్నిసార్లో పెళ్ళి చూపుల వేషం వేసి తప్పిపోయిన ఆ పెళ్ళిళ్ళ గురించి ఆలోచించడం బాదపడ్డం ఇప్పుడు మానేసింది కాత్యాయని

ఇప్పుడు రోజూ అతన్ని చూడ్డం అతని ఉద్యోగం కోసం ప్రార్థించడం ఆ సగటు కన్నెపిల్ల కాత్యాయని వ్యాపకం అయిపోయేయి

★ ★ ★ ★

నెలపైన గడిచాక

ఓ రోజు ఉదయం గుళ్ళో మరెవరేనా ఉన్నారేమో కూడా చూసుకోకుండా గబుక్కున కాత్యాయనిని దగ్గరికి లాక్కుని ఆమె నొసట ముద్దు పెట్టుకున్నాడు చంద్రం

ఈ హఠాత్ సంఘటనకు ఆమె గాబరా పడింది

ఏవిటా హడావుడి? ఎవరేనా చూస్తే! అందామె

చూస్తే చూడనీ గాక!

ఇంతకీ ఏవిటా హుషారు?

చెప్పేముందు యురేకా అని అరవాలనుంది

సోది ఆపి సంగతి చెబుతావా వెళ్ళనా!

ఉండు గుడ్ న్యూస్ వినేముందు కొంత బోరు బరించాలి

బరించాగా ఇక చెప్పు

నాకు ఉద్యోగం వచ్చింది

నిజంగా క్షణం ఆమె కళ్ళలో నీరుబికింది ఆనందంగా

రేపే ప్రయాణం ఎల్లుండి వెళ్ళి జాయినవ్వాలి మళ్ళీ సాయంత్రం ఇక్కడికేరా తీరిగ్గా మాట్లాడుకుందాం

సంతోషంతో కాత్యాయనికి మాటలు రాలేదు అలాగేనన్నట్టు తలూపింది

చంద్రం గురించీ అతనితో తన అనుబంధం గురించీ అన్నీ ఇంట్లో చెప్పేద్దామన్నంత ఉద్వేగం వచ్చిందామెకి

ఆ సాయంత్రం ఇద్దరూ చాలా సేపు కబుర్లు చెప్పుకున్నారు స్వీటు సగం సగం పంచుకుని తిన్నారు

జీవితంలో సగం మెట్లు ఎక్కేసినట్లు ఆమె సంబరానికి అవధుల్లేవు

అతను ఉద్యోగానికి వెళ్ళిన మర్నాటి నుంచీ ఉత్తరాల కోసం ఎదురు చూసింది

రోజులు గడుస్తున్నాయి కానీ ఉత్తరాలు లేవు అతని నుంచి

ఆమె ఆరాటం ఎక్కువవు తున్నది అంతరంగంలో సన్నని వణుకు తనకి తెలీకుండానే ప్రారంభమయ్యింది

మళ్ళీ నిరాశ మందకొడితనం ఒక్కొక్కటిగా ఆమెను చుట్టు ముడుతున్నాయి నెలలు దాటాయి అతని నుంచి ఏ సమాధానమూ లేదు వివరాలు కనుక్కుందామన్నా అతని స్నేహితు లెవరూ ఆమెకి తెలీదు

ఇప్పుడామెకి గుడికి రావాలని పించటల్లేదు కానీ వస్తోంది మండపంలో ప్రశాంతంగా కూర్చోవాలని ప్రయత్నిస్తోంది

ఈ పరిస్థితుల్లోనే మళ్ళీ పెళ్ళి చూపుల వేషం వేయాల్సి వచ్చినప్పుడు గుండె బరువెక్కి కళ్ళ నీళ్ళు తిరిగాయి కాత్యాయనికి

కానీ ఎప్పటిలా ఆ పెళ్ళి చూపులు పెద్ద ఆర్భాటంగా జరగలేదు పెళ్ళి కొడుకూ ఓ ముసలాయనా ఇద్దరు ముత్తయిదులూ వచ్చారు అతను నలభైయేళ్ళ రెండో పెళ్ళి కొడుకు

కాత్యాయని మనసు మొరాయించినా పెరిగే వయస్సు అప్రయత్నంగా ఊకొట్టింది ఎలాగో ఆ తతంగం అయ్యిందని పించింది

ఆమె అభిప్రాయం ఎవరూ కనుక్కోలేదు నిశ్చితార్థం అయిపోయినట్లు వాళ్ళు మాట్లాడేసుకుంటున్నారు ఇంతకంటె నేను తేలేనమ్మా అన్నట్లు వాళ్ళతో మాట్లాడుతూనే కాత్యాయని కేసి జాలిగా చూస్తున్నాడు ఆమె తండ్రి

ఆమె తండ్రిని చదవగలిగింది అతని గుండెల్లో బరువుని అర్థం చేసుకున్నది వాళ్ళు వెళ్ళి పోయారు

అలజడి నిండిన కాత్యాయని గుడికి బయలు దేరింది

గుండెలో తుల కోర్కెని భగవంతునికి నివేదిద్దామనా! ఒకవేళ గుళ్ళో చంద్రం ఉన్నాడేమో!

ఇదే చివరి ప్రయత్నమా అంతరంగంలో చావని ఆశ మరో ప్రక్క అలజడి

గుళ్ళో మండపంలో స్తంభాని కానుకుని చాలాసేపు కూర్చున్నది

ఆమె మనస్సు మొద్దుబారింది

రెండో పెళ్ళి కొడుకు రూపం క్షణం కళ్ళలో మెదిలింది దూరంగా దూరంగా లీలగా చంద్రం రూపం అస్పష్టమై పోతోంది

మండపం మించి లేచింది గుడి లోపల కెళ్ళాలనిపించటల్లే దామెకి అనాలోచితంగా గర్భగుడి వైపు చూసింది

సరిగ్గా అప్పుడే సతీసమేతంగా గుడిలోంచి బయట కొస్తున్నాడు చంద్రం అతన్నలా



ఇటీవల కాశీ హిందూ విశ్వ విద్యాలయం తెలుగు శాఖ రజతోత్సవాలు ఘనంగా జరిగాయి ఆ ఉత్సవ సభలో వేదికనలంకరించిన ఆర్ట్సు ఫాకల్టీ డీను ప్రొ ఆనందకృష్ణ కులపతి ప్రొ ఆర్ ఎ రస్తోగి ఛాన్సలర్ మరియు కాశీరాజు డా విభూతి నారాయన్ సింహ శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (బీహారు రాష్ట్ర గవర్నరు) వారి సతీమణిగార్లని చిత్రంలో చూడవచ్చు

చూడగానే లిప్తకాలంపాటు అచేతనంగా అయిపోయి ఎలాగో తేరుకున్నదామె


చంద్రంగారా! బావున్నారా! మీ శ్రీమతా! అనడిగింది కాత్యాయని వ్యంగ్యంగా

గుండెకోస కారం అద్ది సెగల మీద కాలుస్తున్నంత బాధగా ఉన్నదామెకి అతను మాట్లాడలేక పోయాడు

నా పేరు కాత్యాయని లెండి మీ వారికి ఒకప్పుడు కావలసినదాన్ని అని పెళ్ళి కూతురితో చెప్పి చప్పున వెనుదిరిగిన కాత్యాయని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసింది

అతని ముఖంలో కత్తి వేటుకి నెత్తురు చుక్కలేదు మలినం లేని మనసున్న మనిషిని చెయ్యి భగవంతుడా? అన్నట్లు దేవుడివైపు చూసి నవ్వుకుంటూ వెళ్ళిపోయిందామె

అది నవ్వు కాదు! గుండె పగిలిన కన్నీళ్ళు పెల్లుబుకడానికి ముందు అంటె ఉప్పెనకి ముందు ఉరిమిన ఆకాశం ఇప్పుడామెకి రెండో పెళ్ళి కొడుకు రూపం మరింత చేరువవుతున్నట్లని పిస్తోంది □



పన్ను తీస్తే ముక్కు కారుతుందా?




పన్ను, సైనస్, నాసికా రంధ్రాలకు గల సంబంధం
సైనస్ నుండి నాసికా రంధ్రానికి మార్గం


శరీరంలోని ప్రతి భాగం ఒక్కొక్క ప్రత్యేకమయిన విధిని కలిగివుంటుంది ముక్కు గాలిని పీల్చడానికి వాసన గుర్తించడానికి -అనుభవించడానికి నిర్దేశించబడితే పళ్ళు నమలడానికి వుపయోగ పడతాయి మామూలుగా వీటి మధ్య సరాసరి సంబంధం లేకపోయినప్పటికి కొన్ని సందర్భాలలో ముఖ్యంగ వ్యాధిగ్రస్త మయినప్పుడు వీటికి పరస్పర సంబంధాలు ఏర్పడతాయి పైదౌడ క్రింది దౌడ కంటే అనేక రకాలుగా ప్రత్యేకతను కలిగి వుంటుంది క్రింది దౌడ ప్రత్యేక మయిన కీలును కలిగి పుర్రెలోని గిన్నెవంటి భాగంలో అవసర మయిన రీతిలో కదలడానికి వీలుగా వుంటుంది అయితే పైదౌడ మాత్రం పుర్రెలో ఒక భాగంగా కలిసిపోయి వుంటుంది పైదౌడను రెండు భాగాలుగా విభజిస్తే మధ్యలో ముక్కుకు సంబంధించిన ఎముక వుంటుంది పై దౌడ మూలభాగాళ్ళ ముక్కుకు యిరువైపులా ఆక్రమించుకొని రెండు ఖాళీ డొల్లలాంటి ప్రదేశాలుంటాయి ఇవి శబ్ద స్వచ్ఛతకు అమితంగా వుపయోగ పడ్తాయి ఈ డొల్లల్లాంటి ఖాళీ ప్రదేశాన్ని మాక్సలరి సైనస్ అంటారు పైదౌడను మాక్సిలా అంటారు కొన్ని చిన్న విసురుడు దంతాలు (ప్రీ-మోలార్స్) ఒక పెద్ద విసురుడు దంతంయొక్క మూల భాగాలు సైనసు అడుగుబాగానికి అనుకొని వుంటాయి మాక్సలరి సైనసీ నుండి ముక్కుకు ప్రవేశం వుంటుంది

సాధారణంగా మాక్సలరి సైనస్‌కు సంబంధించిన వ్యాధులుగాని ముక్కుకు సంబంధించిన వ్యాధులుగాని వచ్చినప్పుడు జలుబుచేసినప్పుడు ముక్కు కారుతుంది ఇది సహజమయి నది-అందరికి తెలిసినదిను! అయితే పన్ను తీయడానికి ముక్కు కారడానికి ఏమయినా సంబంధం వుందా? అన్న విషయం విపులంగా తెలుసుకోవలసి వుంది.

నిజానికి పంటి నుంచి ముక్కుకు సరాసరి మార్గం లేకపోయినప్పటికి పంటి ద్వారా మాక్సలరి సైనస్‌కు అందులో నుంచి ముక్కుకు మార్గం యేర్పడే అవకాశాలున్నాయి అయితే యిలాంటి పరిస్థితులు ఎందుకు యేర్పడతాయో చూద్దాం పైదౌడలోని



5 రెండవ ప్రీ-మోలార్
6 మొదటి విసురుడు పన్ను
7 రెండవ విసురుడు పన్ను
8 మూడవ విసురుడు పన్ను
ఎక్స్‌రేలో పళ్ళకు, సైనస్‌కు గల సంబంధం యిలా కన్పిస్తుంది



పన్ను (6) తీసిన సందర్భంలో "ఓరాయాంట్రల్ ఫిష్టులా" ఏర్పడింది.
(చాలా తక్కువ సందర్భాల్లో యిలా జరుగుతుంది)

చిన్న విసురుడు దంతాలు (ప్రీ-మోలార్స్) గాని మొదటి విసురుడు దంతంగాని వ్యాధిగ్రస్తమయినప్పుడు ఆయా దంతాలను పెరికి తీయవలసి నప్పుడు మాక్సిలరి సైనస్ యొక్క అడుగుభాగం చాల పలుచగాను సున్నితంగాను వుండడం మూలాన ఒక్కొసారి పగలిరంధ్రం యేర్పడవచ్చు పై విసురుడు దంతానికి మూడు మూలాలు వుండడం మూలాన పన్నుతీసే విషయంలో సరయిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వుపయోగించక పోవడం వల్ల (ముఖ్యంగా నాటువైద్యులు!) యిష్టం వచ్చిన రితిలో పళ్ళను తీయడం వల్ల ఒక్కొసారి పన్ను విరిగి పోవచ్చు అయితే పన్ను విరిగి పోయినప్పుడు పంటిముక్కలను తీసే విషయంలో పదునైన పనిముట్లను కాస్త ఎక్కువ శక్తితో వుపయోగించడం వల్ల పంటి కుదురు ద్వారా మాక్సిలరి సైనస్ లోనికి రంధ్రం యేర్పడవచ్చు అంతేకాకుండా పంటి మూలాలు (రూట్స్) కూడ సైనస్ లోనికి ప్రవేశించవచ్చు ఇలా ఏర్పడ్డ రంధ్రాన్ని ఓరోయాంట్రల్ ఫిస్టులా అంటారు ఈ ఫిస్టులా యేర్పడి నప్పుడు పంటి కుదురు ఖాళీగా వుండడం మూలాన పన్ను పూర్తిగా బయటికి వచ్చేసిందనే భ్రమ కలుగవచ్చు అయితే పన్ను తీయించుకొన్న రోగి మరునాడు గాని రెండు రోజుల తర్వాతగాని మళ్ళీ తిరిగి డాక్టరు దగ్గరకు వస్తారు మాట్లాడేటప్పుడు శబ్దంలో మార్పులు రావడం




త్రాగిన నీరు లోనికి పోయి ముక్కు ద్వారంద్వారా ఆహార పదార్థాలు సైనస్‌లోనికి పోయి యిబ్బంది కలిగించడం జరుగుతుంది ఫిస్టులా యేర్పడినది లేనిదీ తెలుసుకోవడానికి చిన్న ప్రయోగం ద్వారా వీలవుతుంది ముక్కు రంధ్రాలను చిన్నగా మూసుకొని వూపిరి వదలడం వల్ల పంటి కుదురులో రక్తపు బుడగలు కన్పిస్తాయి దీనిద్వారా పంటి కుదురు నుంచి సైనస్‌కు మార్గం యేర్పడినట్లుగా

గుర్తించవచ్చు అయితే యీ పరిస్థితి పై పళ్ళు తీయించుకునే వారందరికి యేర్పడదు కష్టమయిన పళ్ళు తీసే సందర్భాలలో అవికూడ కొన్ని

పరిస్థితులలో మాత్రమే ఏర్పడుతుంది అందుచేత పై దవడలోని పళ్ళు తీయించుకునే వారందరు ఫిస్టులా అవుతుందని బయపడ వలసిన పనిలేదు

ఒక వేళ పన్ను తీసినప్పుడు వైద్యుడు ఫిస్టులా యేర్పడినట్లు గుర్తించలేని సందర్భాలలో రోగికి కలిగే అనుభవం వల్ల వెంటనే డాక్టరును సంప్రదించాల్సి వుంటుంది ఆలస్యం చేసినట్లయితే నోటిలో వుండే అనేక రకాలయిన బాక్టీరియాలు సైనసులోనికి ప్రవేశించి సైనసును వాధిగ్రస్తం చేయవచ్చును కనుక తొందరగా దంత వైద్యునికే చూపించినట్లయితే చిన్న శస్త్రచికిత్స ద్వారా రంధ్రాన్ని మూసివేస్తారు రంధ్రాన్ని స్థిరంగా మూసేవరకు కుదురుకు సరిపడినంతగా దూదిని పంటి కుదురులో వుంచుకొని గట్టిగా నొక్కి పట్టాలి ఇలా చేయడం వల్ల ఫిస్టులా ద్వారా సైనస్ వ్యాధి వ్యాప్తం కాకుండా వుంటుంది

–డాక్టర్ కె ఎల్ వి ప్రసాద్


సినీ నవ్వులు!
— గీత
యమధర్మరాజా! వీడు మహాపాపి! ఘనంగా శిక్షించండి!!
వీడిక్కి... వారం రోజులు కొత్తగా వచ్చే సినిమా లన్నీ రాత్రీ పగలూ చూపించండి!
ఆవు బొత్తిగా పాలుఇవ్వడం మానేసిందేం?
సంగీతం వింటే పాలు ఎక్కువగా యిస్తుందని.. ఆ రేడియో పెడుతు న్నారు' ఆ సినిమా పాటలు విని . అది అలా అయింది
అమ్మా అబ్బా నొప్పి
ఆ పాట నువ్వు మళ్ళీ పాడావంటే. నాలుక. చీరేస్తా!
ఇది మీరు రాసిన పాటేగా!
ఏదో ఎక్కడో నొప్పి
సినిమాల్లో అన్నిరకాల పాత్రలూ ధరించి . బాగా ఆర్జించి . చివర్లో కథ.స్క్రీన్ప్లే దర్శకత్వం. హీరో వేషం వేశాను! జనం మెచ్చి ఈ పాత్ర ఇచ్చారు.
హీరో అందరికీ నా కొడకా నా కొడకా అంటాడు అన్నా . అర్థం?
ఓ. షైతాన్ ఓ షైతాన్ అని.
ఓకే ఓకే.
సెన్సార్ ఆఫీసర్
నిర్మాత



మేగి టమేటో కెచప్
టమేటాల అసలైన పసందైన రుచి

తినుబండారాల రుచి పెంచుతుంది మరింత ఆనందం యిస్తుంది

మేగీవారి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన టమేటో కెచప్!

ఎర్రఎర్రగా ఉండే టమేటోల శుద్ధమైన, నిండైన, తాజా రుచిని మేగీవారు ఎంతో అద్భుతంగా మేళవించారు.

మేగి టమేటో కెచప్ రుచి అద్భుతమైనది, అసమానమైనది. కుటుంబంలోని అందరుకూడా యిష్టపడేది. శాండ్విచెస్, కోడిగుడ్లు, సమోసాలు, ఇడ్లీలు, దోస, పకోడీలు–ఒకటేమిటి, మేగీవారి రుచికరమైన కెచప్‌తో తింటే రెట్టింపు బాగుంటాయి.

మీరు కాస్త కారంకారంగా, ఘాటుఘాటుగా ఉండేవి యిష్టపడే మాటయితే, మేగీవారి హాట్ అండ్ స్వీట్ చిల్లీ సాస్ తీసుకోండి.


టమేటాలలో పచ్చిమిరపకాయలను కలిపితే వచ్చే కారంకారం, తీపితీపి రుచి.

మేగీ టమేటో కెచప్ మరియు మేగీ హాట్ అండ్ స్వీట్ టమేటో చిల్లీ సాస్!

రెండు గొప్ప సాస్‌లు వాటిని మీరు తప్పక తెచ్చుకోవాలనుకుంటారు.

వంటకాలకు మరింత రుచి మరింత ఆనందం యిచ్చే రెండు సాస్‌లు.

మేగీ సాస్



ఒకదాన్ని మించినది మరొకటి అన్ని వంటల రుచి పెంచుతాయి!

FSL 8850F



"కృష్ణగారడి"లో జయప్రద, పూర్ణిమ

నిర్మాతగా నరేష్

నటునిగా మన్ననలు పొందిన నరేష్ సమాజానికి ఉపయోగకరమైన చిత్రాలను నిర్మించి మంచి నిర్మాతగానూ అనిపించుకోవాలన్న ఆకాంక్షతో విక్టరీ ఫిలిమ్ సర్క్యూట్ అనే సంస్థను నెలకొల్పారు. "స్క్రిప్ట్ ఇదివరకే సిద్ధంగా ఉంది. సస్పెన్స్ చిత్రం. నేను ఇన్స్పెక్టర్ పాత్రను ధరిస్తాను. త్రినాధ్ అనే కొత్త నటుడ్ని, మరో కొత్త బాల నటుడ్ని పరిచయం చేస్తున్నాం. హీరోయిన్ నిర్ణయం త్వరలోనే జరుగుతుంది," అన్నారు నరేష్. ఈయన పరిచయం చేసే యువ దర్శకుడు సూర్యం గత ఆరేళ్ళుగా దాసరి నారాయణరావు వద్ద అసోసియేట్‌గా తర్ఫీదు పొందాడు. ఈ యువకుని తండ్రి పురాణం సుబ్రహ్మణ్యం లోగడ కొన్ని చిత్రాలు డైరెక్ట్ చేశారు. "రెండో చిత్రాన్ని విశాఖలో నిర్మిస్తాను. ఆ నగరం హీరోగా నా కెరీర్‌కు పరోక్షంగా ఎంతగానో తోడ్పడి ది అది కాక మా గురువు జ ద్యాలగారు

సినిమా విశేషాలు

— జి.వి.జి.

మా అమ్మ విజయనిర్మలగారి డైరెక్షన్‌లో నూ తదుపరి చిత్రాలను తీయాలని ఉంది," అన్నారు నరేష్.

"మేనమామ"లో చుక్కెదురు

స్త్రీ సేవా మందిరం దగ్గర లక్ష్మి (రజని) తల వంచుకుని స్కూటీకి వెళ్తోంది. ఇంతలో వేణు (నందమూరి కల్యాణ్ చక్రవర్తి) వచ్చి, ఆమె చెయ్యి పట్టుకున్నాడు. "కళ్ళు నెత్తి మీదికొచ్చాయా చూసీ చూడనట్టు పోతున్నావ్? ముందు నాకు సమాధానం చెప్పు!" అన్నాడు.

"ఇలా రోడ్డు మీద నిలబడి మాట్లాడ్డం నాకిష్టం లేదు లక్ష్మిచెయ్యి విడిపి చుకు ది

"ఏదీ? నా ముఖంలోకి చూసి చెప్పు?"

"చెప్పడంటా? మా అమ్మా, నాన్నా నన్ను బాగా చదువుకున్నవాడికి ఇవ్వాలని అనుకుంటున్నారు."

"వాళ్ళనుకుంటున్నారు సరే. నువ్వేమను కుంటున్నావ్!" అడిగాడు వేణు. కాని, లక్ష్మి ఏమీ సమాధానం చెప్పలేక తలదించుకునేసరికి "పద. అదేదో మీ అమ్మా నాన్న దగ్గరే తేల్చుకుందాం," అన్నాడు.

"ఏనా, ఆ ఇంటి గడప తొక్కొద్దన్న తర్వాత ఏ మొహం పెట్టుకుని మళ్ళీ అక్కడికొస్తావ్? మంచి మనిషికో మాట. మంచి గొడ్డుకో దెబ్బ- అన్నారు."

వేణు లక్ష్మి చెంప మీద ఛెళ్ళున కొట్టి, "నేను మంచి మనిషిని గనుక మాట కోసం ఇక్కడే ఆగిపోతున్నాను. నువ్వు మంచి గొడ్డువు గనుక నీకీ ఒక్క దెబ్బ చాలనుకుంటాను," అంటూ వడివడిగా బయలుదేరాడు.

లక్ష్మి కళ్ళు చెమ్మగిల్లాయి.

గోగినేని సాంబశివరావు నిర్మించే శివకృష్ణ మూవీస్ "మేనమామ" చిత్రా... దర్శకుడు

షూటింగ్ ముగిసిన 'మా ఇంటి మహాలక్ష్మి'

మహిళలను విశేషంగా ఆకర్షించే ఇతివృత్తం మొత్తం షూటింగ్ పూర్తయింది అన్నారు తాతినేని ప్రసాద్ ఈయన దర్శకత్వంలో శ్రీ ద్వారకా క్రియేషన్స్ అధినేత ద్వారకానాద్ బాబు నిర్మించిన పై చిత్రంలో మోహన్‌బాబు రాద జగ్గయ్య రాజ్యలక్ష్మి సుదాకర్ గొల్లపూడి హేమసుందర్ చిట్టిబాబుతో పాటు ఒక నాగుపాము కూడా పాల్గొన్నది కాశీ విశ్వనాద్ మాటలు రాశారు వేటూరి గితాలకు సత్యం స్వరకర్త సత్తిబాబు చాయ కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పంతో తాండవకృష్ణ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ సమర్పణ విజయలక్ష్మి

కృష్ణంరాజు, మోహన్‌బాబులతో "సర్దార్ ధర్మన్న"


సెప్టెంబర్ 16 నుంచి 20 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది హిందీ హిట్ చిత్రం గులామి మూలం అందులో దర్మేంద్ర పాత్రను కృష్ణంరాజు మిదున్ చక్రవర్తి పాత్రను మోహన్‌బాబు నసీరుద్దీన్ పాత్రను విష్ణువర్ధన్ స్మితాపాటిల్ రీనారాయ్ అనితారాజ్ పాత్రలను జయసుద రాదిక రజని దరిస్తున్నారు ఇంకా సత్యనారాయణ ప్రబాకరరెడ్డి గిరిబాబు, దేవదాసు కనకాల వేలు అనూరాద తక్కిన భూమికలు నిర్వహిస్తున్నారు తదుపరి షెడ్యూల్స్ అక్టోబర్ 11 నుంచి 20 నవంబర్ 10 నుంచి 25 వరకు జరుగుతాయి అన్నారు ఉషశ్రీ ఈయన స్క్రీన్‌ప్లే సమకూర్చి సమర్పించే సాయిప్రబా ప్రొడక్షన్స్ సర్దార్ దర్మన్న చిత్రానికి కె పి దత్తా కద, మోదుకూరి జాన్సన్ సంబాషణలు రాశారు వేటూరి జాన్సన్ రాజశ్రీ గితాలకు రాజన్ నాగేంద్ర స్వర పరిచారు సత్తిబాబు ఛాయ ఎం అప్పారావు- ఇ పి రెడ్డి సహకార దర్శకత్వం కె నరసింహారావు నిర్వహణ కె నాగేశ్వరరావు కూర్పుతో యలమంచిలి సాయిబాబు పి జె ప్రబాకరరెడ్డి నిర్మాతలు

త్వరలో విడుదలయ్యే దాగుడు మూతలు"

బంధుత్వమా- ప్రేమబంధమా అని సందిగ్ధంలో పడ్డ ఓ కన్నె జీవితంలోకి దిగంతాల అవలి నుంచి నెచ్చెలి ప్రేమ కోసం పరితపించే ఓ ప్రేమికుడు మరదలు పిల్లను మదిలోనే ఆరాదించే ఓ ప్రేమమూర్తి ప్రవేశిస్తారు వీరి మద్య అనూహ్యమైన మలుపులతో దోబూచులాడే రసవత్తరమైన కద అన్నారు రవీంద్రబాబు ఈయన దర్శకత్వంలో సత్యారెడ్డి ధాకూ రేచుక్క

అనంతరం నిర్మించిన జయలక్ష్మి అసోసియేట్స్‌వారి దాగుడు మూతలు చిత్రంలో బానుచందర్ శరత్‌బాబు సత్యనారాయణ నూతన్‌ప్రసాద్

సుదాకర్ శోబన పి ఆర్ వరలక్ష్మి నటించారు గణేశ్ పాత్రో మాటలు ఆత్రేయ పాటలు జె వి రాఘవులు సంగితం దివాకర్ చాయ తోట యాదు శిల్పం కె రామగోపాల్‌రెడ్డి కూర్పు) తెర వెనుక హంగులు



అక్టోబర్‌లో "ఉదయం"

కొత్త పోకడలతో సమస్యా చిత్రాలను రూపొందించి విజయవంతం చేయగలిగిన ప్రతిభాశాలి కోడి రామకృష్ణ అన్న విషయం అందరూ ఎరిగినదే. ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో రవికిరణ్ మూవీస్ వారి పై చిత్రాన్ని నిర్మించిన ద్వారంపూడి నరసారెడ్డి "నేటి సమకాలీన రాజకీయాలను ప్రతిబింబించే ఇతివృత్తం. ఒక్క ముక్కలో చెప్పాలంటే తూటాకు, ఓటుకు మధ్య జరిగే సంఘర్షణ. అక్టోబర్ రెండవ వారంలో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం." అన్నారు. ప్రజాసేవ చేసే డాక్టర్‌గా, ప్రజలలో చైతన్యం తీసుకువచ్చే మేయర్‌గా శారద అద్భుతంగా నటించిన ఈ చిత్రంలో భానుచందర్, శరత్‌బాబు, రాజేంద్రప్రసాద్, సుధాకర్, వీరభద్రరావు, రజని, దేవి, అనూరాధ, విలన్‌గా మాజీ మంత్రి శ్యామలరావు నటించారు. నగ్నముని కథకు ఎం.వి.ఎస్. హరనాథరావు మాటలు రాశారు. సి. నారాయణరెడ్డి, బందెల ఈశ్వరరావు గీతాలకు చంద్రశేఖర్ సంగీతం అదనపు ఆకర్షణ. విజయ్ ఛాయ, సురేష్ కూర్పు, రావూరి సహ దర్శకత్వం తోట యాదు శిల్పంతో హెచ్. ఎం. రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. "ప్రజలలో సాంఘిక చైతన్యం తీసుకురావాలనీ, ప్రధానమైన జాతిని జాగృత మొనర్చాలనీ ప్రబోధించే ఈ చిత్రం పతాక సన్నివేశాలను రాజమండ్రిలో షూట్ చేశాం," అన్నారు ఈ చిత్రాన్ని సమర్పించే టి. గోవిందరెడ్డి.





"జయం మనదే"లో శ్రీదేవి

"రణధీరుడు"

"అర్జున్ ఫైట్స్ ప్రేక్షకుల చేత ఈలలు వేయిస్తాయి. అక్టోబర్‌లో విడుదల చేస్తున్నాం," అన్నారు జి.వి.ఎస్. రాజు. ఈయన సమర్పించే నవభారత్ ఆర్ట్ మూవీస్ "రణధీరుడు"లో నళిని నాయిక. రాజశ్రీ రచన, ఇళయరాజా సంగీతం, జూడో రత్నం సాహసాలు, రామనారాయణ దర్శకత్వంతో వి. ప్రతాపరాజు నిర్మాత.

"ఏడడుగుల బంధం"లో జయసుధ, మోహన్‌బాబు




మా కొత్త అంతర్జాతీయ సూటింగుల సముదాయం
పాలియెస్టర్ వూల్.వర్స్టెడ్ మరియు పాలియెస్టర్ బ్లెండెడ్ సూటింగ్స్
సెజారి
కలెక్షన్స్ సూటింగులు
బొంబే డయింగ్
BD-139 TEL



ఇటీవల నెల్లూరులో నెప్జావారి ఆధ్వర్యంలో అక్కినేని జన్మదినోత్సవ సాంస్కృతిక ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలను ప్రారంభించిన అడిషినల్ జడ్జి శ్రీ వెంగళరెడ్డిని, నటరాజపూజ చేస్తున్న సినీనటి కుమారి ఆశాలతను, సినీనటి కుమారి అహల్య నుంచి బహుమతులు అందుకుంటున్న కుమారి కె. జయంతి (ఉత్తమ గాయని), వి భవాని (ఉత్తమ బాలనర్తకి) లను ఈ చిత్రాలలో చూడవచ్చు శ్రీ నెప్జా సుందరరామిరెడ్డిని కూడా ఈ చిత్రాలలో చూడవచ్చు.

లక్ష్మీ దీపక్ దర్శకత్వంలో చిరంజీవి "ధైర్యవంతుడు"

సెంటిమెంట్సును ప్లే చేయడంలో డైరెక్టర్ లక్ష్మి దీపక్ సిద్ధహస్తుడని పండంటి కాపురం, కార్తీక దీపం, గాంధీ పుట్టిన దేశం" లాంటి చిత్రాలు నిరూపించాయి ఇప్పుడీయన దర్శకత్వం నెఱపే దీపక్ రాజ్ పిక్చర్స్ "ధైర్యవంతుడు" చిత్రం సెప్టెంబర్ నెలాఖరుకు పూర్తయింది. **"తనను పెంచి పెద్ద చేసిన అన్నా వదినెలకు జీవితాంతం కృతజ్ఞుడిగా ఉండాలనుకున్న హీరో ఒక ప్రమాదానికి లోనై, గతాన్నంతా మర్చిపోతాడు. దాంతో కథ అనూహ్యమైన మలుపులు తిరుగుతుంది. చిరంజీవి విజృంభించడానికి అనువైన పాత్ర," అన్నారు లక్ష్మి దీపక్. ఈ చిత్రంలో విజయశాంతి, సితార, ప్రభాకరరెడ్డి, జయంతి, గొల్లపూడి, అల్లు రామలింగయ్య, వేలు, రమణమూర్తి, రావి కొండలరావు, చిలక రాధ, నవ నటుడు హరి పాల్గొన్నారు. మాటలను మద్దిపట్ల సూరి, మాధవి రాశారు సి. నారాయణరెడ్డి, గోపి గీతాలకు రమేష్ నాయుడు స్వరకర్త. సత్తిబాబు ఛాయ, మార్తాండ్ కూర్పు, శివసుబ్రహ్మణ్యం నృత్యాలు, సాంబశివరావు సాహసాలు, మోహన్- నరసయ్య ప్రొడక్షన్‌తో యాక్స్ వీరాస్వామి, రాందీపక్ నిర్మాతలు.**

"నెప్జా" నాటక కళాపరిషత్తు పోటీలు

నెల్లూరు ఫిలిం జర్నలిస్ట్సు అసోషియేషన్ ఆధ్వర్యాన 1986 సం జనవరి రెండవ వారంలో, "నెప్జా" నాటక కళాపరిషత్తు 22వ వార్షికోత్సవం జరుగుతుంది ఈ సందర్భంలో, నెల్లూరు టౌన్‌హాలులో భారియెత్తున నాటక, నాటిక, ఏక, బహు పాత్రాభినయ పోటీలు అఖిలభారత స్థాయిలో జరుపబడుతాయి. ప్రవాసాంధ్రులు సైతం ఈ పోటీలో పాల్గొనవచ్చు సినిమా నిర్మాతల, దర్శకుల, నటీనటుల, యితర సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించబడుతాయి దరఖాస్తులు నవంబరు 30వ తేదిలోగా చేరాలని కార్యదర్శి తెలియజేశారు వివరాలకు - కార్యదర్శి, "నెప్జా" నాటక కళాపరిషత్తు, నియర్ అనితాహాల్, నెల్లూరు - 524003కి రాయాలి

సినిమా

హీరోయిన్ పిల్ల "సూపర్ గర్ల్" వేషం వెయ్యాలని మహా ఉబలాట పడుతోందయ్యా! కాస్త కథ మార్పించు **డైరెటరూ!**



రెండవ షెడ్యూల్ పూర్తయిన రామోజీరావు చిత్రం 'మల్లె మొగ్గలు'

"రాజమండ్రి దరిదాపుల్లో వేమగిరి గుట్ట, రేడుపల్లె, కడియం, కుమారదేవం వద్ద ఔట్‌డోర్ షూటింగ్ జరిపాం గరగల తిరునాళ్ళలో ఓ భాగంగా గోదావరి ప్రాంతంలోని సాంప్రదాయ నృత్యం కోసం 5 నిమిషాల 12 సెకండ్ల మ్యూజిక్ బిట్‌ను రమేష్‌నాయుడు కంపోజ్ చేశారు కరుణశ్రీ గారి మూడు పద్యాలు కూడా ఉంటాయి పతాక సన్నివేశంలో 'రుక్మిణీ కల్యాణం ఒక హైలైట్ అని చెప్పొచ్చు సంగితానికి, చాయా గ్రహణానికి చక్కని అవకాశాలున్న చిత్రం రెండవ షెడ్యూల్ సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 13 వరకు జరిగింది చివరి షెడ్యూల్ నవంబర్ 1 నుంచి 10 రోజులపాటు జరుగుతుంది," అన్నారు అట్లూరి రామారావు ఈయన నిర్వహణలో వి మధుసూదనరావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే ఉషాకిరణ్ మూవీస్ 8వ చిత్రం 'మల్లె మొగ్గలు"లో శ్రావణ్, సాగరిక నాయకా నాయికలు నిర్మల, అన్నపూర్ణ, రవికుమార్, విజయ భాస్కరరెడ్డి, మహేష్, లక్ష్మి షా, మిఠాయి చిట్టి, చాముండేశ్వరి, సౌమ్య, చలపతిరావు, రామరాజు, కోటా శ్రీనివాసరావు ప్రభృత పాత కొత్తల మేలు నటవర్గం నవకాంత్ ఛాయ, వేటూరి గీతాలు, శేషు నృత్యాలు తెర వెనుక హంగులు. సి ఎస్. రావ్ కథ, మాటలు రాశారు "ఒక గ్రామంలోని మధురమైన కంఠం- భావుకత్వం గల ఓ పల్లెటూరి అబ్బాయికి, ఎదురింట్లో విరిసీ విరియని మల్లె మొగ్గ లాంటి భూస్వామి కూతురికీ మధ్య జరిగే స్వచ్ఛమైన ప్రేమ కథ," అన్నారు 63వ ఏట అడుగెట్టిన వి మధుసూదనరావు డైరెక్టరుగా ఇది ఆయన 63వ చిత్రం కావడం మరో విశేషం

ముద్దుల కృష్ణయ్య మొదటి షెడ్యూల్ ముగింపు


మన పల్లెల్లో మనకు కనిపించే వ్యక్తులే ఈ చిత్రంలో పాత్రలు ఒక కుటుంబంలోని ఓ సంఘటనను త్యాగం ఏ విధంగా సరిదిద్దిందో వివరించే ఇతివృత్తం ఇది రెండు మనసుల సంఘర్షణ సెప్టెంబర్ 7 8 తారీఖుల్లో హైదరాబాద్ రామకృష్ణా సినీ స్టుడియోస్‌లో షూట్ చేశాం సెప్టెంబర్ 16 నుంచి నెలాఖరు వరకు మద్రాసులో ఒక షెడ్యూల్ జరిగింది అక్టోబర్ 10 నుంచి నెలాఖరు నవంబర్ 20 నుంచి నెలాఖరువరకు జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తి చేసి వచ్చే జనవరిలో విడుదల చేస్తాం అన్నారు బారవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత ఎస్ గోపాలరెడ్డి ఈయన నిర్మించే పై చిత్రంలో బాలకృష్ణ విజయశాంతి రాధ గొల్లపూడి ఎస్ వరలక్ష్మి నిర్మల వై విజయ పొట్టి మణి జట్టు నరసింహం ఆదిగాగలవారు నటిస్తున్నారు గణేష్ పాత్రో మాటలు . నారాయణరెడ్డి పాటలు కె వి మహదేవన్ సంగీతం ఎ లక్ష్మణ్ ఛాయ కె రామలింగేశ్వరరావు శిల్పంతో కోడి రామకృష్ణ దర్శకుడు

కె ఎస్ ఆర్ దాస్ దర్శకత్వంలో ఖైదీ రాణి


క్రయిమ్ సస్పెన్స్ సెంటిమెంట్ యాక్షన్ మిళితమైన చిత్రం అక్టోబర్ 28 29 తేదీలలో పాటలు రికార్డ్ చేశాం నవంబర్ 15 నుంచి ఫిబ్రవరి 5లోగా షూటింగ్ పూర్తవుతుంది అన్నారు కె ఎస్ ఆర్ దాస్ ఈయన కథ స్క్రీన్‌ప్లే కూర్పు దర్శకత్వంలో పింజల ఆనందరావు సమర్పించే లక్ష్మి ఇంటర్నేషనల్ ఫిలిమ్స్ వారి పై చిత్రంలో జగ్గయ్య శరత్‌బాబు, శుభాకర్, రాజేష్, సుధాకర్, రవికిరణ్, కమలాకర్ సిల్క్‌స్మిత రాజ్యలక్ష్మి ప్రమీల అనూరాధ కాకినాడ శ్యామల కాంచన

పాత్రదారులు సత్యానంద్ మాటలు రాజశ్రీ పాటలు సత్యం సంగీతం శ్రీకాంత్ ఛాయ తార

నృత్యాలు రాజు సాహసాలు బంద్రెడ్డి నరసింహారావు సహ దర్శకత్వంతో లక్ష్మి నిర్మాత. □



మదరాసులో సెప్టెంబరు 29న జరిగిన "మహారాజా" శతదినోత్సవ వేడుక సందర్భంగా నటి రోజారమణికి మెమెంటో ని అందజేస్తున్న ప్రముఖ దర్శకుడు విశ్వనాథ్ చిత్ర నిర్మాత నరసింహారావు



ఫొటో ఎం ఎ మోహనరావు)

శ్రీమతి ఇందిరాగాంధి

ఇందిరాప్రియదర్శిని సంస్మరణ

పోయిన ఏడాది శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గాంధీ ప్రాణాలని బలిగొన్నది పంజాబు సమస్యే కొన్ని రోజుల కింద ఈ రాష్ట్రంలో మళ్లీ ఎన్నికలు జరిగాయి ఎన్నికల ముందు అకాలీదళం నాయకుడు హర్చంద్‌సింగ్ లోంగోవాల్‌ని సిక్కు దౌర్జన్యవాదులు ఒక సిక్కుల గురుద్వారాలోనే హత్య చేశారు జర్నయిల్‌సింగ్ భింద్రాన్‌వాలె తండ్రి బాబా జోగిందర్‌సింగ్ వర్గం అకాలీదళం ఎన్నికల విషయంలో హర్షం ప్రకటించలేదు ఈ వర్గం లోంగోవాల్ వర్గానికి వ్యతిరేకంగా ఉన్నదేనని వేరే చెప్పనక్కరలేదు శ్రీ సుర్జీత్‌సింగ్ బర్నాలా నాయకత్వం కింద అకాలీదళం 38 శాతం వోటుతో 73 శాతం స్థానాలు గెలుచుకుంది (స్థానాలు కూడా 73) కాంగ్రెసు (ఐ) పార్టీ ఈ ఎన్నికలలో మనస్ఫూర్తిగా పోటీ చెయ్యలేదన్న ఆరోపణలు లేదా వ్యాఖ్యలు వెలువడ్డాయి ఈ రాజకీయ పక్షానికి అకాలీదళం కన్నా సుమారు ముప్పాతిక శాతం వోటు మాత్రమే తక్కువగా వచ్చినప్పటికీ సుమారు 28 శాతం స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది(స్థానాలు 32)

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గతంలో జరిగిన ఎన్నికలలో ఎవరెవరికి ఎన్ని శాతాల వోటు లభించిందో గుర్తు చేసుకోవటం సముచితంగా ఉంటుంది పూర్తి వివరాలు ఆంధ్ర సచిత్ర వార పత్రిక జూన్ 21 27 జూలై 26-ఆగస్టు 1 సంచికలలో పడ్డాయి వాటి సారాంశమే ఈ కింది అంకెలు (అన్నీ శాసనసభ ఎన్నికల వివరాలే):

1952

పార్టీ	స్థానాలు	వోటు శాతం
కాంగ్రెసు	122	34 80
అకాలీదళ్	033	14 70
కమ్యూ పార్టీ	006	05 30
జనసంఘం	002	02 30
ఇతరులు	023	42 90

1962

కాం	090	43 80
అ ద	019	11 70
క పా	009	07 30
జ సం	008	09 35
ఇ	028	27 70

1967

కాం	048	37 4
అ ద (సంత్)	024	20 5
అ ద (మాస్టర్)	002	04.5
జ సం	009	09 4
క పా	005	04.4
క పా మా	003	03.3
ఇతరులు	013	23 1

పంజాబు హర్యానా రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఎన్నికలు ఇవి

1969

కాం	038	39.3
అ ద	043	29 6
క పా	003	04 5
క పా మా	002	03 1
జ సం	008	08 8
ఇతరులు	009	14 7

1969 కాంగ్రెసు చరిత్రలో అతిముఖ్యమయిన సంవత్సరం పాతకాంగ్రెసు పోయి శ్రీమతి ఇందిరాగాంధీ వ్యక్తిగత రాజకీయ పక్షం జన్మించిన సంవత్సరం అనవచ్చు

1977

కాం(ఐ)	17	34 1
జనతా	25	15 1
అ ద	58	31 4
క పా	07	06 1
క పా మా	08	03 5
ఇతరులు	02	09 6

ఇది జనతా (అంటే కాంగ్రెసు చీలిక వర్గం)తో జనసంఘం కలిసిన సంవత్సరం ఎన్నికలు అప్పుడూ అ ద కన్నా కాం (ఐ)కే ఎక్కువ శాతం వోటు పడింది

1980

కాం (ఐ)	63	45 2
జనతా	00	03 5
అ ద	37	27 0
క పా	09	06 5
క పా మా	05	04 1
భా జ పా	01	06 5
ఇతరులు	02	06 5

ఈ ఎన్నికలలో అ ద తో ఇతర పార్టీలు పొత్తు కుదుర్చుకున్నాయి

1985

కాం (ఐ)	32	36 8
జనతా	01	01
అ ద	73	37 54
క పా	01	04 (కన్నా కొంచెం ఎక్కువ)
క పా మా	00	02 (కన్నా కొంచెం ఎక్కువ)
బా జ పా	04	4 (కన్నా కొంచెం ఎక్కువ)

కొన్ని వివరాలు ఈ వ్యాసం రాసేప్పటికి రాలేదు!

కాంగ్రెసు గెలిచినా అకాలీదళ్ గెలిచినా పంజాబులో పెత్తనం సిక్కు మతం వారిదే రాష్ట్రీయ స్వయం సేవక సంఘం వారి వారపత్రిక ఆర్‌గనయిజర్ లో పంజాబు సంక్షోభం తీవ్రంగా ఉన్న కాలంలో పడిన ఒక అంశం ప్రకారం ఆ రాష్ట్రంలోని ప్రధానమయిన పదవులు 100 ఉంటే

జోతలివిగో

పేదవారింట దీపము బెట్టినావు
పేద గుండెలో దీపమై వెలిగినావు
పేదహృదినాదమే నీకు వేదమాయె
తల్లివమ్మ యిందిర! కల్పవల్లివమ్మ

నీ నడకలోన నవ్వుల వానలోన
చేతనమ్మును నింపెడి గొంతులోన
ప్రగతి రెక్కల పుష్పాలు పరిమళించు
పరిమళమ్మున మా యెద పరవశించు

కటిక చీకటి జీల్చెడి కాంతిధార!
నీదు అడుగులో అడుగేసి కదులుచున్న
భారతావని నినువీడి బ్రతుకగలద?
తల్లి లేనిచో బిడ్డడు తల్లడిలడ?

శాంత్యహింసలతో శ్వేత శాసనమును
దిక్కరించిన బాపూజి మక్కువైన
వారసత్వాని వీవు కృపాసముద్ర!
అందుకోవమ్మ యిందిర! వందనాలు

—లక్ష్మణ

చంద్రుడిలో నల్లమచ్చ

ఇంటింటి దీపాల నార్పిన
ఇంగ్లీషు దానవుని జలియన్‌వాలా
మానవత్వాన్ని మసి జేసిన
హిరోషిమా హింసాకాంత
గాంధీగార్ని మింగిన
గాడ్సే తుపాకి గుండు
మార్టిన్ లూథర్‌కింగ్‌ను బలిగొన్న
మనిషికి మనిషికి మధ్య అసమతలు
ఇందిరమ్మను హరించిన
అంధ మత విశ్వాస పిశాచం
పీడ కలలై
పెనుభూతాలై
చరిత్రను వెక్కిరిస్తూ
చువ్వలా మింటికెగిరి
చంద్రుడిలో నల్లమచ్చలా
కాలం గుండెలో
కరుడు గట్టినై

నీతి నియమాలన్న
నిర్బంధాలున్నా
నీలాపనిందలు
భరించలేని ప్రపంచం
మత్తు మందు తిన్నట్టు
మౌనంగా
మరణం – జననం
మామూలే నని
కనుపాపల్లో
కారుమబ్బులు తురుముకు
మనస్సులో చితలాంటి
మచ్చను మోస్తున్న
చంద్రుని వైపు
చూడ్డమే మానేసింది!

-ఏల్చూరి విజయరాఘవరావు

77 సిక్కుల చేతులలోనే ఉండేవి అయినా అకాలీదళ్‌కి సంతృప్తి లేదు

ఎన్నికలలో గెలవలేక వారు దౌర్జన్యాలు మొదలుపెట్టారంటే సత్యదూరం కాదు ఈ కాలంలోనే జర్నయిల్‌సింగ్ భింద్రాన్‌వాలే రాజకీయరంగంలోకి దిగాడు ఈయనకి మొదట్లో కాంగ్రెసు (ఐ) మద్దత్తు లేదా అనుగ్రహం ఉండేది.

ఇందిరా ప్రియదర్శిని సంస్మరణ

ధనితో ఈయన పెట్రేగిపోయాడు ఒక భస్మాసురుడుగా తయారయ్యాడు అమృతసర్ బంగారు గుడిని ఒక అకాలీ తీవ్రవాదుల కోటగా లేదా ఆయుధాల స్థావరంగా మార్చివేశాడు ఈయనకి శ్రీమతి ఇందిరాగాంధీ పట్ల తీవ్ర ద్వేషం కలిగింది ఈ ద్వేషాన్ని వ్యక్తం చేస్తూ ఆయన ఎన్నో ప్రకటనలు చేసేవారు.

సందేహించి, సందేహించి శ్రీమతి ఇందిరాగాంధీ అమృతసర్ గుడిలోని దౌర్జన్య వాదులని తొలగించడానికి నీలం నక్షత్రం పేర సైనిక చర్య తీసుకున్నారు. ఆమె చర్యని మెచ్చుకున్నవారు ఎందరో ఉంటే సిక్కులలో అధికంగా అసంతృప్తి కలిగింది ఒక హైందవ దేవాలయాన్ని కాని, ఒక మహమ్మదీయుల మసీదుని కాని ఆయుధ స్థావరంగా మార్చి ఉంటే, ప్రభుత్వంవారు ఏమి చేసినా ఇతర మతాలవారు ఏమనేవారు?

ఏది ఏమయితేనేమి, పంజాబులో పరిస్థితి అదుపు తప్పిపోయి గవర్నరు పాలన వచ్చింది సంక్షోభం క్రమంగా తీవ్రతరం అయిపోయింది చివరికి శ్రీమతి ఇందిరాగాంధీని ఆమె సిక్కు రక్షకభటులు తుపాకిలతో కాల్చి చంపివేశారు.

శ్రీమతి ఇందిరాగాంధీ వైఖరులనీ, ధోరణులనీ, విధానాలనీ విమర్శించినవారు సయితం నిరాయుధురాలయిన ఒక వృద్ధ వనితని మతోన్మాదులు తుపాకులతో కాల్చి చంపితే చలించిపోయారు.

ఆమె తమ తండ్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ స్థాయి కల రాజకీయవేత్త కాదు. తమ స్వంత ప్రయోజనాల కోసం కాంగ్రెసుపార్టీని చీల్చివేశారు. తమ ఎన్నికల కేసు పోయిందని దేశంలో అత్యవసర పరిస్థితి విధించారు. కామరాజనాడారు, మొరార్జీదేశాయి వంటి నాయకులకి ప్రచారం ద్వారా హాని కలిగించారు. ఆమెని తప్పు పట్టదలచుకున్నవారు ఇంకా కొన్ని వివరాలని చెప్పవచ్చు. కాని, ఆమెని విమర్శించిన, ఇంకా విమర్శిస్తున్న వారు ఎందరో ఆమె చేసిన పనులన్నిటినీ చేసి కూడా రాజకీయాలలో విఫలులయి తాము మడికట్టుకున్న వారిలాగ మాట్లాడటం విషాదకరంగా ఉంటుందని అనకతప్పదు.

పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఇటు వామపక్ష నినాదాలని వల్లించేవారినీ, అటు మహమ్మదీయ మతానికి చెందినవారినీ బాగా వాడుకున్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ కూడా అంతే. వారు ఈ ఉపాయాన్ని అనుసరించినందుకు విమర్శించినవారు ఎవరితో చేతులు కలుపలేదు? ద్రా. ము. క., శివసేన, అకాలీదళ్, జనసంఘం, జనతా, భా. జ. - ఇవన్నీ వివిధ సందర్భాలలో పరస్పరంగా పొత్తు కుదుర్చుకోలేదా?

శ్రీమతి ఇందిరాగాంధీ భారతదేశం రాజకీయాల స్థాయికి తగిన రాజకీయవాదే అనే వారు కొందరు ఇది నిజమే కావచ్చు కాని ఆమె ఒక వీరవనిత మహానాయకురాలు భారతదేశంలోని దళితవర్గాల వారి ప్రేమాభిమానాలని పొందిన వ్యక్తి.

—సూరి

పాడుబుద్ధి



కె.కె. రఘునందన

సిగిరెట్ కొసదాకా కాలి వేళ్ళు చురుక్కుమనేదాకా - ఏదో ఆలోచిస్తూనే వున్నాను చివరిదమ్ము లాగేసి మేదమించి దిగాను

అదే సమయంలో కాలింగ్ బజర్ మ్రోగింది ఏదో సమయంలో ఎవరో ఒకరు నాతో మాట్లాడ్డానికి వస్తూనే వుంటారు నాకెంత ఒంటరిగా గడపాలని అనిపిస్తుంటుందో - అంతకంతగా ఎవరో ఒకరు వస్తూంటారు

తలుపు తీసాను

నీలయ్య


ఆఫీసులో అటెండర్ మా అందరికన్నా వయస్సులో పెద్దవాడు అతనే! రేపో మాపో రిటైరైపోతాడు వినయంగా నడుచుకుంటాడు చెప్పిన పని తప్పకుండా క్షణాల్లో చేస్తాడు ఎవర్నీ పల్లెత్తి మాట్లాడని మనిషి


అయితే నీలయ్య ఎప్పుడూ నా దగ్గరికి ఈ సమయంలో రాలేదు

బాబూ! నమస్కారం! మీతో ఒక ముఖ్యమైన పనుండి వచ్చాను చెప్పమంటారా! అని సందేహంగా నా వంక చూసాడు

ఎమిటో చెప్పు! అన్నాను







'ఏంలేదు బాబూ! నా కటుంబం సంగతి తమరికి తెలుసు నాకొచ్చే జీతంలోనే మిగిల్చే మాటటుంచి యిప్పుడు దినం గడవటమే కష్టంగా వుంది అందులో నేటి ధరవరలిలావున్నాయో తమరికి తెలీన్దికాదు అందుకని తమర్ని ఓ సహాయం అడగాలని వచ్చాను ' అని ఆపాడు

'ఆపావెందుకు నీలయ్యా! నా దగ్గర నీకు చనువేగా' చెప్పు నాకు చేతనైనాది చేస్తానుగా' హామీ యిచ్చాకగాని నీలయ్య గొంతు పెగల్లేదు

'ఆ మాట చాలు బాబూ! నా మనసు సంతోషిస్తుంది నాకో కుర్రాడున్నాడు. పేరు హుస్సేన్. వాడు, పదిదాకా చదివి - నేను చదివిస్తానన[illegible] చదవకుండా అభిమాన సంఘాలనీ, స్నేహితులనీ చెప్పి పోరంబోకులా తయారైనాడు వాణ్ని దారిలో పెట్టాలంటే వాడి కాళ్లమీద వాణ్ని నిలబెట్టాలన్నదే ఆశ. దయచేసి తమరు యింటికాడ వాణ్ని పెట్టుకుని పని పాట చెప్పి ఓదారిలోకితెస్తే నా మనస్సు కుదుటపడుతుంది. తమరెలాగైనా ఈ మేలు చేయాలి" అని ప్రాధేయంగా అడిగాడు

ఒక్కక్షణం నేనాలో చనలో పడ్డాను

ఒంటరిగా-ఇంకా ఏ పెళ్ళి పెటాకులులేని నాకు యింటికి మనిషి అవసరం ఎందుకో బోధపడకపోయినా నీలయ్య అభ్యర్థన త్రోసిపుచ్చటానికి నా మనసు అంగీకరించలేదు

'నీలయ్యా' నాకిప్పుడు అంత అవసరం లేకపోయినా నిన్ను కాదనలేక మీ అబ్బాయిని పెట్టుకోడాన్కి నిశ్చయించుకున్నాను అయితే నా యింటికొచ్చిన మిత్రుల్ని, బంధువుల్ని ఆదరించడం కాఫీ గట్రా పెట్టివ్వటంలాంటి పనులు చేయాలి అని పనులు సవివరంగా చెప్పాను వాడికేంబాబూ! కొండమీద కోతిని తెమ్మన్నా తెస్తాడు సత్తువున్నవాడే! వాణ్ని కసిరినా, కొట్టినా మొత్తానికి దార్లో పెట్టాల్సిన బాధ్యత మీది" అని చెప్పి కృతజ్ఞతగా చూసాడు

"అయితే ఎప్పుడు పంపమంటారు? అడిగాడు

'నీయిష్టం '

పాడుబుద్ధి

రేపు మంచిది వుదయాన్నే పంపిస్తాను అని నాకు మరోసారి కృతజ్ఞత తెలిపి వెళ్లిపోయాడు నీలయ్య

ఏదో మంచి పని చేయబోతున్నానన్న తృప్తి మిగిలిందాక్షణం

ఎన్నో ఖర్చులు అనవసరంగా చేస్తున్నాం నాకు పనివాడి అవసరం లేకపోయినాసరే ఒకడ్ని ఆదుకోవటంవల్ల నష్టమేమి లేదనిపించింది నా దృష్టికి

★ ★ ★ ★

ఉదయంలేచి కాఫీ త్రాగుతూ పేపరు చూస్తుంటే కాలింగ్‌బెల్ మ్రోగింది

తలుపు తెరిచాను

ఎదురుగా పద్దెనిమిదేళ్ల కుర్రాడు

ఎవరన్నట్టు కనుబొమ్మలు ముడిచి చూసాను.

నేను నీలయ్య కొడుకుని నా పేరు హుస్సేన్ నాన్న పంపారు' అని లోపలికి అడుగుపెట్టాడు

పొడవుగా సన్నగా రివటలా వున్నాడు ఉంగరాల జుత్తు పొందికలేక చిందర వందరగా నుదుటి మీద పడి వుంది

నలుపైనా కళగానే వుంది ముఖం

నీలయ్య పోలికలు కొట్టొచ్చినట్టు ద్యోతకం అయినాయి అయితే నీలయ్యలాంటి తత్వమో కాదో తెల్సుకోవాల్సివుంది

రోజూ వుదయాన్నే పాలబూత్‌కి వెళ్లి పాలు తేవాలి తొమ్మిది గంటలకి హోటల్‌కెళ్లి క్యారేజి తేవాలి నా స్నేహితులెవరైనావస్తే వార్కి కావలసినవి చూడాలి అద్దె పుస్తకాల షాపుకెళ్లి పత్రికలు తేవాలి ఏ పనిలోనూ అవకతవకలు జరగకుండా చూసుకోవాలి" మొత్తం పనుల్ని ఏకరువుపెట్టాను,

అన్నింటికి బుర్రూపాడు వాడు

ఆ రోజు నుంచి హుస్సేన్ చేదోడు వాదోడుగా వుండసాగాడు

కొద్దికాలం గడిచిరది

ఒకరోజు హుస్సేన్ చిరుగు బట్టలు వేసుకొచ్చాడు జాలి వేసింది

'హుస్సేన్' అలా చిరుగు బట్టలు వేసుకొని రాకపోతే బట్టలు కుట్టించుకుంటానని అడగచ్చుగా!' అన్నాను వాడి అవతారం చూసి

మొహమాటపడ్డాడు వాడు

"నీకేం మొహమాటం అక్కర్లేదు! ఇదుగో ఈ వంద పట్టుకెళ్లి బట్టలు కుట్టించుకో" అని యిచ్చాను

మర్నాడు క్రొత్త బట్టలు కట్టుకుని పనిలోకొచ్చాడు హుస్సేన్ నావలన ఒక మనిషి మారినందుకు సంతోషించటం నావంతయింది

'హుస్సేన్' ఈ రోజు మా ఫ్రెండు ఒకతను వస్తాడు. నువ్వు రాత్రి ఎనిమిదింటిదాకా వుండాలి ఈ ట్రైనుకే వస్తాడు వాడు" అన్నాను.

నా మిత్రుడు లీలారావు నుండి ఉదయమే వుత్తరం అందింది ఈరోజే వస్తున్నట్టు వ్రాసాడు

లీలారావు, నేను చాలా కాలంగా మిత్రులం. మేమిద్దరం భీమునిపట్నంలో సమితి ఆఫీసులో ఒక్కసారే జాయిన్ అయినాం తర్వాత వాడికి భాగ్యనగరం బధిలీ అయిపోయింది నాకేమో ప్రమోషన్‌మీద నెల్లిమర్ల సమితి ఆఫీసుకి బదిలీ అయింది

విడిపోయిన మేం మళ్లా ఇంతకాలానికి కలుసుకోబోవటంతో నా హృదయంలో సంతోష కేతనం ఎగర సాగింది

సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో వచ్చాడు లీలారావు

కౌగలింతలు-పలకరింపులు అయినాయి

'ఈ కుర్రాడెవరు ప్రశ్నించాడు లీలారావు

అంతా చెప్పుకొచ్చాను

'అయితే ఈ రాత్రి నాకేం కావాలో అన్నీ ఏర్పాటు చేయించు అన్నాడు నవ్వుతూ- నా కళ్లలోకి సౌజ్ఞ చేస్తూ

లీలారావుకి మందు బాగా అలవాటు అది

మానమని ఎన్నిసార్లు పోరానో లెఖ్ఖలేదు అయినా వాడికదే సర్వస్వం అయిపోయింది భార్యనైనా వదులుకుంటా నంటాడేమో కాని మందు వదలనంటాడు హుస్సేన్‌చేత త్రిప్లక్స్ రమ్ బాటిల్-చికెన్ జాయింట్స్ ఎగ్ మసాలా సోడాలు దమ్సుఅప్‌లు వగైరాలు తెప్పించాను అవన్ని వాడి కొక్కడికే అంటే చూసిన వారెవరైనా నివ్వెరపోతారు

నేను మందు వాసనకే ముక్కు మూసుకొనే రకం కనుకే తీలారావు నన్ను ఎగతాళి చేస్తుంటాడు మందు కొట్టని నువ్వూ ఓ మనిషివాని

అయినా నవ్వేసి మౌనం వహిస్తాను

సార్! యిప్పటికే ఆలస్యం అయిపోయింది వెళ్లొస్తాసార్! చెప్పి హుస్సేన్ కదిలాడు

వాడు వెళ్ళిన ఒక అయిదు నిముషాలకి మేం మేడ దిగాం

అలా మి ఊరు చూపించకూడదూ! తీలారావు కోరాడు

మి హైదరాబాదంత సిటీ కాదుకదా! ఏం చూపించమంటావు! చంపావతి ఏరు తప్ప' అని బట్టలు వేసుకున్నాను

ఇంకా ఏడే అయిందికదా! అలా ఏటి ఒడ్డుకి వెళ్లి వచ్చాక అన్ని తాగేస్తాను అని తీలారావు ట్రిమ్‌గా తయారైనాడు

అరె నా క్రొత్త చెప్పులు యిందాకే యిక్కడ విడిచానే అయ్యో మొన్ననే అబీడ్స్‌లో కొన్నాను వంద రూపాయలు నిష్కారణంగా పోయినట్లే అని బాదగా నిట్టూర్చాడు తీలారావు

బాగా వెతికినా ప్రయోజనం లేకపోయింది

మనం యిద్దరం కాకుండా మరో వ్యక్తి ఎవరొచ్చారబ్బా ఆ అయిదు నిమిషాలక్రితం యిక్కడ్నించి మా హుస్సేనే బయటకు వెళ్లాడు గ్యారంటీగా వాడిపనే యిది వాళ్ళ-నాన్నెమో నీకు ఈ పోరంబోకుగాడ్ని తగిలించాడు ఇంతకాలం నమ్మకంగా వున్నాడుఇప్పుడేమో అవకాశం వచ్చింది గనుక నా చెప్పులు కొట్టేసాడు దొంగ రాస్కెల్! అయినా ఈ రోజుల్లో ఎవర్ని లక్ష్యపెట్టకూడదురా! తిన్నయింటివాసాలు లెఖ్ఖపెట్టే మనుషులు వీళ్ళు హుస్సేన్‌ని పనిమానిపించెయ్యి వెదవ వాడెలాగూ తీయలేదనే అంటాడు నమ్మకు ద్రోహి వెదవ తీలారావు చెప్పులు పోయాయన్న బాదతో చెడామడా తిట్టసాగాడు

తీలారావు మాటల్లో వాస్తవమే కనిపించింది నాకు

కారణం నీలయ్య మొదట చెప్పిన ప్రకారం హుస్సేన్ పోరంబోకు ఎందుకూ పనికిరాని వెధవ గాలికి తిరిగేవాడు వాడికి ఎటువంటి బుద్ధులైనా అబ్బివుంటాయి

అటువంటివాడు నన్ను నమ్మించటానికే ఇ ఇంతకాలం నెమ్మదిగా వున్నాడు అప్పుడు అవకాశంచూసి నా మిత్రుడికే ఎసరుపెట్టాడు

నా నిలువెల్లా హుస్సేన్‌పట్ల ద్వేషం ఏర్పడింది రేపెలాగైనా నీలయ్యని పిలిచి చెప్పి వీడ్ని పంపేయ్యాలి అలా పంపకపోతే యింకా ముందు ముందు ఎన్ని పాడుపనులు చేస్తాడో??

తీలారావుకి జరిగినది-నాకు అవమానంగా భావించాను

తలుపు తెరుచుకున్న చప్పుడైంది

ఇద్దరం అటువైపు చూసాం

హుస్సేన్!

వాడి చేతిలో తీలారావు చెప్పులు

విస్మయంగా చూస్తున్నాం

నేను మీతో చెప్పి వెళ్లిపోదామనుకుని గుమ్మం బయట అడుగుపెట్టానో లేదో- ఓ కుక్క క్రొత్త చెప్పులు నోట కరుచుకుపోవటం చూసాను వెంటనే పరిగెట్టాను ఒక చెప్పు కాలువలో పడేసింది మరోటి మరికొంచెం దూరంలో పడేసింది చెప్పులు తెంపేస్తే బాగుచేయించుకొచ్చాను' అని చేతిలో చెప్పులు క్రింద పెట్టాడు

నేను, తీలారావు హుస్సేన్‌వైపు చూస్తుండిపోయాం

చెప్పులు పోయేసరికి ఒకప్పుడు పోరంబోకులా తిరిగిన హుస్సేన్‌ది పాడుబుద్ధి అనుకున్నాను

కానీ-తీలారావు మాటల్తో నెల క్రితం నుండి నమ్మకంగా పని చేస్తున్న హుస్సేన్‌ని-క్షణాల్లో అనుమానించిన నాది పాడుబుద్ధి కాదూ!! □

సీరియల్

కాంచన సౌధం

రావినూతల సువర్ణాకన్నన్

(గతసంచిక తరువాయి)

అనుకున్నట్టే కల్పన విశ్వం హాస్పటల్లో చేరింది రాయుడుగారు అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు తరవాత కల్పనే ఎన్నో విధాల నచ్చ చెప్పి ఆయన్ని శాంత పరిచింది

ఆమె వచ్చిందగ్గర్నించి విశ్వానికి చాలా రిలీఫ్‌గా ఉంది చేతిలోని పని చేతిలోనే అందుకున్నట్టు చేస్తోంది కల్పన

వాళ్ళిద్దర్నీ చూసిన ఒకరిద్దరు పొరుగూరివాళ్ళు –

మీ ఇద్దరూ పెళ్ళాడి ఒకేచోట వుండిపోండమ్మా! అన్నారు కల్పనతో

బిత్తరపోయారిద్దరూ

డాక్టరుగారి పెళ్ళి కుదిరింది! కంగారుగా అంది కల్పన

అలాగా! మాకు తెలియక అన్నాం! ఏం అనుకోకండి! అన్నారు వాళ్ళు నొచ్చుకుంటూ

పల్లెటూరి వాళ్ళు ఇలాటివి తేలిగ్గా అనేస్తారు

మాట మార్చి విశ్వాన్ని మామూలు స్థితికి తెచ్చింది కల్పన

ఆమెకి అక్కడే హాయిగా ఉంది

మమత కూడా తోచనప్పుడల్లా హాస్పటల్‌కొచ్చేది ముగ్గురూ కలిసి ఎన్నో కబుర్లు చెప్పుకునేవారు

ఇప్పుడు వాళ్ళని చూసి –

అగర్భ శత్రువుల్లా మసిలిన రాయుడు చౌదరిగారి ఎల్లలేనా వీళ్ళు? అని ముక్కున వేలేసుకునేవారు

సాఫీగా పది రోజులు గడిచిపోయాయి

మంగి మామూలుగా తన పన్లు చేసుకుపోతోంది చేలో పన్లున్నప్పుడు చేసుకుంటోంది

ఆ రోజు తర్వాత వీరడి కంట ఆమె పడలేదు అతనూ ఆమెని పలకరించడానికి ప్రయత్నించలేదు

ఆ రోజు సాయంత్రం మంగి తల వంచుకుని చేలోంచి ఒంటరిగా వస్తోంది

జరిగిన కథ –5: పెద్దకామందు రాయుడిగారింట్లో పాలేరు వీరడు వీరడి భార్య మంగి వారి సంతానమయిన పోలిగాడికి జ్వరం వస్తే చౌదరి మేనల్లుడు డా విశ్వం వైద్యం చేస్తాడు విశ్వం కంపౌండరు దాసుని పనిలోంచి తొలగిస్తాడు మంగిని హాస్పటల్ తుడవడానికి మంచి నీళ్ళు తేవడానికి పనిలో పెట్టుకుంటాడు మమతకు బావ విశ్వం అంటే ప్రాణం దాసు డాక్టరుపై కోపంతో డాక్టరుకి మంగికి అక్రమ సంబంధం ఉందని వీరడితో చెపుతాడు మంగి వేరే ఇల్లు తీసుకుని కాపురం పెట్టగా వీరడు వచ్చి మంగిని మళ్లీ ఇంటికి రమ్మని పిలుస్తాడు మంగి రానంటే తన్నబోతాడు మంగి ఎదురు తిరుగుతుంది మమత గూడెపువాళ్ల దగ్గరికెళ్లి వారికి చదువు చెప్తానని చెబుతుంది మమత విశ్వంలకు ఒకరంటే ఒకరికి ఆరాధన రాయుడి కూతురు డా కల్పన కొన్ని రోజుల పాటు విశ్వానికి అసిస్టెంటుగా పనిచేస్తానని అడిగితే విశ్వం ఒప్పుకుంటాడు ఇది తెలిసిన చౌదరి ఆగ్రహం చెందుతాడు నర్సు రమ తనని పెళ్ళి చేసుకోమని దాసుని ఒత్తిడి చేస్తుంది

అప్పుడు కను చీకటి పడుతోంది

ఎదురుగా బాణాకర్ర అడ్డుపెట్టారెవరో

చివ్వున తలెత్తి చూసింది మంగి

ఎదురుగా వీరడు!

అతన్నక్కడ చూసి ఒణికిపోయింది మంగి

ఆమెని చూసి సన్నగా నవ్వాడతను

మంగి కళ్ళకి భర్తలా కనిపించలేదతను

తన ప్రాణాలు తీసికెళ్ళడాని కొచ్చిన యమధర్మరాజులా కనిపించాడు చేతిలోని బాణాకర్ర యమపాశంలా తోచింది

తేరుకున్న మంగి చటుక్కున కర్రని తప్పించుకుని వెళ్ళబోయింది

అగు! అరిచాడు వీరడు

అతని కళ్ళు ఎర్రగా ఉన్నాయి!

మంగి ఆగలేదు వేగంగా అడుగులేస్తోంది

నీకేసెప్పేది! అగు! మళ్ళీ అరిచాడతను

మంగి అతని మాట విననట్టు పరుగు ప్రారంభించింది అతనికి ఎచ్చి కోపం వచ్చింది

నయ్యాల! ఎక్కడికెల్తావే? చేతిలోని కర్రని బలంగా విసిరాడామె మీదికి

పెద్దగా అరుస్తూ కూలిపోయింది మంగి

ఇప్పుడు పోయే! ఎక్కడికెల్తావో! పిలన్నా నవ్వుతూ అన్నాడు వీరడు

సచ్చినోడా! ఎంత పన్జేశావ్‌రా! అంటూ మంగి శాపనార్థాలు మొదలు పెట్టింది

మా పెతివ్రత! శాపాలెడతంది! ఫకాల్న నవ్వాడతను

మంగి మాట్లాడలేదు బాదగా కాలుచూసుకుంటూ కూర్చుంది

ఏవే! నీ మీద మోజు తీరిపోయిందేటి? ఆ డాట్రుగోడికి చుట్ట వెలిగిస్తూ విలాసంగా అన్నాడు వీరడు

ఆర్నంటే కల్లు పేలిపోగలవ్! దిక్కులు చూస్తూ అంది మంగి ఆమెకి అక్కణ్ణించి ఎలా పారిపోవాలా? అన్న ఆలోచన నిలవనీయడం లేదు

ఓ లబ్బో! ఆడో సిరామసెందుడూ! నువ్వో సితమ్మోరివి! దూ! సిగు లేని జల్మలు! నోట్లోని చుట్టతీసి తుపుక్కున ఉమ్మేశాడు వీరడు

నాసంగతొదిలెయ్! ఆరు మాత్రం సిరామసెందుడే నువ్వు రావనాసురిడివి! వ్యంగ్యంగా అంది మంగి

శిరావ సెందుడు గాదే! శికిష్టుడు! ఎధైనా ఆడూ మాగొప్పోడే! నువ్వులాంటి మా కామందు గోరమ్మాయిని కూడా వల్లోకి లాగేసినాడు!

నయ్యాలి! మాబాబుగోరు ఊ అన్నేదుగానీ నేపోతే ఆడిపాటికి బూడిదై పొయ్యేవోడు! దర్పంగా అన్నాడు వీరడు

పక్కున నవ్వింది మంగి

అతనిలోని ఆవేశం కట్టలు తెంచుకుంది

ఎటే ఎందుకు నవ్వావ్ దగ్గరగా వచ్చి దాన్ని రెక్కపట్టి గుంజుతూ అన్నాడు

కామెర్ల రోక్కి లోకమంతా ఎచ్చగానే కనపడదంట! అందుకని! నిర్లక్ష్యంగా అంది మంగి



అంటే?

నీతో నాకు మాటేంటి ముందు నన్నెందుకాపావో సెప్పు! లోపల భయం తన్నుకొస్తున్నా పైకి బింకంగా అంది మంగి

పూలదండలేదా రని? హేళనగా అన్నాడు వీరడు

పూలదండలూ అయ్యో నా కెందుకులే! రేపు మీ కామందుగోరు గెలుస్తారంటగా? అరికెయ్యి! ఆ పూలదండలేటో! మెల్లగా లేస్తూ అంది

కాలింకా ఒకటే నెప్పిగా వుంది

అలాగే కుంటుకుంటూ నడుస్తోంది

విలాసంగా చూస్తున్నాడు వీరడు

ఓసారి బిక్కు బిక్కుమంటూ వెనక్కి తిరిగి చూసింది మంగి

ఊఁ! ఎల్లవే! ఎంతదూరం ఎల్తావో సూదారి! నాలుగడుగులు వేస్తూ అన్నాడతను

మంగికి ఇవాళ తన పని పడతాడని అర్థమై పోయింది ఒళ్ళంతా ముచ్చెమటలు పోస్తున్నాయి అలాగే కాలవగట్టంట నడుస్తోంది

హఠాత్తుగా కాలు పట్టుకుని-

అమ్మా! అంటూ కూలిపోయింది

బిత్తరపోయాడు వీరడు

మావా! పాముఁ! బాధగా కాలు చూసుకుంటూ అంది మంగి

వీరడు ఒక్క అంగలో ఆమె దగరికి పరిగెత్తుకొచ్చాడు భయంగా ఎక్కకి చూసింది మంగి

ఆమె పక్కనించి అరడుగుల నల్లతాచు నిగనిగలాడుతూ పాకి బోదెపక్కగా వున్న కలుగులోకి దూరిపోయింది

దాన్ని కొట్టాలన్న ఆలోచన కూడా లేకుండా అలా ప్రతిమలా చూస్తుండిపోయాడు వీరడు

మావాఁ బాధగా ఏడుస్తూ అంది మంగి

మంగి! చటుక్కున ఆమె పక్కనే కూలబడ్డాడు

మావాఁ! పాముఁ కాటేసినాది! ఏడుస్తూ కాలు చూపించింది మంగి

కాలి బొటన వేలి మీద గాయం!

రక్తం వస్తోంది

వీరడు గబాల్ని ఆమె కాలిని చేత్తో ఎట్టుకుని బొటనవేలి దగ్గరి గాయంలోంచి కొంత రక్తాన్ని నోటితో ఎల్చి వుమ్మేశాడు మంగి వారిస్తున్నా వినకుండా

మంగి అయోమయావస్థలో ఉండిపోయింది

చటుక్కున తలపాగా చించి కాలుదగర గట్టిగా కట్టి-

మంగి! తొరగా పద! డాక్టరుబాబు దెగ్గిరికి! అన్నాడు ఆదురాగా





కాంచనసౌధం

అంత బాధలోనూ వింతగా చూసింది మంగి

తొందరగా పదమంగి! డాక్టరుబాబుగారు ఇప్పుడు ఆస్పటాల్లోనే ఉంటారు! తొందరపెట్టాడతను

డాక్టరుబాబుగోరా?

అవును! బేగి పద! అంటూ గబాల్న ఆమెని లేవదీశాడు మంగి నీరసంగా లేచింది

కాల్నించి రక్తం ప్రవహిస్తోంది

మావాఁ! ఒళ్ళంతా తిమ్మిరి తిమ్మిరిగా వుంది కళ్ళు తిరుగుతున్నాయి! అంది మంగి

వీరడి మొహం పాలిపోయింది

మరేం పర్లేదు మంగి! అది మంచినాగాదు! వట్టి బురద పావుఁ! నేను సూసినాను! అయినా నువ్వు డాక్టరు బాబు గోరి కాడ మందు తీసుకుంటా వుండు! నే నెల్లి పావుఁతింకయ్య గోర్ని తీసుకొత్తాను! అంటూ మంగి వారిస్తున్నా వినకుండా ఆమెని బుజానేసుకుని పరుగులాంటి నడకతో హాస్పటల్ చేరుకున్నాడు

అతనికి తెలుసు మంగిని కరిచింది అక్షరాలా నాగుపామని!

అతను వచ్చిన పని వేరు!

చేసిన పని వేరు!

వచ్చింది మంగిని చావబాది ఆమెచేత–

జన్మలో ఇల్లొదిలి వెళ్ళనని ఆ డాక్టర్ మొహం చూడననీ చెప్పించాలని కాపుకాశాడు

జరిగింది మంగికి ప్రాణగండం!

పాము కాటేసిందని తెలియగానే ఆవిరైన అతని ప్రేమాభిమానాలు తిరిగి నీరై వర్షించాయి చిత్రంగా ఆమెని కాపాడుకోవాలని తహతహలాడి పోయాడు

మంగినాస్పత్రిలో చూసి–

అరె! ఈరిగా ఏవైందిరా? అంటూ వెంటబడ్డారు కొందరు సోకాలు మొదలుపెట్టారు

జరిగింది అందరికీ చెప్పాడతను

మంగి మాత్రం మాట పలుకు లేకుండా కళ్ళు మూసుకుని ఉండి పోయింది

ఏం జరిగింది? కంగారుగా అడిగింది కల్పన మంగి దగ్గరగా వస్తూ

దాదాపు ఏడుస్తూ విషయమంతా వివరంగా చెప్పాడు వీరడు

కల్పన కూడా కంగారు పడింది

అమ్మాయిగోరూ! తవఁరు సూత్తావుండండి ఈ లోగా నేనెల్లి పావుఁతింకయ్ గోర్నట్టుకొత్తాను! అంటూ మంగిని అక్కడ బల్లమీద పడుకోపెట్టి శరంలా దూసుకు పోయాడతను

అందరూ నిర్ఘాంత పోయారతన్ని చూసి

వీళ్ళిదరి మద్యనా ఇంత సఖ్యతెప్పట్నించి? అని ముక్కున వేలేసుకున్నారు కల్పన మంగిని లోపలికి చేర్పించింది

ఈ లోగా వీరడు బోరున ఏడుస్తూ తిరిగొచ్చాడు

ఏట్రా? ఏం జరిగింది? ఆదురాగా అన్నాడో ముసలతను

యంకయ్ గోరు ఊళ్ళోలేరంట మావాఁ! అంటూ భోరుమన్నాడు

నువ్వేం కంగారడమాకు! డాక్టరమ్మగోరు సూత్తారు! అంటూ అంతా అతనోదార్చారు

అయితే అందరికీ అనుమానమే మంగి బతుకుతుందా లేదా అని

వీరడూ!

గంభీర స్వరం వినిపించి తలెత్తి చూశాడు వీరడు

ఎదురుగా డాక్టర్ విశ్వం!

దణ్ణాలు బాబూ! మంగిని సూసినారా? ఆదురాగా అన్నాడు వీరడు

ఆ!

ఎలా వుంది బాబూ?

బతకడం కష్టం! ముభావంగా అన్నాడతను

బాబూ! అలా అనమాకండి బాబూ! ఎలాగైనా నా మంగిని బతికించండి బాబూ! నా సెర్మం ఒల్సి మీకు సెప్పులు కుట్టిత్తాను! అంటూ అమాంతం అతని కాళ్ళ మీద పడి పోయాడు వీరడు

నేను చెయ్యాల్సిందేం లేదు! ఆమెని కరిచింది నాగుపాము! నాలోపం లేకుండా శాయ శక్తులా ప్రయత్నించాను కానీ ఫలితం కనిపించడం లేదు! అందుకే ఏమైనా ఆమెతో మాట్లాడాలనుకుంటే వచ్చి మాట్లాడుకో! అన్నాడు విశ్వం

గబాల్న లోపలికెళ్ళాడు వీరడు


మంగి దాదాపు శవంలా పడుంది!


పోలిగాడు కూడా ఏడుస్తూ వచ్చాడు

కొడుకుని చూసే సరికి మరీ దుఃఖం వచ్చింది వీరడికి

అన్యాయంగా నిన్ను పొట్టనెట్టుకున్నానే మంగి! అంటూ ఆమె మీద పడిపోయాడు ఎచ్చొడిలా జుట్టు పీక్కున్నాడు

అతనికి లోకమంతా శూన్యంలా కనిపిస్తోంది కొడుక్కి తల్లిని దూరం





చేసిన కర్కోటకుడిగా తనని తాను నిందించుకున్నాడు

మంగిని పెళ్ళయిన దగ్గర్నించి ఎన్ని విధాల కాల్చుకుతిన్నది ఎంత ఘోరమైన మాటలన్నది కళ్ళముందు వికటాట్టహాసం చేస్తూ కనిపించాయి

అతని బాధని గ్రహించిన మంగి మెల్లగా కళ్ళు తెరిచి ఆయాస పడుతూనే –

మావా! అంది

మంగి! నన్ను సెమించే! నామూలానేనే నువ్వీ తితికొచ్చినాది! అంటూ ఎక్కెక్కి ఏడ్చాడు

ఊరుకో మావా! అంతా నారాత! అంది మంగి

నీ రాతకాదే! నారాత! ఇదిగో! ఈడి రాత! మంగి! నిన్నిడిసి నేను బతకలేనే! బేలగా అన్నాడు

మంగి అతనికేసి అబిమానంగా చూసింది

మావా! నేను నేనే పాపం సెయ్యనేదు మావా! అంది బాధగా

నాకు తెల్సే మంగి! ఆ దాసుగోడి మాట్నిని నీ వుసురు పోసుకున్నాను దేవుళ్ళాటి డాట్రు బాబుగోర్ని అనరాని మాట్లన్నానే అంతకు ముందు మాత్రం నిన్నేం సుకపెట్టానే కాల్చుకు తిన్నానుగదే మంగి! వలవల ఏడవడం మొదలు పెట్టాడు వీరడు

పోన్లే మావా! ఇప్పటికన్నా తెల్సుకున్నావ్!

ఏం నా బవే మంగి! అమ్మాయిగోరి దరవా అని అంతా తెల్సుకున్నాను ఎంటనే నీ దగ్గిరి కొచ్చి తప్పు ఒప్పుకుందారనుకున్నాను ఆ బాబుగోరెగ్గిరి కెల్లి కాల్లట్టుకుందారని కూడా అనుకున్నాను!

కానీ ఎదవ అబిమానం! అడ్డొచ్చిసనాదే! ఈ పాడు మొగదనం అందుకొప్పుకోనందే!

మంగి! నన్ను నన్నా బగవంతుడు కూడా సెమించడే! చేతుల్లో మొహం దాచుకున్నాడు

మరిప్పుడెందుకొచ్చినవ్!

నిన్నింటికి లాక్కెల్లాలని! నాలుగు తన్ని ఇంకెప్పుడూ ఇలో దల్నని కాల్లట్టించుకోవాలని! ఆ డాట్రు బాబేం తప్పు సెయ్యకపోయినా అరి మీద ఎందుకో కస పెరిగి పోనాదే మంగి! అయినా అయ్యేం మనసులో ఎట్టుకోకుండా మాటాడారు! కానీ ఏన్నాబం గుడిసెకి నేనే నువ్వు అంటించుకున్నాను

అతని మాటలకి చల్లగా నవ్వింది మంగి

ఇంక అవతలికెళ్ళు! పేషెంట్‌కి గాలి కావాలి! అంది కల్పన

ఏడుస్తున్న కొడుకుని తీసుకుని ఉసూరుమంటూ వరండాలో కెళ్ళి కూలబడాడు వీరడు

* * * * *

చిత్రంగా మంగి కోలుకుంది

వీరడు పొంగిపోయాడు

మంగి హాస్పటల్లో ఉన్న రెండు రోజులూ కొడుకుని కనిపెట్టుకుని వున్నాడు తాగుడు జోలికి పోనేలేదు

మంగిని డిశ్చార్జ్ చేస్తూ –

మంగి! ఎక్కడి కెళ్తావ్? నీ ఇంటికా వీరడింటికా? అంది కల్పన నవ్వుతూ

మంగి ఓరగా బర్తకేసి చూసింది

అమ్మాయిగోరూ! నా ఇంటికే కాదు మా ఇంటికే పోతాం! సిగ్గుగా అన్నాడు వీరడు

కానీ మళ్ళీ మంగి మీద

సచ్చినా సెయ్ సేసుకోను! నేను పూర్తిగా మారిపోనానమ్మాయిగోరూ! అంతెందుకు? మీరే సూస్తారుగా? నమ్మకంగా అన్నాడు వీరడు

ఏం మంగి? ఏమంటావ్? మంగికేసి చూసింది కల్పన

మావ తాగుడు మానేత్తే నవ్వింది మంగి

నీ మీదొట్టే మంగి! జీవితంలో తాగుడు జోలికి పోను! అన్నాడతను

సరే పద! అంది మంగి కొడుకు చెయ్యి పట్టుకుని

ఇదిగో! వీరా! జాగ్రత! మంగి చచ్చి బతికింది దాన్ని బాధ పెట్టకు! వెనకనించి హెచ్చరించింది కల్పన

తమరు డాట్రు బాబుగోరూ కల్సి నా మంగిని కాపాడారు మీ ఇద్దరి మీదా ఒట్టేసి సెప్తున్నాను మంగిని జాగర్తగా సూసుకుంటాను! వత్తా బాబుగోరూ! అంటూ మరోసారి ఇద్దరికి నమస్కరించి వెళ్ళిపోయాడు వీరడు

వాళ్ళు వెళ్ళగానే లోపలికెళ్ళి పడీపడీ నవ్వింది కల్పన విశ్వం కూడా ముసిముసిగా నవ్వాడు

కాంపౌండర్ నర్స్ వింతగా చూశారు వాళ్ళకేసి అయితే విశ్వంగానీ కల్పనగానీ–

మంగి ముళ్ళకంచెల్లోంబడి వెళ్తుంటే ఓ ఎసప్పెంకు బొటన వేలికి గుచ్చుకుని గాయమైందనీ అదే సమయంలో ఓ తాచుపాము దైవికంగా అక్కడ కనిపించేసరికి బర్త నుంచి తప్పించుకోవడానికి మంగి అది కరిచినట్లు చిన్న నాటకం ఆడిందనీ ఆ నాటకాన్ని నిజంగానే భావించి వీరడు తమ దగ్గరికి తీసుకొచ్చాడనీ లోపలికొచ్చాక మంగి విషయం తమకి చెప్తే వీరణ్ణి మార్చడానికి తాము కూడా ఆ నాటకంలో పాల్గొన్నారనీ చెప్పలేదు!

వాళ్ళకే కాదు ఆ రహస్యం ఎవరికీ చెప్పలేదు తమ నాటకం మూలంగా ఓ కుటుంబం బాగైనందుకు ఎంతో ఆనందించారు కూడా!

* * *

బావా! ఎదురుగా వచ్చింది మమత

ఏవిటమ్మాయ్? షేవ్ చేసుకుంటూ అన్నాడు విశ్వం

నేనొచ్చాను!

నువ్వుకాదు! గాలివానొచ్చింది!

అవునా మరి! ఉలక్కుండా పలక్కుండా అలాగే వుండిపోయావేమ్మా? బుంగమూతితో అంది మమత

ఉలక్కుండా వుండడమేవిటి చివురుటాకులా కంపించిపోతుంటేను భయంగా అన్నాడు విశ్వం

చ! నేను సీరియస్‌గా మాట్లాడుతున్నాను

సరే నేనూ సీరియస్‌గానే మాట్లాడుతున్నాను– చెప్పు! ఇంత పొద్దున్నే లేచావ్ ఏమిటీ విశేషం? బ్లేడ్ రేజర్ సరుతూ అన్నాడు

అంటే విశేషమేవిటో గుర్తే లేదన్నమాట? చిరుకోపంతో అంది మమత

క్షణం బుర్ర గోక్కున్నాడు విశ్వం

మమత మొహం చిన్నబోయింది

సారీ! నీకు గుర్తుంటుందనుకోవడం నాదే పొరపాటు! గిరుక్కున వెనక్కి తిరిగింది

గభాల్న ఆమె చెయ్యి పట్టుకున్నాడు విశ్వం వదులుగా అల్లిన బారెడు జడ చివర్ల నుంచి బొట్లు బొట్లుగా నీళ్ళు జారుతున్నాయి తలలోంచి షాంపూ వాసనొస్తోంది

అప్పుడు గుర్తొచ్చిందతనికి ఆరోజు మమత పుట్టినరోజని

సారీ డియర్! నేనసలే మతిమరుపు వెధవనని నీకు తెలుసుగా అ ఇప్పుడు చెప్తున్నాను చూడు

మెనీ హేపీ రిటర్న్ ఆఫ్ దిడే!! ఆమె చేతిని చిన్నగా నొక్కి ఆప్యాయంగా అన్నాడు

మమత –

థాంక్స్! అంది కొట్టినట్టు

హేపీ బర్తడే టూ యూ! పాటలా పాడాడు విశ్వం ఆమెని నవ్వించాలన్నట్టు అయినా మమత నవ్వలేదు

మమతకి పుట్టిన రోజు అన్నింటికన్నా పెద్ద పండగ! అందుకే అది ఎవరు నిర్లక్ష్యం చేసినా సహించదు! అందునా తనకి ప్రియాతి ప్రియమైన బావ ఆ సంగతి మర్చిపోతే కోపం రాకేం చేస్తుంది

కోపం పోలేదా?

నాకోపం ఎందుకు? చెయ్యి విదిలించుకుంది మమత

నిజమే! ఇప్పుడు పుట్టిన పాపాయికి కోపతాపాలేమిటి? దామ్మా దా! ఒక్క ముద్దివ్వు పాపా అంటూ గభాల్న ఆమె చెంపల్ని రెండు చేతుల్లోనూ ఇముడ్చుకుని ముఖానికి ముఖం చేర్చబోయాడు

అనుకోని ఈ పరిణామానికి బిత్తరపోయింది మమత చెంపల్లోకి వెచ్చని రక్తం ప్రసరించి ఆవిర్లు కమ్మాయి చెంపలు కందిపోయాయి


ఛ! వదులు! అంది చటుక్కున దూరం జరిగి అయితే అతని స్పర్శ ఎంతో హాయిగానూ మరెంతో మధురంగానూ తోచిందామెకి అతను రాసుకున్న ఆఫ్టర్‌షేవ్ లోషన్ సున్నితమైన వాసన ఆమెని కితకితలు పెట్టింది


అయినా ఆమె హద్దులు గుర్తొచ్చి అతనికి దూరంగా జరిగి

చ! ఏం పనిది? అంది చిరుకోపంగా

ఏం? తప్పేం వుంది ఇప్పుడే పుట్టిన పాపాయివి ఎంచక్కా ముద్దొచ్చావ్! అందుకే

ఛీ! ఛీ! సిగ్గు లేకపోతే సరి! అతని చూపులకి మరింత కందిపోయిన





మొహాన్ని రెండు చేతుల్లో దాచుకుంటూ అంది మమత

అల్లరి ఎల్లా మమతలోని నగును ఆరాధనగా చూస్తూండి పోయాడు విశ్వం

ఏయ్! ఏమిటా చూపు? దబాయించింది మమత

సర్లే తల్లీ! నీతో ఏది మాట్లాడినా తంటాయే! ఇవాళ తమ ప్రోగ్రాం ఏమిటి? అన్నాడు విశ్వం

అది! అలా అడుగు! చెప్తాను! ఇవాళ సాయంత్రం తమరు హాస్పటల్‌కి వెళ్ళక్కర్లేదు! సరియస్‌గా అంది మమత

అదేవిటి?

అదంతే! సాయంత్రం మనిద్దరం మన జీప్‌లోనో లేక తమ స్కూటర్ మీదో పట్నం వెళ్ళి ఎక్సర్ చూసి సరదాగా షాపింగ్‌కెళ్ళి కొన్ని బట్టలు కొని

స్టాప్! సినిమా అయేసరికి షాప్స్ మూసేస్తారు అందుకున్నాడు విశ్వం

అయితే ముందే కొందాం! అందుకే నువ్వు వెళ్ళొద్దు! ఆర్డర్ వేసింది మమత

అలాకాదు మమతా! ఓసారి వెళ్ళి వచ్చేస్తాను నువ్వు రెడీగా వుండు!

నథింగ్ డూయింగ్!

మా తల్లివి కదూ! బతిమాలాడు విశ్వం

ఓ కే కానీ పెంద్రాళే రావాలి!

తప్పకుండా!

సరే! అంటూ వెళ్ళిపోయింది మమత

*   *   *   *

విశ్వం వెళ్ళేసరికే వచ్చి వుంది కల్పన

గులాబీరంగు గద్వాల్ చీర మీద అదే రంగు జాకట్టు వేసింది చిన్న ముడివేసి ఓ గులాబీ తురిమింది

పచ్చని మెడలోని గొలుసు రంగులో కలిసి పోయినా పైట మీదున్న అరచేయంత లాకెట్ మిలమిలా మెరుస్తోంది చెవులకి చిన్న చిన్న రింగులు అంటి పెట్టుకున్నట్టున్నాయి చేతికి ఒకే ఒక బంగారు గాజు మరో చేతికి వాచ్ వుంది హుందాగా ఉంది

ఈ రోజు ఆమె అలంకరణలో ఏదో ప్రత్యేకత కనిపించింది విశ్వానికి

కల్పన అందంగా ఉంటుంది అనుకున్నాడు మామూలుగా

గుడ్‌మార్నింగ్ డాక్టర్! చిన్నగా నవ్వుతూ విష్ చేసిందామె

వెరీ గుడ్‌మార్నింగ్! తనూ నవ్వుతూ అన్నాడు విశ్వం

ఇవాళ మీరు తొందరగా వచ్చారు! అన్నాడు

అవును! నవ్వింది కల్పన

కల్పన నవ్వులో హాయి వుంది! అనుకున్నాడు విశ్వం

ఆ తరువాత ఇద్దరూ రొటీన్‌లో పడిపోయారు

పన్నెండు ఆ ప్రాంతాల్లో ఏదో డయేరియా కేసొస్తే ఓపెన్ మెథడ్ చేసి సెలైన్ ఎక్కించాడు విశ్వం

మళ్ళీ ఇంటికి వెళ్ళకపోతే మమత బాధపడుతుందని ఇంటికెళ్ళి భోంచేసి వచ్చాడు

వచ్చేటప్పుడు మళ్ళీ హెచ్చరించింది మమత పెంద్రాళే వచ్చెయ్యమని

అలాగే! రాకపోతే ఊరుకుంటావా? అంటూ వెళ్ళిపోయాడు

ఆ రావటం రావటం రెండు మూడు గంటలు బిజీగా ఉండిపోయాడు

పనంతా అయాక కల్పన విశ్వం ఫ్లాస్కులోని కాఫీ తాగుతూ కబుర్లలో పడ్డారు

కల్పన ఎప్పుడూ లేనంత ఉత్సాహంగా మాట్లాడుతోందా రోజు

ఆమె మాటల్లో పడిన విశ్వం తాత్కాలికంగా మమతకిచ్చిన మాట మర్చిపోయాడు

(ఇంకా ఉంది)

న్యాయం

భమిడి వెంకటేశ్వర్లు

దిగాలుగా యింట్లోకి అడుగుపెట్టాడు రమణమూర్తి. అతన్ని చూడగానే జగన్నాథంకు విషయం బోధపడింది. వెంటనే పలకరించేందుకు మనసంగీకరించలేదు. అందుకే పేపరు చదవసాగాడు. అయిదు నిముషాల తరువాత రమణమూర్తి ఆయన ముందుకు వచ్చి కూర్చున్నాడు. కిందవున్న పేపరులోని ఓ పేజీని తీసుకుని చదవబోయాడు.

ఇంతకీ యిల్లు దొరికిందా? ముందుగా జగన్నాథం అడిగాడు. రమణమూర్తి ఆయనకు ప్రస్తుతం అల్లుడు. అంతకుమించి మేనల్లుడు.

ఇళ్ళు లేకేం. అందుబాటులోనే లేవు. వెటకారం కోపం ధ్వనిస్తూ అన్నాడు రమణమూర్తి.

అతను జగన్నాథంకు మూడేళ్ళ క్రితం అల్లుడయ్యాడు. విశాఖపట్నం నుంచి హైదరాబాదు ట్రాన్సఫరు అవటంతో మకాం మారింది. ఇంటి కోసం తిరగటంతో మామయ్య యింట్లోనే వుంటున్నాడు యిరవై రోజుల నుంచి.

అసలు పెళ్ళితోటే సమస్యలు బయలుదేరుతాయి కాబోలు. విచారంగా అన్నాడు రమణమూర్తి.

పెళ్ళెం చేసేందిప్పుడు. హాయిగా పెళ్ళాం వచ్చింది. మీ అమ్మకు ముప్పయ్ వేలు కట్నం మిగిలింది. ఇంతకన్నా ఏంకావాలి! అయినా సమస్యలు యిబ్బందులు మనుమలకి రాకపోతే ఎవరికొస్తాయి? లోకంలో నువ్వు నేను మాత్రమే కాదుగా వున్నది! మనలాగ కోట్లమంది వున్నారు. ఇల్లు దొరకనంత మాత్రాన అలా బెంబేలు పడిపోవటమేనా? అల్లుడికి ధైర్యం చెప్పసాగాడు జగన్నాథం.

రెండు గదులకు నాలుగు వందలు కావాలిట. ఎలా అడుగుతున్నారో. ఇంతంత అద్దెలు యిచ్చుకుని ఎలా బతకాలి. ఏంతినాలి. న్యాయం వుండక్కర్లేదూ. నాలుకా తాడి పట్టా. చిరాకుపడ్డాడు అతను.

జగన్నాథం నవ్వేసాడు. రమణమూర్తికి బోధపడలేదు.

అవును నాయం ఎక్కడుంది. ఈ రోజుల్లో ఎందరికి ఆ మాట తెలుసు? విలువ గౌరవం ఎలా యిస్తున్నారు? బస్సులు రైళ్ళు సినిమాలు టిక్కెట్లు ధర పెంచుతున్నా ఎవరు మానేస్తున్నారు? నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకి పెరుగుతున్నా ఎవరైనా తినటం మానేస్తున్నారా? స్కూళ్ళల్లో డొనేషన్లు యివ్వటం లేదూ! వేలుకుమ్మరించి పెళ్ళిళ్ళు చేయటం లేదూ. కాబట్టి న్యాయం మన చేతల్లో వుంది. మాటల్లో లేదు. మనం సర్దుకు పోటంలో వుంది న్యాయం. రమణమూర్తికి జగన్నాథం ధోరణి అరం కావటం లేదు.

ఇప్పుడు న్యాయంకు ఏమయిందని చిరాకుపడ్డాడు అతను.

న్యాయం అదంలో చూసే ప్రతిబింబంలాటిది. నువ్వు చూసే దృష్టి ఉద్దేశం బట్టి ఆ మాటకు అరం నిలుస్తుంది. జగన్నాథం వివరించాడు.

ఇప్పటికీ రమణమూర్తికి అరంకాలేదు.

ఈ మాత్రం అరమయితే వ్యవస్థ యిలా ఎందుకు మారుతుంది! మనుమల్లో ఆలోచనలు వెర్రితలలు ఎందుకు కలుగుతాయి? ఉద్యోగాల కోసం చదువుతారు కాని దేవుడిచ్చిన తెలివితేటలని సక్రమంగా వుపయోగించుకోరు.

ఏమిటి మామయ్యా యీ సుత్తి. ఏపాయింటు గురించి చెప్తున్నావు? రమణమూర్తి జగన్నాథం మాటలకు అడ్డొచ్చాడు.

అదే వచ్చింది మీతో. చిన్న విషయం కూడా అర్థం చేసుకోలేరు. నీ పాయింటు గురించే. ఇళ్ళు అద్దెల గురించే.

అదికాదేమో. అనుమానం ప్రకటించాడు రమణమూర్తి.

నువ్వు ఎం ఏ ప్యాసయ్యావు. ఏం లాభం పొట్టకోస్తే అక్షరం రాదు. మీ అమ్మ చదివించింది. నువ్వు చదివేవు. యూనివర్సిటీ వాళ్ళు యిచ్చిన పేపర్లు అన్సరు చేయటంతో పాసయిపోయావు. ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నలకు నోటికొచ్చిన జవాబులు చెప్పావు. అదృష్టం పండింది. ఉద్యోగం వచ్చింది. ముప్పయ్‌వేలు కట్నం తీసుకుని నాకు అల్లుడివయిపోయావు. ఇందులో న్యాయం ఎంతుంది ఎక్కడుంది? జగన్నాదం సూటిగా అడిగాడు.

రమణమూర్తికి అహం దెబ్బ తింది. మాటకు ముందు కట్నం విషయం ఎందుకు ప్రస్తావిస్తావ్? నేనొక్కడినే కట్నం తీసుకుంటున్నానా? తీసుకుని వాళ్ళని చూపించు! నువ్విచ్చిన కట్నం నాకేం యివ్వలేదు మా అమ్మ. ఏం చేసిందో వెళ్ళి అడుగు. అన్నాడు తీవ్రంగా.

అల్లుడి వైపు చూసాడు జగన్నాథం. ఎవడో గడి తిన్నాడని నువ్వు గడ్డి తింటావా? ఎందరో పని చేయకుండా జీతం తీసుకుంటున్నారని నువ్వు కూడా అలాగే చేస్తావా? ఒకరు చేసిన తప్పు రెండోవాడు చేయాలని లేదు. ఆవేశంగా అన్నాడు ఆయన.

అయినా లక్క ఎడతల్లా వున్న రెండు గదులకు నాలుగు వందలు ఏమిటి మామయ్యా? మరోసారి అన్నాడు రమణమూర్తి.

నేనూ ఆ మాటే అంటున్నాను. నీకు ఏం అస్తి వుందని - ఏమాత్రం పెద ఉద్యోగివని ముప్పయి వేలు అడిగింది మీ అమ్మ? కాబట్టి నీకు న్యాయం కాకపోయినా అడిగిన పెద మనిషిలో న్యాయం వుంది!

మరి నువ్వెందుకు మూడు గదులకు మూడొందలే తీస్కుంటున్నావ్? నలుగురితో పాటే తీసుకోవచ్చు కదా! డబ్బు ఎవరికి అవసరం లేదు? రమణమూర్తి యీసారి సౌమ్యంగానే అన్నాడు.

జగన్నాథం న్యాయాన్ని గౌరవిస్తాడు. మాట్లాడుతాడు. ఎదుటి వాడి కష్టాల్లో ఆదుకుంటాడు. ఆయనింట్లో ఒకప్పుడు సుబ్బారావు అనే అతను అదె కుండేవాడు - రెండొందుల యాభై అదె యిస్తూ. అతనికో భార్య రెండేళ్ళ కొడుకు వున్నారు. పదిహేను వందల జీతం వస్తుంది. భార్య చాలా పొదుపుగా ఖర్చు చేస్తుంది. సుబ్బారావు ఓ ప్రభుత్వ కంపెనీలో ఉద్యోగం చేస్తాడు. ఆ కంపెనీ కాంటీనులో ఏభై పైసలకే భోజనం లభించటంతో అతను అక్కడే తింటాడు. రాత్రి మాత్రం యింట్లో తప్పదు కాబట్టి! ఆ కంపెనీకి ఆదివారం మధ్యాహ్నం సోమవారం సెలవు కావటంతో సుబ్బారావు ఆ మూడు పూటలు యింటికి తాళం వేసి స్నేహితుల యింటికో బంధువుల యింటికో వెళ్ళిపోతాడు - సతీసమేతంగా. పునర్దర్శనం మంగళవారం ఉదయం మాత్రమే. ఇలా చేయకపోతే ఎలాగో వుంటుంది ఆ దంపతులకు!

ఇంటి అద్దె ఇచ్చేప్పుడు గోల పెట్టేవాడు సుబ్బారావు. లోకంలో వున్న సమస్యలు బాధలు యిబ్బందులు తనకే వున్నట్లుగా మాట్లాడతాడు.

ఎదుటవాడు సత్యహరిశ్చంద్రుడుగా భావిస్తాడు జగన్నాదం. మీరు బాధపడకండి. అద్దెలో పాతిక రూపాయలు తగ్గించి యివ్వండి. అంతకన్నా తగ్గించటం నావల్ల కాదు. నేను అప్పు తెచ్చి వడీలు చెల్లిస్తున్నాను. నా పరిస్థితి కూడా అర్థం చేసుకోండి. అప్పటికే మిగిలిన వారికంటే వంద రూపాయలు తగ్గించే మీకు యిల్లు యిచ్చేను. ఇది గ్రహిస్తే చాలు. అన్నాడు.

థాంక్స్ చెప్పాడు సుబ్బారావు.

ఆ మినహాయింపు ఏడాదిపాటు కొనసాగింది

ఆ ఏడాదిలోనే అతను సోఫాసెట్టు గ్రైండరు వాషింగు మెషిను టేపు రికార్డరు టీ వీ ఎయిర్‌కూలరు కొనేసాడు

జగన్నాథం ఆశ్చర్యపోయాడు ఇవన్నీ ఎలా కొనగలిగారు! పది రూపాయల కరెంటు యిచ్చేందుకే మళ్ళీ నెల యిస్తాను అంటారు మీరు అన్నాడు ఆయన ఓ రోజు – సుబ్బారావు యిబ్బందులు తెలియటం వల్ల

జవాబు లేదు ముప్పయ్ రెండు పళ్ళు బయట పెట్టాడు సుబ్బారావు ఆ తరువాత జగన్నాథంకు సుబ్బారావు స్నేహితుల ద్వారా తెలిసిన విషయం – అతనికి సమస్యలు లేవని ధనవంతుడని బాంకు డిపాజిట్లు వున్నాయని అది తప్పించుకోటానికే వేషాలు వేస్తాడని

ఇలావుండగా ఓ రోజు చెప్పాడు సుబ్బారావు నాకు కంపెనీ క్వార్టరు అలాట్ చేసింది మళ్ళీ నెలలో ఖాళీచేస్తాను అని

మీ యిష్టం మీరు బాగుపడటం కంటే ఏం కావాలి అని మాత్రం అన్నాడు జగన్నాథం

సుబ్బారావు వెళ్ళిపోగానే ప్రస్తుతం వున్నవాళ్ళు అద్దె కొచ్చారు వాళ్ళకి అంతకే అద్దె కిచ్చాడు అదే వాటాకు మిగిలిన వాళ్ళు నాలుగు- అయిదు వందలు మధ్య అదె తీస్కుంటారు అయితే యీ విషయం అదె కుండే వాళ్ళకి తెలియకపోతే కదా అందుకే ఓ ఏభై పెంచి వుంటున్నారు

మామయ్యా పోనీ ఆ వాటా ఖాళీ చేయించి నాకే యిస్తే సరిపోదూ మాటల మధ్యలో అన్నాడు రమణమూర్తి

ఆ పనిమాత్రం నేను చేయను వాళ్ళంతట వాళ్ళు వెళ్ళాలి అద్దె పెంచటం నా కిష్టం వుండదు ఈ విషయాలు మీ అమ్మకు తెలుసు అయినా మేనల్లుడివయితే నా దగ్గరే వుండమనే వాడిని కాని నువ్వు అల్లుడు అయిపోయావు హోదా అంతస్థు పెరిగింది నీకు మరో విషయం అల్లుడిని యింట్లో పెట్టుకొంటే పంటికింద రాయిలాగే వుంటుంది పరిస్థితి నా యింట్లో వుండాల్సిన ఖర్మ నీకేమిటి? పదిహేనొందల జీతగాడివి ముప్పయ్ వేల కట్నం తీసుకున్నవాడివి నాలుగొందలు నీకు ఓ లెక్కా తలచుకుంటే ఎంతైనా యివ్వగలవు జగన్నాంధకి చాలా నిక్కచ్చిగా మాట్లాడే స్వభావం వుంది

పోతే ఓ పని చేస్తావా! అడిగాడు రమణమూర్తి

ఏం చేయాలన్నట్లు చూసాడు జగన్నాథం

ఏంలేదు నువ్వే నాకు యిల్లు చూపించు ఇంటి యజమానిగా నీకు అద్దె తగ్గించి చెప్తారు పైగా నీ కూతురు కూడా నీకు దగ్గర్లోనే వుంటుంది

ఆ పని నేను చేయలేను ఇప్పటికి పదిహేనేళ్ళు అద్దె యిళ్ళకోసం తిరిగాను ఇప్పుడు సొంత యిల్లు వుంచుకుని నీకోసం తిరగలేను

ఏమిటి మామయ్యా నేను నీ అల్లుడినే కదా? నువ్వు ముప్పయ్ వేలు తీసుకుని మరి అల్లుడివయ్యావు కట్నం తగ్గించుకోమని మీ అమ్మతో చెప్తే ఏమందో నీకు తెలియదా? జగన్నాథం ఉత్తరీయంతో కళ్ళు అదు కున్నాడు

రమణమూర్తి తల్లి జగన్నాథం యింట్లోనే పెరిగింది ఎస్సెల్సీ వరకూ చదువు చెప్పించి టీచరు ట్రయినింగులో చేర్పించాడు ఉద్యోగం కోసం ప్రయత్నించాడు అయిదొందలు కట్నం యిచ్చి పెళ్ళి చేసాడు సలంకు అయిదు వేలు సర్దాడు ఇల్లు కట్టేందుకు పదివేలు అప్పుగా యిచ్చాడు ఇంత చేసినా ఆమెకు తృప్తి – కృతజ్ఞత లేదు

ముప్పయ్ వేలు యిమ్మను వాడిని అని తండ్రి ద్వారా కబురు చేసింది

జగన్నాదంకు చెల్లెలుతో వియ్యం అందుకోవాలని వుండటంతో సరే అన్నాడు ఇప్పటికీ తన కొడుక్కి పైసంబంధం చేస వుండాల్సిందని ఆమె బాధిస్తూ వుంటుంది

న్యాయం అంటే ఏమిటి నీ ఉదేశంలో?

చటుక్కున అడిగాడు జగన్నాథం

రమణమూర్తికేం చెప్పాలో తోచలేదు

ఎన్నికల్లో నాయకులు వల్లించే వాగ్దానాలు చేయకపోవటం వారి దృష్టిలో న్యాయమా పదవులు హోదాల కోసం అడ్డదారులు తొక్కేవారిలో న్యాయం వుందనా పరీక్షల్లో దొంగతనంగా పేపర్లు సంపాదించి కాపీలు కొట్టే వాళ్ళల్లో న్యాయం వుందా కన్న ఎల్లలకు పాలు యివ్వకుండా స్తనాల ఆకృతి పెంచుకునేందుకు డబ్బా పాలు అలవాటు చేసే తల్లులు భర్తల పక్కల్లో వాలటం న్యాయమా లంచాలు పట్టే



శవఘోష

బ్రతికిన రోజుల సమాజ కల్పిత
భూర్యసమానత లెన్నో చూశాం
రోషసముద్భవ భావ హయమ్ముల
నాయస శృంఖలతో కట్టేశాం
అగ్రహగజముల హృదంతరాళము
ఘన తిమిరాంధువు నందున త్రోశాం
హృత్కుద్యమ్ముల నెత్రు నరాతో
పీడిత మానవ గాధలు వ్రాశాం
మా బ్రతుకు ముగిసింది మా క్రోధ మిగిలింది
నివురు గప్పిన నిప్పు చెలరేగి మండింది
మా ఓర్పు నగ్గిల్లి మంటలో గలిసింది
మా మనసు భుజగమై బుసలు గొట్టింది
అవండి మమ్ములను ఎరికొలది కాల్చుడం
అవండి వివిధ రీతుల మమ్ము పూడ్చుడం
శ్రీగంధ భూరుహము ఖండముల కొందరిని
చింత మ్రానుల పేళ్ల చితి గూర్చి కొందరిని
ఎండి ఎండని పచ్చి పిడకలన్ కొందరిని
మండి మండని ముండ్ల కంపలన్ కొందరిని
గొప్ప వారల చితుల కాలి మిగులుగ నున్న
చిదుగు బొదుగులు కూర్చి చితిపేర్చి కొందరిని
మీరేల మమునట్లు దహనమ్ము చెయ్యాలి
మేమేల మీ యెడల సహనమ్ము చూపాలి
నవధాన్య నవరత్నముల జల్లి కట్టించు
పాలరాతి సమాధు శిలలనో కొందరికి
చాలి చాలని గుంతలో బూర్చు జంబుకము
బయట లాగెడు దుర తెందుకో కొందరికి
మీరేల మమునట్లు ఖననమ్ము చెయ్యాలి
మేమేల మీ యెడల గౌరవము చూపాలి

వల్లకాటును నైన సమత వర్థిల్లాలి
చెల్లరాదిచ్చోట రాజు పేదా తేడ
అవండి అందరిని ఒకరీతి పూడ్చండి
అవండి అందరిని ఒకరీతి కాల్చండి
కాల్చాక పూడ్చాక ప్రేతమ్ములే తాము
ప్రేతమ్ము లయ్యాక లేదు మాకే కొరత
తిండితో పని లేదు గుడ్డతో పని లేదు
కొంపతో పని లేదు మా రాజ్యసీమలో
మా సంఖ్య మా బలము మా తరో మహిమమ్ము
మా బృంద భావమ్ము నిరుపమానమ్ము
పంచత్వమొందాక పంచభూతప్రాప్తి
ఈ మహా సృష్టిలో లీనమౌతాము
బ్రతికినప్పుడు మేము మీ మధ్య నలిగాము
ప్రేతమ్ములయి యిపుడు మీపైని అలిగాము
అలిగి మానవు పైని ధ్వజము నెత్తెదము
అక్రమమ్ముల గాంచి నెత్తి మొత్తెదము
అప్పుడప్పుడు సృష్టి కనులెఱ్ఱ జేస్తుంది
క్షామమ్ము వర్షమ్ము భూకంప మంటుంది
నది పొంగు ఉప్పెనలు విషవాయువంటుంది
మానవుని మానవుడె వధియింప జేస్తుంది
మాకు జరిగిన ఘోర బహుదుర్నయాలకు
మానవుని పై వేయు ప్రతిఘాతమంటుంది
భూమాత విచ్చునొ ఒడిలోన కలిశాక
చితివహ్ని శిఖలందు సతభస్మమయ్యాక
మీకు మాకేలాంటి సంబంధమే లేదు
ప్రేత సంఘము జేరి మీ పైన చలపట్టి
మీ దొక్కలం చీల్చి డోలు కడతాము
మీ తోలు తీస్తాము భరతమ్ము పడతాము
ఇకనైన తెలుసుకో మానవుడ! మా సత్తె
కవడ్దార్ జాగ్రత! కవడ్దార్ జాగ్రత్త!
నరులార! మీ యెడల మమతనివ్వండి
శ్మశానికానిమ సమత జూపండి
అనుచు శవములు లేచి ఘోషించినాయి
నరులిల్ల భీతిల్ల గర్జించినాయి

—కనమలూరు వెంకట శివయ్య

న్యాయం

ఉద్యోగుల్లో న్యాయం వుందా హక్కుల కోసం పోరాడేవాళ్ళు బాధ్యతను మరిచిపోవటంలో న్యాయం వుందా కట్నం కానుకలు లాంఛనాల కోసం పీడించే తల్లిదండ్రుల్లో న్యాయం వుందా

కాని వేలు ఖర్చుపెట్టి స్థలంకొని బోలెడు ఖర్చుచేసి యిల్లుగట్టి- కరెంటు నీరు డ్రైనేజీ మునిసిపాలిటీ వాళ్ళతో పనులు అయ్యేందుకు అడుగడుగునా ముడుపులు చెల్లిస్తూ- ఓ యిల్లు కడితే లెక్క ప్రకారం న్యాయం ప్రకారం అద్దె అడిగితే మాత్రం అన్యాయం కాబోలు!

ఓ లక్ష యింటిమీద పెట్టేబదులు బాంకులో దాచుకుంటే నిశ్చింతగా వచ్చే రాబడి యింటి అద్దెకన్నా ఎక్కువేనేమో!

అయితే సొంత యిల్లు అనే తృప్తి ధీమా అంతకన్నా ఏమి యివ్వలేనిది బహుశా అదేనేమో

అందుకే కాబోలు తెలివైన వాళ్ళు అదె కుంటే తెలివి లేనివాళ్ళు ఇల్లు కడతారన్న సంగతి వెలుగులోకి వచ్చింది!

న్యాయం అంటే అన్యాయం కానిది చెప్పాడు రమణమూర్తి

నామాట విని రామకృష్ణాపురంలో వున్న మీ యింటి స్థలంలో చిన్న యిల్లు కట్టుకుని మీ అమ్మకు ఉత్తరం రాయి హాయిగా నువ్వైనా వుండచ్చు సలహా చెప్పాడు జగన్నాథం

ఇల్లు కట్టటమా ఈ రోజుల్లోనా? ఆశ్చర్యపోయాడు రమణమూర్తి

మరేం చేస్తారేమిటి దాన్ని?

అన్నట్టు మరిచి పోయాను ఆ స్థలం అమ్మేయమని అమ్మ ఉత్తరం రాసింది జేబులో నుంచి ఉత్తరం తీస్తూ చెప్పాడు అల్లుడు

ఎందుకని అయినా మీ అన్నయ్య కట్నంతో స్థలం కొంది నీ కట్నంతో యిల్లు కట్టమని చెప్పు వెటకారంగా అన్నాడాయన

మామయ్యా ఎన్నిసార్లు అలా కట్నం మాట ఉచ్చరిస్తావు చెప్పాగా ఆ కట్నంలో మా వాళ్ళు ఏమి నాకు యివ్వలేదని

అదేనోయ్ రాజకీయం అంటే తమకేమి తెలియదని పెద్ద వాళ్ళ నష్టం పెట్టుకుని యువకులు ఆడే చదరంగం ఇంతకీ ఏమాత్రం కావాలంటోంది మీ అమ్మ?

ముప్ఫయి వేలు!

జగన్నాథం భళ్ళున నవ్వాడు రమణమూర్తి ఆశ్చర్యంగా మామయ్య వైపు చూశాడు

లేకపోతే ఏమిట్రా ఆరేళ్ళ క్రితం ఎనిమిది వేలు పెట్టుబడికి యిప్పుడు ముప్ఫయి వేలు అడుగుతోందా మీ అమ్మ! ఆశకు అంతు వుండద్దూ

ఇది ఆశ ఎలా అవుతుంది మామయ్యా అక్కడ అదే రేటు వుందిట రమణమూర్తి సమరించాడు మరోసారి నవ్వాడు జగన్నాథం

సెంటర్లో వుండి అన్ని సదుపాయాలున్న యింటికి నాలుగు వందలు ఎక్కువంటున్నావు ఊరికి వెలివేయబడి ఏ సౌకర్యం లేని కాళీ స్థలానికి ముప్ఫయి వేలు కావాలా? ఇదేనా న్యాయం?


రమణమూర్తి ఆలోచిస్తున్నాడు

తన వస్తువే విలువైనదని ప్రతివాడు భావించటంలో తప్పు లేదు కాని దానికీ ఓ పరిమితి అంటూ వుంటుంది ప్రతి విషయాన్ని వ్యాపార దృష్టితో ఆలోచించటం తప్పు అడదాన్ని మగవాడిని ఒకే విధంగా పుట్టించిన దేవుడుని మనం లెక్క చేయకుండా మగవాడికి ఓ రేటు సృష్టించి దాన్ని పెంచుకు పోతున్న వ్యవస్థ యిది! జగన్నాథం తన అభిప్రాయాన్ని మరోసారి వివరించాడు

ఇంతకీ ఏం చేయమంటావు మామయ్యా! ఆ యిల్లు తీసుకో మంటావా? అడిగాడు రమణమూర్తి అర్ధం కానట్టు

చెప్పవలసింది చెప్పాను నేను ఆలోచించుకోవలసింది నిర్ణయం తీసుకోవలసింది నువ్వు చెప్పాడాయన

తన తల్లి పెళ్ళి విషయంలో ప్రవర్తించిన తీరుకు జగన్నాథం వ్యవస్థ మీద వ్యాఖ్యానించిన ధోరణికి సిగ్గు పడుతూ యింటి కోసం బయలుదేరాడు రమణమూర్తి □


-శేఖర్
అట్లతద్ది......!
బత్తుల
ఆశ్చర్యంగా వుందే ఈ రోజు అట్లు చాలా మందంగా వుంది ?
హోమ్లీ విలాస్
అట్లతద్దికని ఇంట్లో వేసినవి మిగిలిపోతే ఇక్కడకు పంపారు సార్...
నే చేసిన అట్లు ఎలా ఉన్నాయంటే ఏం మాట్లాడకుండా వెళ్తారే!? ఇవిగోండి మీతో పాటు తీసుకుపోండి!!
అట్లతద్ది అయితేనే మాత్రం ఆఫీస్‌కి గోరింటాకు పెట్టుకొచ్చి అన్నీ తప్పులు కొట్టేస్తే ఎలా తల్లీ ?!!
చేతులకు గోరింటాకు పెట్టుకున్నానంటూ వంట చేయించుకున్నావ్! కాళ్ళకి కూడా పెట్టుకుని ఇలా నా ప్రాణం తీయడం నీకు భావ్యం కాదే!!
సంతోషిస్తున్నారు! మీరూహించినట్టు అట్లేం కాదు నే ఉయ్యాల ఊగడానికి !!
ఉయ్యాల జోరికెళ్ళకే తాడు తెగి క్రింద పడ్డావంటే విన్నావా??
తాడు తెగలేదే! చెట్టే కూలింది!!
Bathula

సీరియల్



ప్రతిభ

డాక్టర్ ముదిగొండ శివప్రసాద్

(గతసంచిక తరువాయి)

ఆవి ప్రతిబ చిన్ననాటి రోజులు అప్పుడామె పేరు ప్రతిబ కాదు సరళ ఈమె తల్లిదండ్రులెవరో తెలియదు బెంగుళూరులోని ఒక అనాదాశ్రమంలో పెరుగుతుండేది ఇలా వుండగా ఒకనాడు నాట్యాచార్యుడైన గురుపాదస్వామి అనాథాశ్రమానికి వచ్చి ప్రిన్సిపాల్‌తో ఇలా అన్నాడు –

మీ వద సరళ అనే అమ్మాయి ఉంది కదా! ఆమెను నేను తీసుకపోయి గొప్ప నర్తకిగా తీర్చిదిది సమాజం ముందు నిలబెడ్తాను ఆమెను మీ కబ్యంతరం లేకపోతే నా కప్పగించండి

ప్రిన్సిపాలుకు గురుపాదస్వామి చాల కాలం నుండి తెలుసు అతడు గొప్ప నాట్యాచార్యుడు అఖిల బారత సాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన వాడు

మీ అంతట మీరు స్వయంగా వచ్చి అబ్యరిస్తే ఇవ్వడానికి నాకేం అభ్యంతరం లేదు తప్పకుండా మీరామెను గొప్ప కళాకారిణిగా తీర్చి దిదాలి అన్నాడు ప్రిన్సిపాల్

ఈవిధంగా సరళను గురుపాదస్వామి తన వెంట తీసుకెళ్ళాడు

గురుపాదస్వామికి ఈ రకమైన సంకల్పం ఎందుకు కలిగింది?

ఏమో చెప్పలేను కొందరు చెప్పిన దానిని బట్టి ఎవరో ఒకామె పెద మొత్తాన్ని గురుపాదస్వామికి ఇచ్చినట్లు సరళను పెంచి పెద చేస విద్యాబుద్ధులు నేర్పించి నాట్య శిక్షణలో అంతర్జాతీయ ఖ్యాతి పొందేలా చేయమని కోరినట్లు విన్నాము ఆమె సరళకు ఏమవుతుందో ఎవరికీ తెలియదు తల్లి అని కొందరంటారు తల్లి అయితే అంత రహస్యంగా ఉందవలసిన అవసరం ఏం కలిగింది? అదొక అపరిష్కృతమైన సమస్య ఏమైనప్పటికి నేనా వివరాల లోపలికి వెళ్ళడం లేదు గురుపాదస్వామి సరళను తీసుకెళ్ళి తన దగ్గరే ఉంచుకున్నాడు – అన్నం పెట్టాడు– బట్టలు కుట్టించాడు ఆమెకు నాట్య శిక్షణ నేర్పించడం మొదలెట్టాడు గురువులకు సామాన్యంగా శిష్యులందరి మీద సమానమైన వాత్సల్యమే వుంటుంది కాని కొందరు అబిమాన శిష్యులుంటారు ద్రోణునికి– అర్జునుని అట్ల వారికి తమ సర్వ శాస్త్ర రహస్యాల్ని ధారపోస్తారు ఆ విధంగా గురుపాదస్వామికి సరళమీద అంతులేని అబిమానం ఏర్పడింది ఆమెకు తన సమస్త శాస్త్ర రహస్యాలు బోధించి సర్వ విద్యా పారంగతురాలిని చేశాడు అంతేకాదు అభినయానికి అవసరమైన డ్రెస్ సెట్ మొత్తం కుట్టించాడు శిక్షణాలయంలో నున్న తక్కిన నర్తకీమణులంతా సరళను చూసి అసూయ పడుతుండేవారు సరళ తన పెంపుడు కుమార్తెయని గురుపాదస్వామి చెప్పుకుంటుండేవాడు గురుపాదస్వామికి అఖిల బారతీయ స్థాయిలో ఎన్నెన్నో డ్యాన్సు ప్రోగ్రాములు వస్తుండేవి సమయం వచ్చినప్పుడెల్లా ముందుగా సరళ ప్రొజెక్ట్ చేస్తుండేవాడు ఆమెకు దాదాపు నూరు ఐటమ్స్ నేర్పాడు అందులో ఎంతో వైవిధ్యం కలవి ఉన్నాయి అత్యంత రసాత్మకమైనవి విశ్వ విఖ్యాతమైనవి ఉన్నాయి ఈ విధంగా తోటి నటీమణులందరితోను సరళ ప్రతిభావంతంగా వెలగ సాగింది అయనే సరళకు ప్రతిబ అని పేరు పెట్టాడు కొంత కాలం గడిచేసరికల్లా గురుపాదస్వామి అంటే ప్రతిబయని ప్రతిబ యంటే గురుపాదస్వామి నాట్య బృందమని పేరు ఏర్పడింది దీనివల్ల ప్రతిబకు ఎంత లాభం కలిగిందో గురుపాదస్వామికి అంతే ఉపయోగం కలిగింది ఒక్కొక్క డ్యాన్స్ ప్రోగ్రాంకు గురుపాదస్వామి పదివేల నుండి పదిహేను వేలవరకు కాంట్రాక్ట్ తీసుకుంటుండే వాడు వాద్య బృందాని కిచ్చే డబ్బు మినహాయించి మిగిలిన కళాకారులకు ఏమిచ్చేవాడు కాదు ఎందుకంటే వాళ్ళంతా అతని శిష్యురాండ్రే అతడే వారందరి చేత రంగ ప్రవేశం చేయించి సుమారు వారందరి చేత 50 60కి తక్కువ గాకుండా ప్రదర్శనలు ఇప్పించడం చేసేవాడు ఇలా చేయడం అతడు వారి తల్లి దండ్రులతో మొట్టమొదటే కుదిరించుకొన్న ఒప్పందాలలో ఒకటి ఈ కారణం చేత ఆయా విద్యార్థినులు తాము వివిద కళా ప్రదర్శనాల్లో పాలొ న్నామంటేనే అదృష్టంగా బావించే వారే ఈ విధంగా గురుపాదస్వామికారి కంగా చాల లాబించేది ఈ విషయాన్ని ప్రతిబ గ్రహించింది కాని ఏమి అనలేదు అప్పుడామెకు డబ్బుమీద మమకారమూ లేదు అవసరమూ లేదు నిజం చెప్పాలంటే కొంతకాలమయ్యేసరికి కాంట్రాక్టర్లు ప్రదర్శనల్లో ప్రతిబ తప్పనిసరిగా ఉండి తీరాలని పట్టుబట్టసాగారు ప్రతిభ ప్రధాన పాత్ర నిర్వహిస్తున్న ప్రదర్శన అని పబ్లిసిటీ ఇస్తేనే తప్ప కాంట్రాక్టర్లకు డబ్బు రాకపోయేది ఈ విదంగా ప్రతిబ పేరును అటు కాంట్రాక్టర్లు ఇటు గురుపాదస్వామి కూడ బాగ సొమ్ము చేసుకొన్నారు అంతేకాదు ప్రదర్శనకు వెళ్ళినప్పుడు ప్రదర్శనానంతరం ప్రతిబకు ఎన్నో విలువైన బహుమానాలను ట్రోఫీ షీల్డులను ఇస్తూ వుండేవి ప్రదర్శన ముగించి తిరిగి వచ్చిన తర్వాత వాటినన్నింటిని ప్రతిబ గురువుగారికి ఇచ్చేది

జరిగిన కథ–12 ప్రతిభకి హైదరాబాదులో బవభూతి పరిచయం అవుతాడు వాత్సాయన శర్మ విపంచి అనే కవుల కాలేజీ ప్రారంభిస్తాడు దానికి ప్రిన్సిపాల్ అరంగేట్రం అండాళ్ భవభూతి రాసిన క్షీర సాగర మధనంలో మోహిని పాత్రను అభినయించడానికి ప్రతిభ అంగీకరిస్తుంది ప్రతిభ ఆమె బృందం ద్రాక్షారామంలో ప్రదర్శన ఇచ్చేందుకు బయలుదేరి వెళ్లారు ప్రతిబ అద్భుతంగా ప్రదర్శన ఇచ్చింది భవభూతికి పారిజాతమ్మ అనందవల్లి కథ చెపుతుంది ప్రతిభ అనందవల్లి కూతురని వినికిడి బెంగుళూరు వెళుతున్న సుధారాణిని బవభూతి వెంబడించి ఆమెను కలుసుకుంటాడు సుధారాణి తన కథను బవభూతికి చెప్పి గిరిజ తన కూతురని చెప్తుంది కవుల కాలేజీల వల్ల అప్రదిష్ట వస్తున్నదని బవభూతి వాత్సాయనశర్మతో చెపుతాడు సుదారాణి ప్రతిబ కదను బవభూతికి చెప్పడం మొదలుపెట్టింది

ఒక్కొక్కప్పుడు గురుపాదస్వామి చిన్నగా నవ్వి ఇవన్ని నాకెందుకు నిన్ను నీ కళను మెచ్చి వారు నీకిచ్చినవి అనగానే

గురువుగారు! మీరు లేందే నేను లేను సూర్యుని వెలుగుతో చంద్రుడు ప్రకాశించినట్లే మీ ఆదరం ఎల్ల ఆశీర్వాదంవల్ల ఈనాడు నేనింతటి దాన్ని కాగలిగినాను నాకీ సన్మానాలు సత్కారాలు ఐశ్వర్యాలు ఏమి అక్కర లేదు – సముద్రానికి అర్ఘ్యమివ్వడానికి వెళ్ళినప్పుడు సముద్రంలోని నీళ్ళన్నీ తీసుకొని సముద్రంలోనే వదిలి పెట్టినట్లు అగ్నికి హారతివ్వడానికి ఆ అగ్నిలోనుండే దీపాన్ని వెలిగించి నీరాజనాన్ని సమర్పించినట్లే మీరు నాకిచ్చిన ఈ కళవల్ల వెలుగొందిన నేను ఈ కళను కళమీద వచ్చిన పారితోషకాలను మీ పాదాల వదనే సమర్పించడం సముచితం అనిపించు కుంటుంది అది మీ ఎడల నేను చూపించ గలిగిన నిజమైన కృతజ్ఞత ఇలా చేసిన మీ ఋణం పూర్తిగా తీర్చుకోగలుగుతున్నానని అనుకోవడం లేదు అనేది ఆ మాట విని గురుపాదస్వామి ఎంతో సంతోషించేవాడు

గురుపాదస్వామి తమ కళను ఇంధనంగా ఉపయోగించుకొని తన ఆరిక వాంఛను రగిలించుకుంటున్నాడని ప్రతిభకు తెలుసా? తెలియదా తెలిసినా తెలియనట్లే నటిస్తున్నదా లేక అది నిజమైన ఆరాధనేనా

కర్నాటక రాష్ట్రంలోని అరిసకెరెలో ప్రతిభ నాట్య ప్రదర్శనం జరిగింది సంప్రదాయకంగా చేసే రామశబ్దం కృష్ణశబ్దం తిల్లానా జతిస్వరం జావళీలు అష్టపదులు అభినయించింది బసవేశ్వరుడు రచించిన రెండు కన్నడ వచనాలకు ఆమె అభినయాన్ని ఎట్టడం ఆనాటి అభినయంలో ఒక విశేషం ఆడిన పాడిన చదివిన నేమి? త్రివిధమ్మగు దాసోహమ్ము లేక ఆడెదే నెమలి పాడెదే ఎకము అని బసవేశ్వరుని వచనాన్ని ఆమె అత్యద్భుతంగా నటించింది ఈ వచనానికి అర్థం ఏమంటే పశువులు పక్షులు గూడ ఆడుతున్నాయి పాడు



తున్నాయి కాని వ్యర్థమైన ఈ ఆట పాటల వల్ల మోక్ష సామ్రాజ్యం లభించదు ఆటలను పాటలను సమస్త కళామయ జీవితాన్ని పరమేశ్వ రాంకితం చేసినపుడు మాత్రమే మోక్షానికి దారి తీస్తుందని దాని భావం అభినయ సమయంలో ప్రతిభ పూర్తిగా భావంతో తాదాత్మ్యం చెందింది గీత ముగిసింది కాని ఆమె అభినయం ముగియ లేదు ప్రక్కనే నట్వంగం నిర్వహిస్తున్న గురుపాదస్వామి గ్రహించాడు కాబోయే ప్రమాదాన్ని ముందుగానే గమనించి వెంటనే తెర దింపించాడు తెరపడిన తర్వాత కూడ ఆమె నర్తిస్తూనే వుంది గురుపాదస్వామి రెండు చేతులతోను ఆమెను మోసుకొని వెళ్ళి గ్రీన్ రూంలో కూర్చొబెట్టాడు చాలా సేపటికి గాని ఆమె భావావేశం తగ్గలేదు గురుపాదస్వామి ఆమెకు ఉపచారాలు చేశాడు ఆ సమయంలో ఆమె యొక్క అంగ ప్రత్యంగ స్పర్శవల్ల అతడొక విచిత్రమైన ఆనందానుభూతిని పొందాడు అర్థరాత్రి దాటింది ప్రతిభ వాస్తవ లోకంలోకి వచ్చింది ఆమె తన రంగును కడిగి వేసుకొంది నిలువెచ్చని నీటితో స్నానం చేసింది నైట్‌గౌన్ వేసుకొని శిరోజాలను దువ్వుకుంది ఎత్తైన ఆమె వక్షస్థలాలు గురుపాదస్వామిని కవ్వించాయి

ప్రతిభ!

ఎమిటి మాస్టారు?

ఇవ్వాళ్టి నీ అభినయం దివ్యమనోహరంగా ఉంది ప్రేక్షకులంతా తన్మయుల్లై పోయారు నామటుకు నేనే ముగ్ధుడనయిపోయి ఒక దశలో నట్వంగం నిర్వహించలేక పోయాను

కృతజ్ఞురాలిని! అంతా మీ దయ

ప్రతిభా! నీకీ అర్థరాత్రి వెన్నెల ఎలా అనిపిస్తుంది!

శివార్చనకై వెదజల్లిన దివ్యవిభూతి వలె కనిపిస్తుంది ఔను మరి ఆమె అప్పటివరకు బసవేశ్వరుని వచనాలు అభినయించింది సృష్టి మొత్తం శివమయంగా కనిపిస్తుంది పర్వతాలు పానవట్టాలుగా సముద్రాలు అభిషేక జలాలుగా నక్షత్రాలు పూజా ప్రసూనాలుగా సూర్య చంద్రులు నీరాజనాలుగా వెన్నెల విభూతిగా అనంతమైన ఈ చరాచర సృష్టి ప్రపంచమే శివలింగంగా ఆమెకు గోచరిస్తుంది

లేదు ప్రతిభా! నా కలా అనిపించడం లేదు ఈ అనంతమైన జగత్తు నాకు మన్మధ సామ్రాజ్యంగా గోచరిస్తుంది ఆకాశంలోని నక్షత్రాలన్నీ మల్లెపూలుగా చంద్రుడు చందన ఖండంలా వెన్నెల పుప్పొడిగా నీవు నా ఎదుట రతీదేవిలా కనబడుతున్నావు

మాస్టారు! ఈ మాటను ఆమె విభ్రమము విషాదము కలిసిన కంఠంతో పలికింది దీనికి కిటికీలో నుండి దూసుకొని వచ్చిన గాలి ప్రతిధ్వనించింది అంతే!

ఆ తర్వాత ఎమైందో మనకు తెలియంది అరిసెకెరి కార్యక్రమం తర్వాత తమిళనాడులోని హోసూరులో ఓ కార్యక్రమం జరిగింది హోసూరు బెంగుళూరు సమీపంలోనే ఉన్నప్పటికి అది తమిళనాడులోని సరిహద్దు జిల్లా అయిన దర్మపురిలో ఉంది అక్కడ నూటికి ఎనభైశాతానికి పైగా తెలుగువారే ఉన్నారు హోసూరు కార్యక్రమం తర్వాత ఎందుచేతనో రద్దు చేయబడింది ప్రతిభ అనారోగ్య పరిస్థితి వల్ల ప్రోగ్రాం క్యాన్సిల్ చేసినట్లు అక్కడ ప్రకటించారు కాని ఆ తర్వాత గురుపాదస్వామి తాను కాంట్రాక్టు ఒప్పుకొన్న ప్రోగ్రాముల్లో ఎందులో కూడ ప్రతిభ లేకుండానే ప్రోగ్రాములిచ్చారు కొంత కాలమైన తర్వాత ప్రతిభకు గురుపాదస్వామికి పడడం లేదని ఈమె స్వయంగా మరొక నట్టువాంగం సమకూర్చుకొని మరొక డ్యాన్స్ స్కూలు ప్రారంభిస్తున్నదని వార్తలు వచ్చాయి ఈ నీలి వార్తలు చ స్తుండగానే నిజాలయ్యాయి ప్రతిభ గురుపాదస్వామి శాశ్వతంగా విడిపోయారు

కథ చెప్తున్న సుదారాణి కొంచెం సేపు ఆగింది భవమూతి నిట్టూర్చాడు

తర్వాతి కథ!

నేను వినదల్చుకోలేదు కళారంగాల్లో ఇలాంటి సన్నివేశాలు అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి

ఆ తర్వాత ప్రతిభను గురుద్రోహిగా కొంత మంది భావించారు ప్రతిభకు అహంకారం పెరిగింది కళ్ళు నెత్తిమీద కెక్కాయి ఇంతకాలం చదువు నేర్పిన గురువుకే పంగనామాలు పెట్టింది ఇలా ఆమెను గూర్చి నలుగురు వ్యాఖ్యానించడం మొదలు పెట్టారు


ఇలా వారిరువురి మధ్య వైమనస్యం ఎందుకు పుట్టిందో లోకానికి ఎలా తెలుసు? నేనిప్పుడు విదేశాలకు వెళ్ళుతున్నది కూడ అందుకోసమే? కళా ప్రదర్శనలకు వెళ్ళుతున్నానని అంతా అనుకుంటున్నారు కాని అదంతా నిజం కాదు అమెరికాలో గురుపాదస్వామి ప్రారంభించిన ఒక నాట్యాలయం ఉంది దానికి పోటీగా ప్రతిభ అదే ఎట్స్‌బర్గ్‌లో వేంకటేశ్వర కళానిలయం అనే ఒక నాట్యాలయాన్ని ప్రారంభింప జేయాలనే సంకల్పంలో వుంది నే నా కార్యక్రమం మీద వెళ్తున్నాను ఇది సఫలమైతే గురుపాదస్వామి స్కూలు మూతబడ్డట్టే లెక్క


భవభూతి గిరిజను గూర్చి కొన్ని వివరాలు అడగాలనుకొన్నాడు కాని ఇది తగిన సమయం కాదని ఊరుకొన్నాడు సుదారాణి భవభూతికి నమస్కరించింది

నాదొక చిన్న కోర్కె

ఎమిటది?

నేను విదేశాల నుండి వచ్చేప్పటికి కొంత సమయం పడుతుండవచ్చు





ధర్మపథం



సేవాశక్తి

తలిదండ్రుల సేవ బగవత్సేవ వంటిది తలిదండ్రులు ధైవ స్వరూపులని పెద్దల వాక్యం బగవంతుణ్ణి సేవించకపోయినా జననీ ఒనకులను సేవిస్తే బగవత్సేవ చేసినంత పలం లబిస్తుంది వారిని సేవించుట ఎంత ముఖ్యమో వివాహిత అయిన స్త్రీకి బర్త్రు సేవ అంత ముఖ్యం ఈ విషయాలను మనకు బారతంలోని దర్మవ్యాదుని వృత్తాంతం వివరిస్తుంది

కౌశికుడనే బ్రాహ్మణుడు తలిదండ్రులను సేవించకుండా వారి గతికి వారిని విడిచిపెట్టి తాను అద్భుత శక్తిని సంపాదించుటకై తపస్సును ప్రారంబించారు ఒక గ్రామ ప్రాంతంలోని చెట్టు క్రింద కూర్చుండి తీవ్రమైన నిష్ఠతో తపస్సాదన చేస్తూ మద్యాహ్న సమయంలో ఆ గ్రామానికి వెళ్లి బిక్ష యాచించి ఆకలి తీర్చుకునేవాడు ఒకనాడు అతడు తపస్సులో ఉండగా ఆ చెట్టుపై ఉన్న ఒక కొంగ రెట్ట వేసింది అది ఆతనిపై పడింది అతనికి మిక్కిలి కోపం కలిగింది క్రూరదృష్టితో అతడు కొంగను చూడగా అది బస్మమైపోయింది తన తపశ్శక్తికి అతడు మనస్సులో చాలా సంతోషించాడు తర్వాత అతడు బిక్ష కోసం ఆ గ్రామంలోనికి వెళ్లి ఒక విప్ర గృహంలో బిక్ష అడిగాడు గృహ యజమానురాలు బిక్ష తెస్తున్నాను కొంచెం ఆగండి అని చెప్పింది ఇంతలో ఆమె బర్త ఎక్కడి నుంచో శ్రమపడ యింటికి వచ్చాడు ఆమె అతనిక సేద తీర్చి స్నాన బోజనాదులు జరిపించి బిక్షాన్నం తీసికొని వచ్చినది ఇంత ఆలస్యం చేసినందులకు ఆ తపస్వికి ఆమెపై కోపం వచ్చి తీవ్రంగా చూచాడు ఆమె నీవు కోపంతో చూస్తే బస్మమైపోవడానికి నేను కొంగను కాను అని పలికి అతనికి ఆశ్చర్యం కలిగించినది నీవు తపస్సు చేస్తున్నావు కాని దర్మతత్వాన్ని ఎరగవు నాకు బర్త్రు సేవ ప్రదమ కర్తవ్యం దానిని ముగించి వచ్చుటకు కొంత ఆలస్యమయింది నీవు దర్మాలను తెలుసుకోదలచితే దర్మవ్యాదుని వద్దకు పోయి తెలుసుకో అని అన్నది తన దురహంకారం నశించిన కౌశికుడు ఆమె పాతివ్రత్య ప్రబావానికి ఆశ్చర్యపడి ఆమె చెప్పిన విదంగా దర్మవ్యాదుడున్న చోటు తెలిసకొని ఆ కసాయివాని అంగడిలో అతణ్ణి చూచాడు అతడు అంగడి పని ముగించుకొని ఆ పతివ్రత పంపగా వచ్చావు కదూ! అని అంటూ కౌశికుణ్ణి తన యింటికి తీసుకుని వెళ్లాడు తొలుత వృద్ధులగు తలిదండ్రుల సేవను ముగించి తర్వాతనే ఆ బ్రాహ్మణునితో మాట లాడాడు ఎంత తపస్సు చేసినా తలిదండ్రుల సేవ చెయ్యకపోతె ప్రయోజనం లేదనీ తపశ్శక్తి కంటె మాతృపితృ సేవా శక్తి పాతివ్రత్య శక్తి గొప్పవని దర్మసూక్ష్మాన్ని ఎరిగించి తన సుఖజీవితానికి ఆ సేవయే తోడ్పడుతున్నదని చెప్పాడు తలిదండ్రులను సేవించక చేసిన ఆ తపస్సు నిష్ఫలమని హితాన్ని ఉపదేశించాడు ఆ విప్రునికి అప్పుడు తాను చేసిన తప్పు తెలిసింది

-బులుసు వేంకట రమణయ్య

అందరూ అనుకొంటున్నట్లు నేను స్వార్థంతో ప్రతిబ నుండి విడిపోయి దనం సంపాదించాలను వ్యామోహంతో వెళ్ళడం లేదు ఆమె నాకు గురువే కాదు అంతకన్నా ఎక్కువే ఆమె ఆదేశాల మేరకే నేను వెళ్తున్నాను ఈ లోపల ఎధైన అవసరం పడితే మీరు బెంగుళూరుకు వెళ్ళి గిరిజను చూస్తుండండి నే నెక్కడున్న నా పంచ ప్రాణాలు ఆమె మీద ఉంటాయి ఇదే మీరు నాకు చేయవలసిన సహాయం

బవబూతి సుదారాణికి మాట ఇచ్చాడు సుదారాణి కన్నులు సంతోషంతో ఆర్ద్రమయ్యాయి ఆమె బవబూతికి కృతజ్ఞతతో నమస్కరించింది

బవబూతి నాట్యశాల నుండి బయటికి వచ్చాడు తోవలో రామాలయం వచ్చింది అప్పటికి ఆలయం మూసి వేశారు లోపలి తలుపులు తాళం వేసుకొని పూజారి వెళ్ళిపోయాడు కాని కాంపౌండ్ గేటు దగ్గరే వేసుంది బవబూతి వెళ్ళి సమీపంలోని ఒక మంటప స్తంబానికి ఆనుకొని కూర్చున్నాడు ఇంతలో అతనికి ఉన్నట్టుండి వీణా నాదాలు వినిపించాయి ప్రతిబ నాట్యం చేస్తున్నది శివే శృంగారార్ద్ర తదితర జనే కుత్సిత పరా హరాహిబ్యో బీత గిరిశ నయనే విస్మయవతి సరోషా గంగాయాం సరసిరుహ సౌబాగ్య జననీ సఖీషు స్మేరాతేమై జననీ దృష్టస్సకరుణా ఇది అష్టరస శ్లోకం ఒక్కొక్క పదంలో ఒక్కొక్క రసం వుంది ఈ ఎనిమిది రసాలను అబినయిస్తూ తనకు నాట్యమండపంలో ప్రతిబ కనిపించింది బవబూతి ఆనంద విబ్రాంతులలో ఓలలాడాడు

ప్రతిబా! ఇక్కడికి నీ వెప్పుడు వచ్చావు?

ప్రతిబ బవబూతికి సమాదానం చెప్పలేదు చిరునవ్వు నవ్వుతూ ముఖం మీద ఎటువంటి అలసట కనిపించకుండా ఆమె గర్భగుడి వైపు వెళ్ళింది చూస్తుండగానే ప్రతిబ అదృశ్యమై పోయింది బవబూతి బావస్వప్నం చెదరి పోయింది బవబూతికి ఇప్పుడు కన్ను తెరిచినా కన్ను మూసినా ప్రతిబ నాట్యమే కనిపిస్తుంది

అమని కోయిల కూసిన వేళ అవనికి దిగెనొక అబినయ ప్రతిబ దివ్యకళామయ నాట్య విపంచిక– బవ్య సరసరాగ సాలబంజిక కూచిపూడి బరత నాట్య పణుతుల కవనీయ కళా నాట్య విలాస బవబూతి నోటి వెంట అవ్యక్తంగా ప్రతిబపై ప్రశంసాగీతం వచ్చింది దాన్ని ఆలాపిస్తూ అతడు తిరుగుముఖం పట్టాడు

(ఇంకాఉంది)



బజ్జర్ శబ్దం విన్పించేసరికి చైతన్య వెళ్ళి తలుపు తీశాడు

ఎదురుగా హ్యాండ్‌బ్యాగ్ ఊపుతూ సౌందర్య కన్పించింది

చైతన్య మౌనంగా వెనక్కి తిరిగాడు

సౌందర్య మెల్లగా అతని వెనుకే నాల్గడుగులు వేసింది

ఎమండీ' బాబు ఎం చేస్తున్నాడు? పాలు పట్టారా? అని ప్రశ్నించేంది అలానడుస్తూనే

చైతన్య సమాదానం చెప్పకుండా మెల్లగా వెళ్ళి సోపాలో కూర్చున్నాడు

త్వరగా వచ్చేద్దామనుకొన్నాను కాని మా జాయింట్ సెక్రటరి బర్త్‌డే పార్టి యిచ్చింది అందుకే ఈ ఆలస్యం సారి'

చైతన్య పెదవి విప్పలేదు

సౌందర్య కోపంగా హ్యాండ్ బ్యాగును టీపాయ్ మీదికి విసిరింది

ఎమిటండి మాట్లాడరు? ఒంట్లో బాగా లేదా?

లేదు'

బాబెక్కడున్నాడు?

బెడ్ రూమ్‌లో

గబగబ లో పలికి వెళ్ళింది సౌందర్య

ఇంకో పరిస్థితిలో అయితే చైతన్య ఉత్సాహంగా అడుగులు వేస్తూ అమెను అనుసరించి వుండేవాడు కాని సూర్యం చెప్పిన సలహా అతని మనసులో ఇంకా మెదులుతూనే వుంది

అతివలతో అతి తక్కువగా మాట్లాడాలి'

వంటయింది రండి' అని సౌందర్య వచ్చి ఎత్చే వరకు చైతన్య అలానే సోఫాలో కూర్చునివున్నాడు

పది నిమిషాల్లో బోజనం ముగించు కొని వరండాలోకి వచ్చాడు

ఈ రోజు సెకండ్ షోకు వెళ్దామండి' అంది సౌందర్య గుమ్మం దగ్గర నిలబడి

నాకు తల నొప్పిగా వుంది'

అదేమిటండి? ఇందాకట్నుంచి గమనిస్తున్నాను ఈరోజు మీరు అదోలా వున్నారేమిట? అని అడిగింది

ఒంట్లో బాగా లేదని చెప్పానుగా'

ఏవైనా టాబ్లెట్స్ వేసుకోండి'

వేసు కొన్నాను'

ఈ రోజు ఫ్రండ్స్ అందర్ని సెకండ్ షోకి తీసుకు వెళ్తానని మాటిచ్చాను మిమ్మల్ని వాళ్ళందరికీ పరిచయం చేస్తానని ప్రామిస్ కూడా చేశాను మీరెలాగైనా రావాలి'

సారి' నేను రాలేను'

మీరు రాక పోతే నా పరువు పోతుంది'

ఐ కాంట్ హెల్ప్

టిక్కెట్స్ కూడా రిజర్వ్ చేయించాను మీకు జ్వరం లేదుగా' కాస్త టీ త్రాగితే ఫ్రెష్‌గా వుంటుందండి ప్లీజ్ రండి'

నో

అంతేనా?

యస్!

మీరు వచ్చినా రాక పోయినా ఐ మస్ట్ గో అంటూ విసురుగా లోపలికి వెళ్ళింది

మరో పావుగంటకు చక్కగా టాయిలెట్ అయి చైతన్య దగ్గరకు వచ్చింది

నేను వెళ్తున్నాను బాబు లేస్తే ఫ్లాస్కులో పాలున్నాయి పట్టండి! అంటూ చెప్పుల చప్పుడు చేసుకొంటూ బయటకు వెళ్ళింది సౌందర్య

చైతన్య అలా కొన్ని క్షణాలపాటు చూస్తూండి పోయాడు

తలుపు గడియ వేసి బెడ్ రూమ్‌లోకి వచ్చాడు

మంచమ్మీద బాబు నిద్రపోతున్నాడు

కొడుకు ప్రక్కనే నడుం వాల్చాడు

పైన తిరుగుతున్న సీలింగ్ ఫాన్ వైపు చూస్తూ ఆలోచించసాగాడు

సాయంత్రం లాన్‌లో కూర్చున్నప్పుడు సూర్యం తనతో చెప్పిన మాటలన్నీ నిజమే అన్పించాయి అవన్నీ అతని చెవుల్లో మార్మోగసాగాయి

ఆడవాళ్ళకు ఎంత స్వేచ్ఛ అవసరమో అంత వరకే ఇవ్వాలిరా!

అసలు ఆ మహిళా మండలికి చెల్లాయిని వాడి సలహాలను తీసుకొని తను నడ్చుకోవాలి

చైతన్య ఫోన్ దగ్గరకు వెళ్ళి సూర్యానికి రింగ్ చేశాడు

హలో అంటూ పల్కరించాడు సూర్యం

చైతన్య స్పీకింగ్! నీవన్నట్టు మీ చెల్లాయికి ఎవరో బ్రెయిన్ వాష్ చేశార్రా!

ఏమైంది?

నేను వద్దని వారించినా వినకుండా ఆ మహిళా మండలి ఫ్రెండ్సును వెంటబెట్టుకొని సెకండ్ షోకి వెళ్ళింది నీ సలహా కోసం ఫోన్ చేశాను

అయితే ఓ పని చెయ్! చెల్లాయి సినిమానుంచి వచ్చాక తలుపు తట్టితే నీవు తీయకు! ఓ చాప దుప్పటి వరండాలో పడెయ్

చలిలో వరండాలో పండుకోటం పాపం! కష్టం కదరా!

ఆ జాలి మనసే మనల్ని దద్దమ్మలను చేస్తుందిరా నాయనా! కసిగా అన్నాడు సూర్యం

ఏమోరా! ఇది ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో నని భయంగా వుందిరా

డోంట్ వర్రీ! బర్త మాటను లెక్క చేయకుండా సినిమాకు వెళ్ళిన ఆడదానికి ఆ మాత్రం పనిష్మెంట్ పటపట కొరికింది

★ ★ ★ ★ ★

చైతన్యకు మెలకువ వచ్చేసరికి తెల్లారింది

ఉలిక్కిపడి లేచాడు

గబగబ వెళ్ళి తలుపు తీసి చూశాడు

నిద్రలో వున్న సౌందర్య కన్పించింది

ఆ పరిస్థితిలో ఆమెను చూడగానే అతని హృదయం కరగిపోయింది

ఆమెను అలా కష్టపెట్టినందుకు తన మీద తనకే కోపం వచ్చింది వెంటనే నిద్ర లేపి క్షమాపణలు చెప్పాలనుకొన్నాడు కాని అంతలోనే సూర్యం చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి తలుపు దగ్గరగా వేసి లోపలికెళ్ళి మంచంమ్మీద పండుకొన్నాడు

బాబూ! బాబూ! అన్న ఎలుపు విన్పించగానే కళ్ళు విప్పి చూశాడు చైతన్య

సౌందర్య బాబును నిద్ర లేపుతూంది

చైతన్య వైపు కొరకొరా చూసింది

సారీ! సౌందర్యా! రాత్రి విపరీతమైన నిద్ర పట్టింది నీవు రావటం తలుపు కొట్టటం నాకసలు తెలీదు! అంటూ సంజాయిషీ చెప్పుకొన్నాడు

ఈ సలహాలు మీకోసమే!

గుడిసేవ సుందరరామయ్య

ఎందుకు పంపించావ్?

అక్కడ బ్రెయిన్ వాష్ చేసే మనుషులున్నార్రా! చెల్లాయి మనసు చెడగొడతారు వాళ్ళు మన బలహీనతలు ఆడవాళ్ళకు తెలియనివ్వ కూడదు అసలు ఆడది ఎట్టి పరిస్థితిలోను మగవాడి మాటను జవదాట కూడదు జవదాటిందంటే మగవాడికి పతనం ప్రారంభ మన్నమాటే! నీవు ఆరంభదశలో నే వున్నావు కాబట్టి చెల్లాయిని నీ మార్గంలోకి తెచ్చుకోవటం తేలిక

మంచంమ్మీద పడుకొన్నాడన్న మాటే కాని చైతన్యకు నిద్ర రావటం లేదు

మనసంతా సౌందర్య గురించే ఆలోచనలు

సౌందర్యలో ఈ మధ్య మార్పు రావటం తను గమనిస్తున్నాడు

ఆమె మాటల్లోనే కాదు చేతల్లో కూడా ఎంతో మార్పు కన్పిస్తూంది సూర్యం లాయర్ కావటం చేత ఈ విషయం తనకంటే ముందే గ్రహించాడు తన ప్రాణ స్నేహితుడు కావటం చేత రాబోయే ప్రమాదాన్ని గురించి అతను హెచ్చరిస్తున్నాడు సూర్యం చెప్పినట్టుగా తను త్వరగా మేల్కోవాలి సౌందర్యను తన మార్గం లోకి మళ్ళించుకోవాలి యివ్వక తప్పదు అసలు నేనే స్వయంగా ఇప్పుడు మీ ఇంటికి వచ్చి చెల్లాయిని మందలిస్తే బాగుండేది కాని ఇక్కడ అమ్మ నాన్న వున్నారు రేపు ఉదయమే వాళ్ళను రైలెక్కించాలి నువ్వేమి బెంగపడకు నేను చెప్పినట్టు చెయ్! గుడ్ నైట్!

ఫోన్ పెట్టేసి గదిలో మూలగా వున్న చాపను తలగడను దుప్పటిని తీసుకు వెళ్ళి వరండాలో పెట్టి తలుపు గడియ వేసి మంచంమ్మీద నడుం వాల్చాడు చైతన్య

సౌందర్య సినిమా నుంచి ఎప్పుడు తిరిగి వస్తుందా అనుకొంటూ గోడగడియారం వైపు చూస్తూండి పోయాడు చైతన్య

గడియారం ఎవ్వర్ని పట్టించుకోకుండా తన పనిని తను చేసుకుపోతూంది

పన్నెండున్నర ప్రాంతాన సౌందర్య వచ్చింది

బజ్జర్ నొక్కింది తలుపు తట్టింది ఏమండీ అంటూ పిల్చింది

ఎంతకూ సమాధానం రాకపోయే సరికి వరండాలో వున్న లైటు వేసింది

ఓ ప్రక్కగా అమర్చి పెట్టిన చాప తలగడ దుప్పటి కన్పించాయి కోపాన్ని ఆపుకోలేక పళ్ళు చైతన్య

అతని మాటలను విన్పించుకోకుండా బాబు నెత్తుకొని తన గదిలోకి వెళ్ళిపోయింది సౌందర్య


చైతన్య అచేతనంగా నిలబడిపోయాడు


రాత్రి తలుపు తీయనందుకు కోపం వచ్చిందేమో? పోనీ మారాం చేయకుండా తను కూడా సినిమాకు వెళ్ళి వుండాల్సింది ఆమెను క్షమాపణ కోరాలంటే అభిమానం అడ్డు వస్తూంది తనకు అయినా ఆడదానికి అంత మంకుపట్టు పనికిరాదు! అనుకొంటూ వరండాలోకి వచ్చాడు చైతన్య

నేను పుట్టింటికి వెళ్తున్నాను అన్న మాటలు విన్పించగానే ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూశాడు చైతన్య ఎదురుగా సౌందర్య ఓ చేతో బాబును ఎత్తుకొని మరో చేతో సూట్‌కేసు పట్టుకొని ప్రయాణానికి సిద్ధమైంది అనుకోని సంఘటన ఎదురయ్యేసరికి కంగారు పడ్డాడు చైతన్య

ఇప్పుడంత అవసరం ఏమొచ్చింది సౌందర్యా? అని అడిగాడు అందుకు సమాధానంగా వెళ్తున్నాను అనేసి గబగబ బయటకు వచ్చేసింది సౌందర్య

రోడ్డు మీద పోతున్న రిక్షా ఆపి ఎక్కి కూర్చుంది





రైల్వేస్టేషన్ రాగానే రిక్షా దిగి రిక్షా వ్యక్తికి డబ్బులిచ్చి కొడుకుతో సహా స్టేషన్లోకి అడుగు పెట్టింది తమ వూరికి టిక్కెట్టు తీసుకొంది

రైలు మరో పావు గంటలో వస్తుందని తెల్సుకొని ప్లాట్‌ఫారమ్మీద వున్న బెంచిమీద కూర్చుండిపోయింది

స్టేషన్లో అటుఇటు తిరుగుతున్న జనం వైపు చూస్తూ రైలు రాకకోసం ఎదురు చూసింది

రైలు రాగానే కొంచెం ఖాళీగా వున్నదన్పించిన కంపార్ట్మెంట్లో ఎక్కి కూర్చుంది రైలు మరో అయిదు నిమిషాల్లో కదుల్తుంది అనగా హడావుడిగా ఓ ముసలాయన మామ్మగారు కంపార్ట్మెంట్లోకి ప్రవేశించారు సౌందర్య ప్రక్క సీటు ఖాళీగా వుండటం చూసి ఇద్దరూ ఆమె ప్రక్కనే కూర్చుండిపోయారు

రైలు కదిలింది

సౌందర్య కిటికిలోంచి బయట కన్పిస్తున్న ప్రకృతి వైపు చూస్తూ కూర్చుంది

ఎక్కడి దాకా వెళ్ళాలమ్మా? అన్న మామ్మగారి ప్రశ్న వినగానే సౌందర్య ప్రక్కకు తిరిగి తను వెళ్ళాల్సిన వూరు చెప్పింది ముసలాయన కళ్ళజోడు పెట్టుకొని పేపరు చదవటానికి ఉపక్రమించాడు

ఒక్కదానివే వెళుతున్నావా? మామ్మగారు మళ్ళీ అడిగింది ఆ ప్రశ్న సౌందర్యకు చిరాకు కల్గించింది

కాదు ఇద్దరం! అంది

మరో మనిషి ఎవరు? అన్నట్లు చూసిందావిడ

'నేను మా బాబు' అంటూ మళ్ళీ కిటికిలోంచి బయటకు దృష్టి మరల్చింది సౌందర్య

సౌందర్య పెంకి సమాధానం వినేసరికి మామ్మ గారు కిక్కురుమనలేదు

చూశావటే శేషూ! పాపం ఎవరో అడకూతురు అటు పుట్టినింటికి ఇటు మెట్టినింటికి దూరమై ఆత్మహత్య చేసుకొందట! ముసలాయన భార్యతో చెప్తున్నాడు ఆ మాటలు వినగానే సౌందర్యకు ఒళ్ళు జలదరించింది

ఈ సలహాలు మీ కోసమే!

పాపం! ఏమైనదట? మామ్మగారు అడిగింది

ఏముంది? ఓ అమ్మాయి మొగుడితో పోట్లాడి రెండేళ్ళ కొడుకుతో సహా పుట్టింటికి బయల్దేరింది మామకు అల్లునికి అంతకుముందు నుంచి ఏవో తగవులున్నాయట ఇంటికొచ్చిన కూతుర్ని నానామాటలన్నాడు తండ్రి అటు మొగుడి దగ్గరకు వెళ్ళాలంటే అభిమానం అడ్డుపడింది కుర్రాడితో సహా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకొందట

అయ్యో! అయ్యో! అసలీ కాలంలో ఆడపిల్లలకు రోషాలు ఎక్కువండి మా కాలంలో ఇలాగే చేశామా కాపురాలు? భర్త తిట్టినంత మాత్రానే పుట్టింటికి పారిపోయామా? అంటూ ముక్కు మీద వ్రేలేసుకొంది మామ్మగారు వాళ్ళ మాటలు వింటుంటే సౌందర్యకు ముళ్ళ మీద కూర్చున్నట్లుంది తన గురించే మాట్లాడుకొంటున్నారా అన్పించింది

ప్రతి చోటా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే వునాయే! మొన్నటికి మొన్న మన ప్రక్క వూరిలో కూడా యిలాంటి కేసే వచ్చింది కాకపోతే ఆ అమ్మాయి రైలు కింద పడకుండా ఎల్లాడితో సహా బావిలో దూకింది ఎల్లాడు పోయాడు ఆ అమ్మాయి బ్రతికింది అనక అమ్మాయిని హత్య ఆత్మహత్య నే రాల క్రింద అరెస్టు చేశారు!

ముసలాయన చెప్తున్న మాటల్ని కంపార్ట్మెంట్లోని వాళ్ళంతా శ్రద్ధగా ఆలకిస్తున్నారు

ఆ మాటలు వినగానే సౌందర్య హృదయం వేగంగా కొట్టుకోసాగింది రాత్రి జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది

ఇలా బయల్దేరి రావటంలో తను తొందరపడిందన్పించింది దైవసమానుడైన భర్తను తను అవమానపర్చి వచ్చింది ఆయన ఏమనుకొంటున్నారో? ఒంట్లో కూడా బాగా లేదన్నారు ఇప్పుడెలా వుందో? తను లేకపోతే ఆయన ఆలనపాలన ఎవరు చూస్తారు? సెకండ్‌షో సినిమాకు వెళ్ళకున్నా బాగుండేది! తను తీసుకొన్న నిర్ణయం మంచిది కాదేమో? చిన్న విషయానికే అలిగి వచ్చేసిన తనను ఆయన అసహ్యించుకొంటారేమో?

చూశావటే శేషూ! అన్న ముసలాయన మాటలు సౌందర్యఆలోచనలను చెదరగొట్టాయి

వినాలన్పించకపోయినా గంభీరమైన కంఠం కావటంతో అయిన చెప్పే సంగతులు వినక తప్పటం లేదు

అబ్బాయి చెప్పాడు ఇప్పుడు పల్లెటూళ్ళలోనే కాదు పట్టణాల్లో కూడా ఆడపిల్లలు మొగుడి మీద అలిగి వెళ్ళిపోతున్నారట ఆమధ్య ఏదో కేసు వచ్చిందట ఇలాగే ఓ అమ్మాయి అలిగి పుట్టింటికి బయల్దేరి అర్ధరాత్రి పూట స్టేషన్లో దిగిందట ఒంటరిగా వచ్చిందన్న విషయం కనిపెట్టి ఇద్దరు రౌడీ వెధవలు ఆమెను బలాత్కరించారట

వాళ్ళ చేతులు పడిపోను వాళ్ళకదేం పోయే కాలమండి? వాళ్ళకు భార్యలు తోబుట్టువులు లేరటండి? మామ్మగారు మండిపడ్డారు

సౌందర్య ముసలాయన చెప్పే మాటలు వినలేకపోయింది ఎప్పుడు ఆ కంపార్ట్మెంట్లోంచి బయటపడదామా అని ఎదురు చూడసాగింది

స్టేషన్ రాగానే రైలాగింది కొడుకును, సూట్‌కేసును తీసుకొని దిగటానికి సిద్ధమైన సౌందర్యను చూసి మామ్మగారు అదేమిటమ్మాయ్? మీ వూరింకా రాలేదుగా? ఇక్కడ దిగుతున్నావేమిటి? అని అడిగింది

నేను తిరుగు ట్రయిన్‌లో మా వారి దగ్గరకు వెళ్ళిపోతున్నాను అని రైలు దిగింది సౌందర్య

ముసలాయన మామ్మగారు ముసిముసిగా నవ్వుకొన్నారు

* * * *

ఫోన్ మ్రోగేసరికి హడావుడిగా పరిగెత్తాడు

చైతన్య రిసివర్ అందుకున్నాడు

హలో సూర్యాన్ని మాట్లాడుతున్నాను సారీ! చెల్లాయి అలిగి పుట్టింటికి వెళ్ళింది కదూ?

ఇదంతా నీ సలహా పాటించటం వలనే జరిగింది అయినా ఈ విషయం నీ కెలా తెల్సు? అడిగాడు చైతన్య

మార్నింగ్ అమ్మను నాన్నను రైలెక్కించటానికి స్టేషన్‌కు వెళ్ళాను అక్కడ కంపార్టుమెంట్లో కూర్చున్న చెల్లాయిని చూశాను రాత్రి జరిగిన సంఘటన కారణంగా ఆమె పుట్టింటికి ప్రయాణమైందని గ్రహించాను ఆమెకు నేను కన్పడకుండా నాన్నకు ఆమెను చూపించి కేసంతా చెప్పాను నీకు తెల్సుగా నాన్న ప్రఖ్యాత కథా రచయిత ఏదో కథ చెప్పి చెల్లాయి మనసు మార్చి నీ దగ్గరకు పంపే ఏర్పాటు చేస్తానని అదే కంపార్టుమెంట్లోకి ఎక్కారు నీ వేమి కంగారు పడకు

సౌందర్యాది మొండిపట్టురా బాబూ! కథలు కాకరకాయలు ఆమెను మార్చలేవు' అన్నాడు చైతన్య దిగులుగా

అలా అనుకోటం పొరపాటు ఈ లోకంలో ప్రతి మనిషికి తొందరపాటు అనేది ఏదో పరిస్థితిలో కల్గుతూనే వుంటుంది స్వతహాగా అందరిలోను అంతర్లీనంగా వున్న అహం దెబ్బ తింటే తొందరపాటులో తాము ఏం చేస్తున్నారో కూడా



ఆలోచించరు అయితే ఆ తర్వాత ఆలోచించే అవకాశం కల్గితే తమ తొందరపాటులోని తప్పు ఒప్పులను ఎనలైజ్ చేసుకొని పశ్చాత్తాపపడ్తారు దిద్దుబాటు చేసుకోటానికి ప్రయత్నిస్తారు సరిగ్గా చెల్లాయి విషయంలోను అదే జరిగింది ఇంకా కొద్ది సేపట్లో చెల్లాయి మీ ఇంటికి రాబోతూంది

నీకెలా తెల్సు?

నాన్న ఇప్పుడే ఫోన్ చేశారు తను వాపసు వెళ్ళిపోతున్నానని చెప్పి తర్వాత స్టేషన్లో దిగిపోయిందట ట్రయిన్ వచ్చే టైమయింది రాగానే ఫోన్ చెయ్! అంటూ ఫోన్ పెట్టేశాడు సూర్యం

సూర్యం అన్నట్టుగానే మరో అరగంటకు సౌందర్య బాబుతో సహా గేటు తీసుకొని లోపలికి రావటం గమనించాడు చైతన్య ఉత్సాహం పట్టలేక సూర్యానికి ఫోన్ చేశాడు

థాంక్స్‌రా సూర్యం! మీ చెల్లాయి బాబు వచ్చేశారు నీ ఋణం ఎలా తీర్చుకోను? ఈ రోజు రాత్రికి నీవు చెల్లాయి మా ఇంటికి డిన్నర్‌కు వచ్చేయండి


వీలుపడదు అన్నాడు సూర్యం నీరసంగా

ఎందుకని? అడిగాడు చైతన్య

మీ చెల్లాయి నా మీద అలిగి పుట్టింటి కెళ్ళి ఆరురోజులైంది!

అందరికి సలహాలిచ్చే నీ విషయంలో ఇలా ఎందుకు జరిగిందిరా?

ఈ సలహాలు మీ కోసమే! అంటూ ఫోన్ పెట్టేశాడు సూర్యం □


శీలం ఖరీదు

"ఈ క్షణాలు శాశ్వతమైపోతే బాగుంటుంది కదూ! ఆమె గుసగుసగా అతని చెవుల్లో పలికింది

రేఖా! ఇట్లా నా దగ్గరగా రా- ఇంకా ఓహో - నాకేమనిపిస్తోందో తెలుసా?

ఊఁ పరవశంగా అంది రేఖ

మన ఎడబాటు నేనెక్కువ రోజులు భరించలేను ఏ దూర తీరాలకో వీళ్ళందరికీ దూరంగా పోయి తనివితీరా తృప్తితీరా ఒకరి కొకరంగా బతికి ఒకటిగా మరణిస్తే రేఖ చెయ్యి సుందర్ చేతిలో నలిగి పోతోంది

అబ్బా- సుందర్ ఇంత మంచి సమయంలో చావు గురించి మాట్లాడ్తావేం- నాకైతే భవిష్యత్తంతా నందనవనంలా కనిపిస్తున్నది మన ఇల్లు మన ఎల్లలు మన జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలి

ఏమండోయ్ శ్రీమతిగారూ! మరి అంతగా కలల్లో తేలిపోతే కష్టం

నాకీ కలల్లోంచి బయటకు రావాలని లేదు! సుందర్- ఈ వెన్నెల ఈ ఏకాంతం, దూరంగా ఆ సముద్రం- నీతో కలిసి ఉన్న ఈ కల కరిగిపోతుందేమోనని భయంగా ఉంది సుందర్! ఎప్పుడూ ఏ పరిస్థితిలో నూ- జీవితాంతం వరకు నా చెయ్యి వదిలిపెట్టవు కదూ!

* * * *

సుందర్! ఇంతసేపటికా నువ్వొచ్చేది? ఆమె కళ్ళల్లో అలక అతని కోసం ఇంతసేపూ నిరీక్షించిన ఆవేదనా- క్రమంగా అన్నీ తొలగిపోయి కళ్ళల్లో సన్నటి నీటిపొర ఆమె గద్గదంగా సుందర్ - అంది

ఏమిటి రేఖా! నువ్వు మరి ఇంత సెన్సిటివ్ అయితే చాలా కష్టమే- అనుకున్నదానికి అరగంటే కదా ఆలస్యం- బస్ దొరకలేదు ఆమె చెయ్యి తన చెక్కిలికి ఆనించుకుంటూ అన్నాడు సుందర్

అరగంట కాదు సుందర్- అరక్షణం కూడా భరించలేక పోతున్నాను ఈ మధ్య నీ ధ్యాస మరి ఎక్కువైపోయింది రేఖ అతని భుజంమీద వాలిపోయింది

ఎప్పి రేఖా! ఇంకెంత కాలం? రేపు శుభలేఖలు కూడా వచ్చేస్తున్నై సరిగ్గా పదిహేను రోజులు అనునయంగా అన్నాడు సుందర్

మౌనంగా అతని స్పర్శతో భావి జీవితాన్ని మధురంగా ఊహించుకుంటోంది రేఖ- నిశాకాంత నీడలు పరుచుకునే సమయం- లేచారిద్దరూ ఏకాంతాన్ని వదలి

* * * *

నీకప్పుడే పెళ్ళి కళ వచ్చేసిందోయ్ కన్నులపండువుగా ఉన్న రేఖను చూస్తూనే అన్నాడు సుందర్ ఎరుపు రంగు జార్జెట్ చీర ఒంటి రంగుతో పోటీపడ్తూ మెరిసిపోతున్న రేఖను ఆప్యాయంగా అనురాగంగా చూస్తూ అన్నాడు సుందర్

ఆమె కళ్ళు సిగ్గు బరువుతో వాలిపోయినై అతని



హృదయంలో మొహాన్ని దాచేసుకుంది రేఖ ఇద్దరూ ఏదో లోకంలో - ఈ లోకానికి అతీతంగా

హఠాత్తుగా పక్కనే పెద్ద ఉరుము ఉలిక్కిపడి విడివడ్డా రిద్దరూ అయినా సుందర్ రేఖ చేతిని వదిలిపెట్టలేదు ఎవరో ఇద్దరు బలిష్ఠమైన



తెన్నేటి సుధ

వ్యక్తులు- చెరొకరి రెక్కా పట్టుకుని ఒక్కసారిగా లాగారు

భయంతో కెవ్వుమంది రేఖ

గుండె లయ తప్పినట్లైందామెకు-

గింజాకుంది- గట్టిగా చెయ్యి కొరికింది కానీ ఆ వ్యక్తి ఇసుమంతైనా పట్టు సడలించలేదు

అనాదిగా అబల అనిపించుకుంటున్న ఆడది- తాను అబలనే అని నిరూపిస్తున్నట్లుగా తన ప్రయత్నం వృదా కాగా నిస్సత్తువగా పువ్వులా ఒక పశువు చేతిలో నలిగి వాలిపోయింది రేఖ

తన రేఖను రక్షించుకోవాలనే ఆరాటంతో ఆవేశంతో అటు సుందర్ తనతో తలపడిన వ్యక్తిని ప్రతిఘటించే ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు మొదటి వ్యక్తి తన పని ముగించుకోగానే రెండో వ్యక్తికి రేఖను ఒప్పగించి సుందర్‌ని తాను ఒడిసి పట్టుకున్నాడు

తన భవిష్యత్తు నాశనం చెయ్యొద్దన్న రేఖ

వేడికోలూ రేఖను రక్షించాలన్న సుందర్ తీవ్రమైన ప్రయత్నం- అన్నీ వ్యర్థం కాగా అతని కళ్ళ ముందే రేఖను నిర్దాక్షిణ్యంగా అనుభవించారా రాక్షసులు

భూమి పగిలిపోయి తానందులోకి వెళ్ళకుండా ఇంకా సుందర్ ఎదురుగా ఉన్నందుకు సిగ్గుగా ఉందామెకు ఎరుపు జాకెట్‌లో మెరిసే అందంతో అక్కడికి అడుగుపెట్టిన రేఖ ఇప్పుడు అక్కడక్కడా చిరిగిన చీర జాకెట్- రేగిన జుట్టుతో వికృతంగా తయారైంది నిర్మానుష్యంగా ఏకాంతాన్ని వరంగా ప్రసాదించిన ఆ స్థలం ఇప్పుడు భయంకరంగా పరిహసిస్తున్నది పని ముగించుకున్న కిరాతకులు- తమ క్షణికానందాన్ని అనుభవించడం కోసం ఒక ఆడదాని భవిష్యత్తు సర్వనాశనం చేసిన మనుషులు అప్పుడు పారిపోయినారు

నిస్సహాయంగా స్తబ్దంగా జరిగింది కళ్ళారా చూస్తున్న సుందర్ మనస్థితి వర్ణనాతీతం

సుందర్‌కోసం పవిత్రంగా అర్పితం కావలసిన శీలం పోయింది చావే శరణ్యమా? కానీ తనది ఇందులో తప్పు ఎంతవరకు? నిస్సహాయ పరిస్థితిలో కదా వాళ్ళకి లొంగిపోయింది- ఎదురుగా ఉండే సుందర్ కూడా ఏమీ చేయలేక పోయాడు మనస్సును శరీరాన్నీ దహించి వేస్తున్న ఈ బాధకు ఉపశమనంగా సుందర్ తనను దరిచేర్చి ఓదారుస్తాడనీ కన్నీటితో కొంతైనా తన ఆవేదనను కరిగించుకుందామనీ ఆశిస్తూ బెరుగ్గానే అతని వైపు

శీలం ఖరీదు

చూసింది రేఖ జాలువారుతున్న కన్నీటి మధ్యగా

అతను ముఖం పక్కకు తిప్పుకున్నాడు

చీర సవరించుకో - అన్నాడు

ఇన్నాళ్ళూ ఆత్మీయత అనురాగం తనతో కలిసి పంచుకున్న సుందరేనా- ఒక్క క్షణం బాధతో హృదయం రెపరెపలాడింది

ఆమె నలిగిపోయి లేవలేక అవస్థపడుతున్నా చూసీ చూడనట్టు ఊరుకున్నాడు కొంత దూరం నడిచి వెళ్ళి ఆటో తీసుకు వచ్చి ఆమెను ఎక్కమని తనూ ఓపక్కకి కూర్చుని రేఖను ఇంటి దగ్గర దింపి వెళ్ళిపోయినాడు

* * * *

సుందర్! ఇది చాలా అన్యాయం- నీ ప్రేమ అనురాగం- మనం చేసుకున్న బాసలు- అంతా నాటకమేనా? ఆవేశంగా అంది రేఖ

రేఖా! అనవసరంగా ఆవేశపడకు ఇది నువ్వనుకునేంత చిన్న విషయం కాదు జీవిత సమస్య- నువ్వే ఆలోచించు

నీ కళ్ళముందే ఇది జరుగుతుంటే నువ్వెందుకు నన్ను రక్షించలేక పోయినావ్?

వాళ్ళ బలం ఎక్కువ- నేనేం చెయ్యగలను?

నాకిష్టం లేకుండా వాళ్ళు నన్ను అనుభవించినప్పుడు ఆ తప్పుకు నా బాధ్యత ఎంత ఉంది? నా మనసు నీకు తెలుసుకదా సుందర్ ఆనాడు జరిగిన సంఘటన మా ఇంట్లో ఎవరికీ తెలియదు నేను చెప్పలేదు వాళ్ళను అనవసరంగా బాధ పెట్టడం నాకిష్టం లేదు మన పెళ్ళి జరగదని ఇప్పుడు తెలిస్తే అమ్మ నాన్నా ఏమైపోతారో సుందర్! ప్లీజ్ ఇంకొక్కసారి ఆలోచించు మన కలలన్నీ మట్టుపెట్టకు తన ఆవేదనను వెల్లడించి బతిమాలే ధోరణిలో అంది రేఖ

సుందర్ చలించలేదు శిలలాగా నుంచున్నాడు నిన్ను వాళ్ళు అనుభవించినాడే మన కలలు సమాధి అయినై ఇక మిగిలింది శూన్యమే నన్ను మర్చిపో రేఖా! గుడ్‌బై

సుందర్ - ఆమె నిస్సత్తువగా కూలిపోయింది వెళ్తున్న సుందర్‌తో అంది రేపు సాయంత్రం వరకు నీ మనసు మారితే ఒకసారి కనిపించు సుందర్- లేకపోతే ఈ రేఖ నీకిక కనిపించదు

అతను వెళ్ళిపోయాడు

* * * *

రేఖ హృదయం భారంగా ఉంది మలినమైన శరీరాన్ని సుందర్‌కి అర్పించాలని లేదు కానీ ప్రేమ విలువ ఇంతేనా-ఇన్నాళ్ళూ తనకి సుందర్ కి మధ్య జరిగింది నాటకమేనా? పెళ్ళికింకా పది రోజులే ఉన్నది శుభలేఖలు పంచడం కూడా మొదలు పెట్టారు తమ కుటుంబం ఎంత అభాసుపాలవుతుందో - జరిగింది ఇంట్లో చెప్పాలని లేదు

మనసు అస్తవ్యస్తంగా తయారయింది ఏ విషయమైనా సన్నిహితులతో చెప్పుకుంటే మనస్సు తేలిక పడుతుంది కానీ ఇటువంటి పరిస్థితి ఎవరితో చెప్పుకోగలదు

తల్లి కమలమ్మ అడిగింది ఏమిటో అట్లా ఉన్నావు? – అని రేఖ మాట్లాడలేదు ఆవేళ తను ఇంటికి వచ్చే సరికి అదృష్ట వశాత్తు ఇంట్లో ఎవరూ లేరు ఇంటికొచ్చి స్నానం చేసి బట్టలు మార్చుకుంది

నిర్లిప్తంగా ఉంటున్న రేఖ వైఖరి తల్లి కర్థం కాలేదు నిజానికి జరిగిన విషయం సుందర్‌కి తనకూ తప్ప ఎవరికీ తెలియదు సుందర్ సహకరిస్తే ఇది తామిద్దరి మధ్యే ఉంటుంది ఆ విశాల హృదయం అతనికి ఉంటుంది– అనుకుందే కానీ మగ జాతికి అతనూ ప్రతీక అని ఇంకా అనుకోలేక పోతూంది బహుశః అతని పట్ల ఉన్న గాఢానురక్తి అట్లా అనుకునేట్లు చేస్తోందేమో అయినా తను చేసుకుంటే సుందర్‌నే చేసుకుంటుంది అతని తోనే తన జీవితం కానిరోజు అంతా శూన్యమే తన ఎడబాటే సహించ లేను అన్న సుందరే ఇంతగా మారిపోయినాడంటే

ఆలోచనల్లో టైమ్ కూడా గుర్తించే స్థితిలో లేదు రేఖ కాబోయే పెళ్ళికూతురివి ఈ అవతారమేమిటి? పొద్దుట్నుంచి అన్నం తినకుండా కడుపు మాడ్చు కోవడమేమిటి?– అసలు నీ తరహానే అర్థం కావడం లేదు తల్లి మందలింపుతో ఈ లోకంలోకి వచ్చింది అసలు ఆకలి అన్న మాటే మర్చిపోయింది

టైమెంతయిందమ్మా – అంది యదాలాపంగా

ఐదు గంటలు దాటుతోందే కాస్త మొహమన్నా కడుక్కురా వేడిగా టిఫన్ తిందువుగాని

ఉలిక్కి పడింది రేఖ మనస్సు మార్చుకుంటే సుందర్ ఈ పాటికి రావాల్సింది – ఆలోచనల మధ్యలోనే ఉత్సాహం తెచ్చుకుని టిఫన్ తిని కూర్చునుండగా అడిగింది కమలమ్మ ఇవాళ సుందర్ రాలేదేం అని మాట్లాడ లేదు రేఖ

రేఖను ఆ నరరూప రాక్షసులు పాడు చేసిన క్షణం నుంచి సంఘర్షణ మొదలైంది తన కళ్ళముందే పరాయి వాడనుభవించిన రేఖను తన జీవిత భాగ స్వామినిగా చేసుకోవడమా– ఆ తలంపే చేదుగా విషతుల్యంగా ఉంది ఇన్నాళ్ళూ కళ్ళకు దేవతలా కనిపించిన రేఖ ఇప్పుడు దయ్యం లాగా కనబడుతున్నది ఆమెను పెళ్ళి చేసుకుని కాపురం చెయ్యడం అసంభవం త్యాగబుద్ధితో ఆమెను చేపట్టినా అనుక్షణం ఆమె పతిత అన్న విషయం గుర్తొస్తూనే ఉంటుంది తను చేసుకోడు గాక చేసుకోడు

తాము కలిసి తిరిగిన మధుర స్మృతులు చేసుకున్న బాసలు ఆదర్శంగా జీవించాలన్న ఆశయాలు– అన్నీ కన్నుల ముందు నిలిచి కలవర పెడుతున్నై రేఖకు తానిచ్చే విలువ ఇంతేనా?

తన ఆలోచనల్లో లోపముందా లేక తాము బతుకుతున్న ఈ వ్యవస్థలో లోపముందా? అసలు శీలమంటే ఏమిటి?

ఆమె నిమిత్తం లేకుండా బలవంతంగా జరిగిన దానికి ఆమె బాధ్యురాలెట్లా అవుతుంది? నీది నిజమైన ప్రేమ అయితే ఆమెను తప్పక స్వీకరించాలి మనస్సు మారుమూలల నుంచి ఏదో సంస్కారం హెచ్చరిస్తోంది

కాని చెడిపోయిన దాన్ని చెసుకోవద్దని గొంతు చించుకుని అరుస్తున్న అంతరాత్మ చెవులకు ఆ హెచ్చరిక అసలు వినిపించలేదు సంధ్య ఛాయలు పరుచుకుంటున్నా ఆలోచనలు తెగనే లేదు అలసి పోయిన మనస్సునూ శరీరాన్ని నిద్రాదేవి మెల్లగా లాలించింది

ఎంత సేపు నిద్ర పట్టిందో కానీ హఠాత్తుగా మెలకువ వచ్చింది సుందర్‌కి లేచి టైమ్ చూస్తే రాత్రి ఒంటి గంట చూపిస్తోంది గడియారం– ఏ ఎడెనిమిది గంటలకో పట్టిన నిద్ర

ఆలోచనల వరుస మళ్ళీ కొనసాగింది తన మానవత్వమింతేనా– ఇంత సంకుచితంగా ఆలోచిస్తున్నది తనేనా? రేఖ ఎంత అమాయకురాలో అంతకుమించి తన నెంతగా ప్రేమిస్తూందో తన అంతరాత్మకు తెలుసు తాను మాట్లాడిన తీరుకు ఆవేళ ఎంత బాధకు లోనైందో రేఖ మనసు మార్చుకుంటే సాయంత్రం రమ్మంది రేఖ తను వెళ్ళనేలేదు ఎంత పొరపాటు చేశాడు ఎంత ఆవేదన పడిందో పాపం ఇప్పుడు వెళ్తేనో ! అర్థ రాత్రి పరాయి ఆడవాళ్ళ ఇంటికి పోవడం బాగుండదు– కాబోయే భార్యే కదా! వెళ్తే ఏమవుతుంది అటు కాసేపు ఇటు కాసేపు ఆలోచిస్తూ అశాంతిగా నిమిషాలు దొర్లిస్తున్నాడు సుందర్ అసలు తెల్లవారుతుందా అనిపిస్తోంది


ఐదు గంటలవగానే త్వరగా స్నానం చేసి రేఖ ఇంటివైపు నడిచాడు ఇంకా వెలుగు రేకలు విచ్చుకోకముందే తలుపు తడుతున్న దెవరా అని తెరిచి చూసిన కమలమ్మ ఎదురుగా ఉన్న కాబోయే అల్లుణ్ణి చూసి తనలో తను నవ్వుకుంది రేఖ ఇంకా లేవలేదు బాబూ! కూర్చో లేపుతాను అంది లో పలికి వెళుతూ

ఆవిడ రేఖను రెండు మూడు సార్లు పిల్చినా జవాబు లేదు కదలికే లేదు రేఖ సాధారణంగా ఒకసారి పిలిస్తేనే లేస్తుంది అట్లాంటిది లేవదేం– అనుకుంటూ ఈసారి తట్టి లేపింది చల్లగా తగిలిన రేఖ చెయ్యి చూసి కెవ్వున కేకపెట్టింది

సుందర్‌కి ఒక్క క్షణం ఊపిరి ఆగిపోయినట్లైంది గుండెలు దడ దడ కొట్టుకుంటున్నై కొంపదీసి రేఖ ఏదైనా అఘాయిత్యం తలపెట్టలేదు కదా! అతనికి అడుగు ముందుకు వెయ్యడానికి కూడా సాహసం చాలడం లేదు

జపాన్ అమ్మాయిల ఆదర్శ పురుషుడు!

ప్రత్యేకించి అందగాడు కాకున్నా కొంత నిర్లక్ష్యం వున్నా దృఢచిత్తుడు వాస్తవిక ఆలోచనలు గలవాడుగా ఉండాలి ముప్పదవ శకంలో వుండి మితభాషిగా సూక్ష్మగ్రాహిగా వుండాలి బీదవాడైనా తన్ను తాను పోషించుకోగల వాడై వుండాలి సంపన్నుడు కాకున్నా ఆశావాదిగా వుండాలి తమకంటే అయిదు సంవత్సరాలు పెద్దగానూ ఆరు నుండి ఎనిమిది అంగుళాలు ఎత్తు వుండి సగటు వార్షిక ఆదాయం రు 1 75 000 గలవాడై వుండాలి! అంతేకాదు అవివాహితుడై వుండాలి తలితండ్రులతో కలిసి కాక వేరు కాపురానికి సిద్ధమై వుండాలి అని ఇటీవల జరిగిన సర్వేలలో వెల్లడైంది! (జ వా)




మనం చెప్తే వినే గడియారం

★ బ్రాన్ ఎ జి అనే జర్మన్ శాస్త్రజ్ఞుడు బ్రాన్ వాయిస్ కంట్రోల్ గడియారాన్ని రూపొందించారు ఇది అలారమ్ గడియారం' ఫలానా టయిముకి లేవాలని అలారమ్ పెట్టుకొని పడుకునేవారిని ఇది ఖచ్చితంగా లేపుతుంది''

అలారమ్ ఒక నిమిషంపాటు నిర్విరామంగా మ్రోగి తరువాత నాలుగు నిమిషాలు నిశ్శబ్దంగా ఉంటుంది అప్పటికి లేవకపోతే అలారమ్ మళ్ళీ మ్రోగుతుంది ఇలాగ 40 నిమిషాల వరకు మ్రోగుతునే ఉంటుంది' ఎంత మొద్దు నిద్రపోయే వాళ్ళైనా సరే లేవక తప్పదు

లేచాను తల్లీ! ఇక మ్రోగకు'' అని అంటేనే తప్ప అలారమ్ ఆగే ప్రసక్తి ఉండదు మనిషి మాటలకే ఈ ఆలారమ్ ఆగుతుంది కాని – ట్రాఎక్ శబ్దాలకి జంతువుల శబ్దాలకి ఇది స్పందించదు

బేటరీతో పనిచేసే ఈ అలారమ్ గడియారం పట్ల ఎంతో మంది ఆసక్తిని కనబరుస్తున్నారు



బ్రాన్ వాయిస్ కంట్రోల్ గడియారం

అందరికి అందుబాటులో ఉండేలా చూడాలని బ్రాన్ అనడం కూడా సమంజసమే!!

శీలం ఖరీదు

కమలమ్మ పెట్టిన కేకకి నిద్రమత్తు వదలి అందరూ లేచి వచ్చారు

అచేతనంగా పడిఉన్న రేఖ ప్రాణాలప్పటికే అనంతవాయువుల్లో కలిసి పోయినై

నా చావుకి నేనే బాధ్యురాల్ని – అన్న స్లిప్ తప్ప రేఖ ఎందుకు చచ్చిపోయిందో తెలిపే ఆధారాలేమి మిగల్చలేదు ఆమె చావు అందరికీ షాక్ తల్లీ తండ్రీ గుండెలు బాదుకుంటున్నారు చెల్లెలు తమ్ముడూ కంటికి మంటికీ ఏకధారగా ఏడుస్తున్నారు

మౌనంగా కళ్ళ నీళ్ళు వదలడం తప్ప ఏం చెయ్యాలో తెలియకుండా నిల్చుండి పోయాడు సుందర్ మెదడు మొద్దుబారి నట్టుంది ఆమె తొందరపడి ముందుకు వెళ్ళిపోయిందో తాను అలస్యంగా కళ్ళు తెరిచాడో అర్థంకాక నిశ్చలంగా రేఖనే చూస్తుండి పోయాడు – శీలం ఖరీదు రేఖ ప్రాణమా?

అబ్బా– సుందర్– ఇంత మంచి సమయంలో చావు గురించి మాట్లాడ్తావేం– నాకైతే భవిష్యత్తంతా నందనవనంలా కనిపిస్తోంది మన ఇల్లు– మన ఎల్లలు– మన జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలి చుట్టూ జరిగే గందరగోళం ఏమి తెలియడం లేదు సుందర్‌కి కేవలం ఆమె మాటలే చెవుల్లో ప్రతిధ్వనిస్తుంటే రాయిలా నుంచున్నాడు □

వారఫలం

★ **మేషం** అన్నివిధాలా బాగా తెలిసిన మీకు ఏవో సలహా లివ్వాలని కొందరు యత్నిస్తారు హిత శత్రువులున్నారని గ్రహించండి లేనిపోని మాటలు చెప్పేవారిని గమనించి మెలగాలి ఉత్తమ వారమని భ్రమించరాదు స్త్రీలకు ఇంకా దైవబలం సాదించుకోవాలి అదిక వ్యయం

★ **వృషభం** మీ మాటకు ఎదురు చెప్పేవారుంటారు తప్పుత్రోవ పట్టించే వారుంటారు మేలు చేయుటకు బదులు కీడు తలపెట్టే వారుంటారు అవకాశవాదులూ ఉన్నారు వ్యాపారమందు అభివృద్ధి చెప్పదగిన కాలమే స్త్రీలకు చేసే ఉద్యోగంలో అభివృద్ధి చెప్పదగిన వారం శ్రమించండి

★ **మిధునం** ఒకానొక వ్యవహారంలో ప్రసిద్ధి ఏర్పడుతుంది సంఘ సేవ ఏ కొంచమైన ద్విగుణీకృతంగా ఇతరులకు కనిపిస్తుంది చాల మందికి ప్రయాణం చేయవలసిన అగత్యం ఏర్పడుతుంది అందవలసిన డబ్బు సమయానికి అందనున్నది గ్రహించండి స్త్రీలకు శుభ ప్రస్తావనలకు అదిక వ్యయానికి అవకాశం గలవారం

★ **కర్కాటకం** పోయిన వస్తువు లనుగూర్చి ఊరక వాపోకండి నూతన వస్తు సేకరణకు నడుము కడతారు అనవసర ప్రయాణాలని మీకుతోస్తే ఆపివేయండి క్షేమమే ఎంతో కాలంగా వివాదంతో దూరమైనవారు హటాత్తుగా దగ్గరకు రానున్నారు స్త్రీలకు బంధువర్గియుల యింట శుభ కార్యాలకు హాజరు కాగలరు

★ **కన్య :** అన్ని రంగాలలో అవకాశం గలవారం గత కొన్ని రోజులకన్నా మిన్నగా ఎన్నదగిన రీతిగా కనిపిస్తాయి వారం రోజులు మిత్రులో బంధువులో దన సాయం చేయనున్నారు అందుచేత ఎంతటి వ్యయాన్నైనా ఎదుర్కొనగలరు స్త్రీలకు అలంకార ప్రయత్నం కళారంగ ప్రయత్నం అదికమవుతుంది దనలబ్ధి కూడ చెప్పదగిన ముఖ్యాంశం.

★ **సింహం** శతృత్వం పెరుగుతుంది చాల మంది ఆరోగ్యమందు లోపం ఏర్పడుతుంది స్థితియందు పెంపు సమకూడుతుంది సామరస్యంగా ఒకానొక వ్యవహారం పూర్తి కాగలదు నూతన మిత్రులతో దోస్తి ఏర్పడుతుంది స్త్రీలకు చాలకాలంగా ఎదురు తిరిగిన కుటుంబ వ్యవహారం పరిష్కరింప బడగలదు

★ **తుల** అసలు వ్యవహారం తప్ప మిగతా అంతా చేయగలరు రాజకీయంగా పెరిగిన అంతస్థును బద్రపరచుకోండి అదికార ప్రాబల్యానికి ప్రాకులాడుతారు మీతో సహకరించే లాగుండి అపకారం చేసే వారుంటారు స్త్రీలకు అంతస్థు పెరగటం వ్యవహారమందు విజయం

★ **వృశ్చికం** దనవంతుల వెంటబడి బంగపోవటం కొందరకు రాజకీయ మిత్రుల వెంట తిరిగి యిబ్బంది పడటం కొందరకు సాహితీరంగాన పేరు పెంపులు రాకపోవటం కొందరకు చెప్పదగిన అంశాలు స్త్రీలకు చెప్పదగినంత అభివృద్ధి లేకపోవటం గమనింప దగిన అంశం

★ **ధనుస్సు** మాటకు విలువ పెరగటం అన్నివిదాలా లాబదాయకం కావటం దైవబలం కలదు అనే ధైర్యానికి అవకాశమున్నది దనాదాయమున్నది వ్యాపారమందు మేలు కనిపిస్తుంది స్త్రీలకు సాహితీరంగాన దనలబ్ధి పత్రికా వ్యాసంగాన ప్రసిద్ధికి అవకాశం గల గ్రహానుకూల కాలం

★ **మకరం** • మీకు పట్టుదల అదికం దైవచింతనయందును పట్టుదల గలదు అందుచే దైవాను గ్రహ జాతకులే వ్యాపారమందునూ మీ అభీష్టం నెరవేరుతుంది జాయింటు వ్యాపారమయితే మాత్రం జాగ్రత్త స్త్రీలకు దూర ప్రయాణాలకు అవకాశం వస్తువులు క్రయం చేయు అవకాశం సంభవం

★ **కుంభం** • ఎంతో కాలంగా జరుగని వ్యాపార వ్యవహారం ఈ వారం అనుకూలదాయకం శని గ్రహాను కూల్యత గలవారం శుభ వ్యయం కూడా ఈ వారం చెప్పదగిన అవకాశమున్నది అనవసర ప్రయాణాలుంటే ఆపివేయటం మంచిది అప్పుసప్పులు లేకుండుట అంతకన్నా మంచిది స్త్రీలకు సాహితీ మార్గాన దనలబ్ధి ఉద్యోగ మందు స్వల్ప వృద్ధి

★ **మీనం** దూర ప్రాంతాలకు పోగల అవకాశాలున్నాయి వ్యాపారానగాని వ్యవహారాన గాని అభివృద్ధి కరమైన మార్పులు రానున్నవి ఆస్తి వృద్ధి నందగల అవకాశాలున్నాయి స్త్రీలకు ఉద్యోగాభివృద్ధిని గూర్చి చేసిన యత్నాలు విఫల మవుతాయి అయినా నిరుత్సాహపడవద్దు శ్రమించి మేలు పొందండి

– విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

వ్యక్తిగతం



షరాన్ క్రిస్టా మెకాలిఫ్ అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని న్యూ హాంప్‌షైర్‌లో ఉన్న కంకార్డ్‌లో సాంఘిక శాస్త్ర అద్యాపకురాలు ఈమె వయస్సు 36 సంవత్సరాలు ఇద్దరు ఎల్లల తల్లి రోదసిలోకి వెళ్ళే మొట్టమొదట ఉపాద్యాయినిగా ఎంపిక కోసం దరఖాస్తులు చేసిన పదివేల మందిలో ఈమెని నాసా ఎన్నిక చేసింది వచ్చే జనవరిలో అమెరికన్ స్పేస్ షటిల్ చాలెంజర్‌లో ఈమె రోదసీలోకి వెళ్ళనున్నది □



ప్రఖ్యాత హాలీవుడ్ నటుడు యూల్ బ్రిన్నర్ అక్టోబర్ 10 వ తేదిన న్యూయార్క్‌లోని కార్నెల్ మెడికల్ సెంటర్‌లో కాన్సర్‌తో మరణించారు. ఈయన వయస్సు 65 సంవత్సరాలు చివరిక్షణాలలో ఆయన బార్య కేటీ లీ నలుగురు ఎల్లలు ఆయన వద్దనే ఉన్నారు సినిమాలలో నటించడమే కాకుండా రంగస్థలం మీద మొత్తం 4625 ప్రదర్శనలు ఇచ్చారు చివరికి మృత్యువుతో కూడా ఆయన సింహంలా పోరాడారని వీరోచితంగానే దాన్ని ఎదుర్కొన్నారని ఆయనకి చికిత్స చేసిన వైద్యులు అన్నారు ఆయన నటించిన చిత్రాలలో ది టెన్ కమాండ్‌మెంట్స్ ది మాగ్నిఫియెంట్ సెవెన్ ది ఎనస్తేషియా మొదలైనవి ఘన విజయాన్ని సాదించాయి 1957 లో ఆస్కార్ అవార్డుని అందుకున్నారు 53 సంవత్సరాల నట జీవితంలో ఆయన తమ ఆరోగ్యాన్ని గురించి ఎప్పుడూ బాద పడలేదు చివరికి కాన్సర్ వచ్చినా ఆయన రంగస్థలంమీద ప్రదర్శనలు ఇవ్వడం ఆపలేదు రోగంతో మంచాన పడి ఉండటం కన్నా రంగస్థలంమీద పాత్రపోషణే మెరుగని ఆయన విశ్వాసం ఈ ఏడాది జూన్ 29 న బ్రాడ్‌వే థియేటర్‌లో ఇచ్చిన ప్రదర్శనే ఆయన చిట్ట చివరిది □

హైదరాబాద్ నోట్ బుక్


శ్రీ తంగిరాల సుబ్బారావుకు సన్మానం –

ధర్మ దృతరాష్ట్రుడు వసంతకుడు కాల కౌశికు ధర్మకర్త మొదలైన పాత్రలు ధరించిన ప్రము రంగస్థల నటుడు శ్రీ తంగిరాల సుబ్బారావును విజ్ఞానదీపిక శ్రీ ఎ ఎస్ ఆర్ కళామందిరం సంయుక్తంగా అక్టోబర్ 8న త్యాగరాయ సదనంలో ఘనంగా సన్మానించాయి ఈ సన్మానం కీర్తిశేషులు ప్రముఖ నటులు శ్రీ ఎ ఎస్ ఆర్ ఆంజనేయులు 22వ వర్ధంతి సందర్భంగా జరిగింది ఆర్షదర్మశ్రీ, శ్రీ మాటూరి వెంకట సుబ్బారావు శ్రీ తంగిరాల వారిని సన్మానించారు శ్రీపాద నరసింహం అండ్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ సుబ్బారాయుడు శ్రీ తంగిరాల వారికి వేయిన్నూటపదార్లు బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు లిడ్‌కేప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి వెంకటేశ్వర్లు సభకు అధ్యక్షత వహించారు అధ్యక్షులు ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు శ్రీ సుదర్శన్ శ్రీ తంగిరాల వారు రంగ స్థలానికి చేసిన సేవలను నటన నైపుణ్యాన్ని ప్రశంసించారు సేవలకు గుర్తింపుగా నటమిత్ర అనే బిరుదుతో ఆయనను సత్కరించారు శ్రీ అక్కిరాజు సుందర రామకృష్ణ సన్మాన పత్రాన్ని ప్రశంసా పద్యాలను శ్రావ్యంగా చదివారు ముఖ్య అతిథి శ్రీ సుదర్శన్ ప్రసంగిస్తూ ప్రఖ్యాత రంగస్థల నటులను విస్మరించరాదన్నారు వారి స్మారక చిహ్నంగా ఏదైనా శాశ్వతమైన ఏర్పాటు జరగాలని ఆయన అన్నారు ఎ ఎస్ ఆర్ ఆంజనేయులు స్థానం నరసింహారావుల స్మృతి చిహ్నంగా ఒక శాశ్వతమైన నిధిని సమకూర్చుతానని వాగ్దానం చేశారు ఈ సంవత్సరం ఎ ఎస్ ఆర్ బహుమతిని ఈనాడు కృష్ణతులాభారంలో కృష్ణుడుగా నటించిన శ్రీ అయ్యదేవర పురుషోత్తమ రావుకు స్థానం నరసింహారావు బహుమతిని సత్యభామగా నటించిన శ్రీ బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రికి ప్రకటించారు శాశ్వత స్మారక నిధి ద్వారా ఈ బహుమతులు ప్రతి సంవత్సరమూ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు సభా ప్రారంభంలో విజ్ఞాన దీపిక అధ్యక్షులు శ్రీ కె వై ఎల్ నరసింహారావు సన్మాన్యులను ఇతర ప్రముఖులను పరిచయం చేశారు కార్యదర్శి శ్రీ ఎ రాధాకృష్ణ మూర్తి వందన సమర్పణతో సన్మాన సభ సమాప్తమైన తరువాత శ్రీకృష్ణరాయబారం పౌరాణిక నాటక ప్రదర్శనం జరిగింది

బాల చిత్రకళా ప్రదర్శనం –

అక్టోబర్ మొదటి రెండు వారాలలో తెలుగు విజ్ఞాన పీఠం కళా శ్రేణికలో జరిగిన బాలల చిత్ర కళా ప్రదర్శనం– వికలాంగుల చిత్రాలు కళా ఖండాలు వుండడం వల్ల ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది యశోదాకృష్ణ (జె వి దోష సెయింట్ జోసెఫ్స్ బొంబాయి) గాంధీజీ–శ్రమ విలువ (ఆదినారాయణ రావు ప్రభుత్వ చెవిటి మూగ పాఠశాల కర్నాటక) చేపలు (శైలేష్ జె ఎన్ మాయేకర్ బొంబాయి) ప్రకృతి (ఎప్పర్డ్ డి మెల్లో) అస్తిత్వానికి పోరాటం (హర్ష్మ వి మెహతా గుడ్ షెప్పర్డ్ మద్రాసు) వానలో గ్రామీణ యువతీ యువకులు (రూపస ఉప్పాని సెయింట్ జోసెఫ్స్ భోపాల్) మున్నగునవి విశేషంగా ప్రేక్షకులన ఆకర్షించాయి ప్రారంభోత్సవానికి శ్రీ టి సుబ్బరామి రెడ్డి అధ్యక్షత వహించారు మొత్తం 684 బహుమతులు ప్రకటించారు రాష్ట్రగవర్నర్ డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ ప్రదర్శనాన్ని ప్రారంభించి చివరన విజేతలయిన బాలబాలికలకు బహుమతులు అందజేస్తూ పిల్లలలో నిగూఢంగా ఉన్న శక్తులకు అవకాశమిచ్చి వికసింప జేయడం పెద్దల కర్తవ్యమన్నారు ఈ విషయంలో గాంధీజీ జవాహర్‌లాల్ నెహ్రూ పిల్లలను ఎలా ప్రోత్సహించే వారో ఆయన జ్ఞాపక పరచి శంకర్స్ వీక్లీ బాల చిత్రకళా స్పర్ధలు ప్రపంచదృష్టిని ఎలా ఆకర్షించేవో వివరించారు

త్యాగరాజ సదనంలో ఎ ఎస్ ఆర్ కళామందిరం వారు అక్టోబర్ 8న ప్రదర్శించిన శ్రీ కృష్ణ తులాభారం నాటకంలో కృష్ణుడు నారదుని బంటుగా వెళ్ళుతున్న దృశ్యం సత్యభామ (బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి) నారదుడు (టి రామకృష్ణ శాస్త్రి) కృష్ణుడు (అయ్యదేవర పురుషోత్తమరావు) వసంతకుడు (నాడు సన్మానితులైన తంగిరాల సుబ్బారావు)



నర్సుల సేవకు ముఖ్యమంత్రి ప్రశంస

ఆపత్సమయాలలో నర్సులు మానవ జాతికి చేస్తున్న సేవను ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు అక్టోబర్ 9న రవీంద్రభారతిలో అఖిల భారత ట్రెయిన్డ్ నర్సుల సంఘం పదకొండవ ద్వైవార్షిక మహాసభను ప్రారంభిస్తూ ముక్త కంఠంతో ప్రశంసించారు. మానవ జాతి కష్టాల అవగాహన, సేవా భావం, శ్రద్ధాసక్తులు లేక ఏ మహిళా నిజమైన నర్సు కాజాలదని, మనకాలంలో మదర్ థెరెసా ఫ్లారెన్స్ నైటింగేల్ ఆదర్శాలకు మూర్తి వంటివని ముఖ్యమంత్రి అన్నారు. వైద్య విద్య ప్రగతిసాధించిన కొద్దీ నర్సుల బాధ్యత పెరుగుతున్నదని. వారు ఎప్పటి కప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో సేవారంగంలో ముందుకు సాగవలసి వుంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వైద్యావసరాలలో నూటికి 50 శాతం సమకూర్చుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఉచిత వైద్య సౌకర్యాలకోసం 180 కోట్లు ఖర్చు

పెడుతున్నదని గ్రామీణ ప్రజల సౌకర్యం కోసం ప్రతి మండల కేంద్రంలోను ప్రాథమికారోగ్య కేంద్రాలు నెలకొల్పుతున్నదని ఆయన అన్నారు ఈ సందర్భంలో బాగయాములో ఏర్పాటు చేసిన ప్రదర్శనాన్ని రాష్ట్ర కార్మికశాఖా మంత్రి ప్రారంభించారు నర్సులకు ప్రత్యేకమైన డైరెక్టరేటు ఉండాలనడం న్యాయమేనని ఆ విషయమై కేంద్రానికి వ్రాస్తామని ఆయన అన్నారు నర్సుల ఉన్నత విద్యాభ్యాసానికి స్కాలర్‌షిప్పుల విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు మహాసభకు అధ్యక్షత వహించిన కుమారి బి జి హేమమాలిని తమ ప్రసంగంలో రోగులకు ఉత్తమ సౌకర్యాలు కలిగించడం ముఖ్య విషయమన్నారు ఈ అఖిల భారత సంస్థ ఆంధ్రశాఖ అధ్యక్షురాలు శ్రీమతి మరియన్నీ అడయాడిల్ తమ ప్రసంగంలో ఆస్పత్రులలో తగినంత మంది నర్సులు ఆస్పత్రి సరఫరాల ప్రాశస్త్యం సిబ్బంది మున్నగు విషయాలలో తగినంత శ్రద్ధ చూపడం లేదని విచారం ప్రకటించారు ఈ మహాసభ ప్రధాన చర్చా విషయం నర్సుల సేవ- రోగుల ఎడల శ్రద్ధలో ప్రమాణాలు చర్చల అనంతరం అక్టోబర్ 11 12 13 లలో నీలాఫర్ ఆస్పత్రిలో సమావేశాలు జరిగాయి

ప్రెస్ బిల్లు ప్రతిఘటనకు జర్నలిస్టుల నిర్ణయం –

పత్రికల స్వాతంత్ర్యాన్ని హరించే ఇండియన్ పీనల్‌కోడ్ క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ (ఆంధ్ర ప్రదేశ్ సవరణ బిల్లు 1985) అమలు కాకుండా భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య దాని రాష్ట్ర శాఖ తుదివరకు ప్రతిఘటిస్తాయని సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ ప్రభాకరరావు రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె శ్రీనివాసులు రెడ్డి అక్టోబర్ 9న జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు ఈ బిల్లు భయంకరమైనదని ప్రజాస్వామ్య విరుద్ధమని వారు విమర్శిస్తూ ముఖ్యమంత్రి తమకు ప్రజలు ఇచ్చిన వోట్ల బలాన్ని ఈ విధంగా దుర్వినియోగపరచే పక్షంలో పత్రికా రచయితలు దేశం నాలుగంచులా పార్లమెంటులోను మహత్తర ఆందోళన జరుపగలరని హెచ్చరించారు

ఉపశ్రుతి –

పబ్లిక్ స్కూళ్ళనబడే బళ్ళలో చదివే పిల్లలు అన్నేసి పుస్తకాలు మోసుకు పోతుంటారే ఎందుకూ?- అనడిగాడు ఒక గ్రామ వాస్తవ్యుడు నన్ను వీరేకదా బావి భారత పౌరులు ముందు ముందు దేశ భారం వహించడానికి ఇప్పటి నుంచే శిక్షణ పొందుతున్నారు- అన్నాడు ఒక రాజకీయ వాది

– తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Nageswara Rao the Andhra Patrika Press Gandhinagar Vijayawada 3, Editor S Radhakrishna
Phones Business 61247 61248 Editoriel 75667

జయ్‌దుబాషీ ఎందుకిలా వ్రాస్తారు?

చాలా కాలంగా జయ్‌దుబాషీ రచనలు చదువుతూనే ఉన్నాము ఈయన రచనలు చదువుతుంటే ఇందిరా కాంగ్రెస్ నెహ్రూ కుటుంబంపై పెంచుకున్న ద్వేషబావం రా స్వ సం భా జ పా అంటే ఆయనకు గల అభిమానం స్పష్టమవుతోంది ఈయనకు ఎవరు తప్పు జేస్తున్నారో ఏది తప్పో ఏది ఒప్పో తెలియక కాదు ఒకవర్గంపట్ల పెంచుకున్న ద్వేషభావంవల్ల అలా వ్రాయాలని వ్రాస్తున్నారు ఇందిరా కాంగ్రెస్ అవినీతిని గురించి పేజీలు నింపుతారుగాని ఈయన అభిమానించే పార్టీలో గల అవినీతిని గురించి వ్రాయరేం?

మొన్న కుదిరిన పంజాబ్ ఒప్పందాన్ని హిట్లర్‌కి చాంబర్‌లియిన్‌కి కుదిరిన మ్యూనిచ్ ఒప్పందంలా వర్ణించటం ఒప్పందం ఏకపక్షంగా ఉందనీ ఈ ఒప్పందం జాతీయ సమైక్యతకి గొడ్డలిపెట్టు లాంటిదని ఈయన వ్రాయటం జరిగింది పంజాబ్ ఒప్పందాన్ని ఒక్క పంజాబ్ ప్రజలేకాక దేశ సమైక్యతను భద్రతను కోరే యావత్తు ప్రజానీకం హర్షించారు స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం దేశ చరిత్రలో అత్యంత బాధాకరమయిన ఘట్టం ముగిసిందని అందరు సంతోషించారు ఈ విషయం ఆయన గుర్తించాలి

పంజాబ్ సమస్య పరిష్కారం కావాలనుకునేవారు లేక చర్చల ద్వారా పరిష్కరింపబడుతుంది అనుకునేవారు పొరపాటు పడుతున్నారు అనే అనుకోవాలి పంజాబ్ సమస్య వారికి చండీఘర్‌ని ఇవ్వడంవల్లో లేదా అర్ధం పర్ధంలేని సంఘాలు నియమించటంవల్లో పరిష్కారం అవుతుందని ఎవరైనా భావిస్తే వారు పూర్తిగా తప్పు దోవపట్టినట్టు అవుతుంది అని జయ్‌దుబాషీగారు ఊహా కల్పనచేస వ్రాసారు మరి పంజాబ్ సమస్య ఈయన చెప్పిన దానికి వ్యతిరేకంగా ఒప్పందం కుదిరింది ఇప్పుడేమంటారియన?

అమృతసర్‌లోని స్వర్ణదేవాలయం టెర్రరిస్టుల యుద్ధ శిబిరంగా మారుతుంటే అక్కడ వారొక

ఉత్తరాలు

(4 వపేజీ తరువాయి)

బాంబుల ఫ్యాక్టరీనే నెలకొల్పుతుంటే దేశ దేశాల నుంచి మారణాయుధాలు ఆ యుద్ధ శిబిరంలోకి జేరుతుంటే పరిస్థితి చేజారిపోయింది అప్పుడు స్వర్ణదేవాలయంపై బ్లూస్టార్ ఆపరేషన్ నిర్వహించటం తప్పు అంటారేంటి ఈయన? పంజాబ్ సమస్యని ప్రభుత్వం చేతులారా ముదరపెట్టింది శాంతియుతంగా పరిష్కారం కావలసనది హింస ద్వారా పరిష్కారం అయ్యింది ఈ తప్పు అధికార పార్టీదే ఇక రెండొవ తప్పు పంజాబు ప్రజల ప్రజాతంత్రయుతమైన కోర్కెల నెప్పుడైతే మతతత్వంతో ముడిపెట్టటం జరిగిందో అకాలీనాయకత్వం ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్ళిపోయింది మూడొవ తప్పు వేర్పాటువాదులకూ జాతీయ సమైక్యతా పరిధిలో పని చేయాలనుకునే వారికి మధ్య స్పష్టమయిన తేడాను ప్రభుత్వం గుర్తించలేకపోయింది

ప్రధాన మంత్రికి రక్షణ ఎక్కువ కల్పించాలని అందరూ అంటుంటే రాజీవ్‌గాంధీ ఇంటి చుట్టూ ఏర్పాటు చేసిన రక్షణ గురించి ఎందుకంత రక్షణ అని విమర్శించిన ఈయన ఇతరుల వ్యాఖ్యలు చూడరు కాబోలు ప్రధానమంత్రికి రక్షణ విషయంలో ఖర్చుకి వెనకాడితే రేపు రక్షణలోపం వల్ల ఏదయినా విషాదం జరిగితే చేసేదేమి లేదప్పుడు ఎంత ఖర్చయిననూ ప్రదాన మంత్రికి ఎక్కువ రక్షణ కల్పించాల్సిందే

కాంగ్రెస్ పార్టీని దాని వ్యావృతినీ అరికడితే నల్లడబ్బు ప్రవాహం ఒక్కసారిగా దానంతట అదే ఇంకిపోతుంది అని వ్రాసే ఈయన తను అబిమానించే పార్టీలో గల అవినీతి నల్ల డబ్బు గురించి వ్రాయరేం?

కీ శే బింద్రన్‌వాలేని ఇందిరా కాంగ్రెస్ సృష్టించింది అంటున్నారు గాని బా జ పా ఉపాద్యక్షుడు రామ్ జర్మలాని లాంగోవాలా తరుపున వకాల్తా పుచ్చుకోవడానికి సిద్ధమయ్యారన్న విషయం హాజీమస్తాన్‌కి హాజీమస్తాన్ శిష్యుడు శ్రీ వరదరాజన్‌లకి శ్రీ జర్మలాని లాయర్ అన్న విషయం ఇటీవల జరిగిన ఎన్నికలలో బా జ పా అభ్యర్థి శ్రీ రుస్తుం తీరందాస్‌కి శ్రీ వరదరాజన్ ఎన్నికల ప్రచారం చేసారన్న విషయం గురించి ఈయన వ్రాయరేం?

తమిళనాడులో కాంగ్రెస్–ఐ వారు శ్రీ రామచంద్రన్‌గారి దయాదాక్షిణ్యాలమీద ఆదారపడుతున్నారని విమర్శించే ఈయన ఆంధ్రప్రదేశ్‌లో బా జ పా రామారావ్ దయాదాక్షిణ్యాల మీద ఆదారపడటం గురించి విమర్శించరే?

ప్రజలను రెచ్చగొట్టి ప్రాంతీయ తత్వాన్ని ప్రోత్సహిస్తున్న శివసేనతో భా జ పా బొంబాయిలో పొత్తు కుదుర్చుకోవడం గురించి శ్రీ ఎ ఆర్ అంతులేని తమలో కలుపుకోవడానికి సిద్ధమయిన జనతా నాయకుడు శ్రీ చంద్ర శేఖర్‌ని గురించి విమర్శించరే?

ఈయనకి కమ్యూనిస్టులన్నా మార్క్సి సిద్ధాంతమన్నా అసలు నచ్చదు కమ్యూనిజంలో కార్మికుడు వికసించడు కొంత కాలానికి పశ్చిమ బెంగాల్‌లా సోవియట్ రష్యా కూడా ప్రపంచ దేశాలలో అభివృద్ధి విషయంలో వెనుకబడిపోతాది అని ఈయన వ్రాయడం చాలా తప్పుబావమే

కాంగ్రెస్–ఐలో సినిమానటులు చేరటం తప్పని విమర్శించే ఈయన సినిమా నటుడు ఎన్ టి ఆర్ ని ప్రదానమంత్రిని చేయడానికి సిద్ధపడిన బా జ పా గురించి విమర్శించరేం?

దేశంలో పేద ప్రజల్ని అనేక సమస్యలు పట్టి పీడిస్తుంటే ఆ సమస్యల్ని గురించి వ్రాయక కాంగ్రెస్ పార్టీ అవినీతి గురించి ఎందుకింతగోల అవినీతి అంతా కాంగ్రెస్‌లో ఉందని వాదించటం అంత మంచి పనికాదు ఈయనకి ఈ విషయాలన్నీ తెలియక కాదు కాని ఒక వర్గంపై పెంచుకున్న అబిమానం వేరొక వర్గంపై పెంచుకున్న ద్వేషబావం వల్ల ఈయన ఇలా వ్రాస్తున్నారు ప్రఖ్యాత జర్నలిస్ట్ జయ్‌దుబాషీకి ఇది తగని పని

– విస్మిత బువ్వనపల్లి


"పట్నంపిల్ల–పల్లెటూరిచిన్నోడు"లో సుహాసిని